PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 45 సంచిక : 62 | విజయవాడ, గురువారం 2 అక్టోబర్ 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 2 October 2025 | Rs

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ... పెన్షనర్లకు డిఆర్

- రబీ సీజన్ పంటలకు ఎంఎస్‌పి
- నూతనంగా 57 కేంద్రీయ విద్యాలయాలు
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

7

విజయదశమి సందర్భంగా పాఠకులకు, శ్రేయోభిలాషులకు, ప్రకటనకర్తలకు , ఏజెంట్లకు
ప్రజాశక్తి శుభాకాంక్షలు.
గురువారం మా కార్యాలయానికి సెలవు.
శుక్రవారం సంచిక వెలువడదు.
పునర్దర్శనం శనివారం.
- చీఫ్ జనరల్ మేనేజర్

అమెరికా షట్‌డౌన్

స్తంభించిన ప్రభుత్వం

డెమోక్రాట్లు, రిపబ్లికన్ల మధ్య విభేదాలు

నిధుల బిల్లు ఆమోదించని సెనేట్

వాషింగ్టన్ : అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ అయింది. వైట్‌హౌస్‌లో బుధవారం ఉదయం జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఖర్చులకు నిధులను సమకూర్చే బిల్లును ఆమోదించడంలో సెనేట్ విఫలమైంది. నిధులు మంజూరు విషయంలో డెమోక్రాట్లు, రిపబ్లికన్లకు మధ్య సయోధ్య కుదరలేదు. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ నిధులు మంగళవారంతో ఖాళీ అయ్యాయి. దీంతో ప్రభుత్వం స్తంభించిపోయింది. సెనేట్ నిబంధనల ప్రకారం బిల్లును ఆమోదించడానికి 60 ఓట్లు అవసరం. రిపబ్లికన్లకు అనుకూలంగా 55 ఓట్లు మాత్రమే వచ్చాయి. దీంతో షట్‌డౌన్ అనివార్యమయింది. ప్రభుత్వ కార్యకలాపాలన్నీ నిలిచిపోయాయి.. అమెరికా ఆర్థిక సంవత్సరం అక్టోబర్ 1 నుంచి ప్రారంభమవుతుంది. ఈ కొత్త ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నిధుల బిల్లు ఆయోదించకపోవడంతో షట్‌డౌన్ ప్రకటించారు. తదుపరి కాంగ్రెస్ అనుమతించేవరకు ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోతాయి. సైన్యం, సామాజిక భద్రత, ఇమ్మీగ్రేషన్ వంటి ముఖ్యమైన సేవలు మినహా సమస్తం ఆగిపోయాయి. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులకు తాత్కాలికంగా జీతాలు ఆగిపోతాయి. అలాగే అనేక సామాజిక సంక్షేమ కార్యక్రమాల చెల్లింపులకు అంతరాయం ఏర్పడుతుంది. 2018వ సంవత్సరంలో జరిగిన షట్‌డౌన్ 34 రోజుల పాటు కొనసాగింది. గత వారం వైట్‌హౌస్ ప్రభుత్వ సంస్థలను ఉద్యోగులను శాశ్వతంగా తొలగించేందుకు సిద్ధం కావాలని ఆదేశించింది. ఈ ఏడాది ప్రారంభంలోనే ప్రభుత్వ ఉద్యోగులను పెద్ద ఎత్తున తొలగించారు. ఇప్పుడు షట్‌డౌన్‌తో ప్రభుత్వ ఉద్యోగులు మరింత ఒత్తిడికి గురౌవుతున్నారు. ప్రస్తుత షట్‌డౌన్‌కు డెమోక్రాట్లు, రిపబ్లికన్లు ఒకరినొకరు నిందించుకుంటున్నారు.. నవంబర్ చివరి వరకు నిధులను పొడిగించాలని రిపబ్లికన్లు , ఆరోగ్య సంరక్షణ నిధులను వందల బిలియన్ డాలర్లకు పునరుద్ధరించాలని డెమోక్రాట్లు పట్టుబట్టారు... ఈ ఏడాది మార్చిలో బడ్జెట్ కోతలు, తొలగింపులపై చర్చలు జరిపేందుకు డెమోక్రాట్లు సిద్ధపడినా రిపబ్లికన్లు నిరాకరించడం గమనార్హం.

రాజ్యాంగాన్ని అవమానించడమే

ఆర్‌ఎస్‌ఎస్‌పై పోస్టేజ్ స్టాంప్, రూ.వంద నాణెం విడుదలను ఖండించిన సిపిఎం

ప్రధాని మోడీ బుధవారం ఆవిష్కరించిన పోస్టేజ్ స్టాంపు. ఇన్‌సెట్‌లో రూ.వంద నాణెం (వార్త 7లో..)

న్యూఢిల్లీ : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పోస్టేజీ స్టాంపుతో పాటు వంద రూపాయిల నాణేన్ని 'ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విడుదల చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పొలిట్‌బ్యూరో తీవ్రంగా ఖండించింది. ఆర్‌ఎస్‌ఎస్ ఎన్నడూ ఆమోదించని భారత రాజ్యాంగానికి ఇది తీవ్రమైన గాయమని, రాజ్యాంగాన్ని అవమానించడమేనని విమర్శించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. మతతత్వ హిందూ రాష్ట్ర భావనకు ప్రతీకగా ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారం చేసే హిందూ దేవత భారత మాత చిత్రాన్ని ఆ అధికారిక నాణెంపై ముద్రించడం తీవ్ర అభ్యంతర కరమైన అంశమని పొలిట్‌బ్యూరో పేర్కొంది. '1963లో రిపబ్లిక్ డే పరేడ్‌లో యూనిఫారం ధరించిన ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో విడుదల చేసిన పోస్టేజీ స్టాంపు కూడా చరిత్రను తప్పుగా చూపిస్తోంది. ఇండో-చైనా యుద్ధం సమయంలో దేశభక్తికి గుర్తింపుగా 1963 రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనాల్సిందిగా ఆర్‌ఎస్‌ఎస్‌ను నెహ్రూ ఆహ్వానించారనే అసత్యం మిగతా 2లో

దత్తి గ్రామంలో పింఛను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

పింఛన్లతో వెలుగులు

- 4న ఆటో డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం
- కరెంటు ఛార్జీలు పెంచబోం
- విజయనగరం జిల్లా దత్తిలో చంద్రబాబు

2లో

పండగ వేళ గ్యాస్ బాదుడు

- వాణిజ్య సిలిండర్ల వినియోగదారులకు మోడీ సర్కార్ షాక్

7లో

రోడ్డెక్కిన గంగపుత్రులు

- ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ సమస్య పరిష్కారం కోసం ఆందోళన
- రహదారిపై బైఠాయింపు- భారీగా నిలిచిపోయిన వాహనాలు
- కలెక్టర్ హామీతో ఆందోళనను తాత్కాలికంగా విరమించిన మత్స్యకారులు

ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

ప్రజాశక్తి -బాపట్ల

బాపట్ల జిల్లా ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ సమస్య పరిష్కారం కోసం మత్స్యకారులు రోడ్డెక్కారు. రియల్ ఎస్టేట్ వ్యాపారి బుర్ర వెంకట్రావుకు తొత్తులుగా మారి గంగపుత్రులకు అన్యాయం చేస్తున్నారని, స్ట్రయిట్ కట్‌ను మార్చడంతో తుపానుల సమయంలో బోట్లను నిలుపుకునేందుకు వీలు లేకుండా పోతుందన్నారు. తమ బోట్లు ప్రమాదానికి గురవుతున్నాయని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాపట్ల పాత బస్టాండ్ సెంటర్ వద్ద బాపట్ల- చీరాల మండల పరిధిలోని పది గ్రామాల మత్స్యకారులు రహదారిపై బైఠాయించారు. కలెక్టర్ వచ్చి సమస్యను పరిష్కరించే వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు. పోలీసులు ఎంత సర్దిచెప్పినా మత్స్యకారులు అంగీకరించలేదు. కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లాలని పోలీసులు చెప్పడంతో మత్స్యకారులందరూ ర్యాలీగా చీలు రోడ్డు సెంటరు మీదుగా కొత్త బస్టాండ్ వద్దకు చేరుకుని అక్కడే ధర్నా చేపట్టారు. రహదారులను నాలుగు వైపులా దిగ్బంధనం చేశారు. వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో ట్రాఫిక్ పెద్ద ఎత్తున నిలిచి పోయింది. గుంటూరు వైపు నుంచి రేపల్లె, కర్లపాలెం వైపు నుంచి బాపట్లకు రావాల్సిన బస్సులు, బాపట్ల నుంచి గుంటూరు, రేపల్లె మార్గాలకు వెళ్లాల్సిన బస్సులు, లారీలు, ఇతర వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి. దీంతో పోలీసులు వాహనాలను దారి మళ్లించారు. స్ట్రయిట్ కట్ సమస్య పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఇక్కడకు రావాల్సిందేనని మత్స్యకారులు పట్టుబట్టారు. బాపట్ల డిఎస్‌పి రామాంజనేయులు మత్స్యకారుల వద్దకు వచ్చి వారిని కలెక్టరేట్ వద్దకు తీసుకెళ్లాలని చేసిన ప్రయత్నాలు తొలుత ఫలించలేదు. మూడు గంటల సమయంలో ఆర్‌డిఒ గ్లోరియా ఆందోళన కారుల వద్దకు వచ్చారు. మత్స్యకార సంఘాల నాయకులతో మాట్లాడారు. జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి సమస్యను పరిష్కరిద్దామని, ముఖ్య నాయకులు కలెక్టర్ వద్దకు రావాలని కోరారు. అందుకు మత్స్యకారులు అంగీకరించలేదు. అక్కడే భోజనాలు చేసి భీష్మించుకుని కూర్చున్నారు. చివరకు ఆర్‌డిఒ, డిఎస్‌పి ఆందోళన కారులకు నచ్చజెప్పి కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ... తాను జిల్లాకు కొత్తగా వచ్చానని, సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో తాత్కాలికంగా మత్స్యకారులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో ఎరిపల్లి రమణ, సూరిబాబు, దేవుడు, బాబ్జి, బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతి, ప్రజాసంఘాల నాయకులు బాబూరావు, కొండయ్య, సుభాషిణి, శరత్, సిపిఐ నాయకులు సింగరకొండ, సిపిఐ ఎంఎల్ నాయకులు మేకల ప్రసాద్, ఏసుబాబు, హైకోర్టు న్యాయవాది సైకం రాజశేఖర్ ,రాంబాబు పాల్గొన్నారు.

ప్రజా వేదిక సభలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

పింఛన్లతో వెలుగులు

- 4న ఆటో డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం
- కరెంటు ఛార్జీలు పెంచబోం
- విజయనగరం జిల్లా దత్తిలో చంద్రబాబు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

ప్రతి నెలా ఒకటో తేదినే పింఛన్లు పంపిణీ చేయడం ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం దత్తి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి స్వయంగా పింఛన్లు అందజేశారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పొంతూరు అప్పలరాజుకు, ఆయన తల్లికి పింఛను అందజేశారు. అనంతరం ప్రభుత్వ పథకాల అమలు తీరుపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ. గడిచిన 16 నెలల్లో రూ.48,019 కోట్లు పింఛన్లపై ఖర్చు చేసినట్లు చెప్పారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద మొత్తంలో పింఛన్లు పంపిణీ చేయడం లేదన్నారు. వృద్ధాప్య పింఛనుదారు చనిపోతే అతని భార్యకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేస్తున్నామని చెప్పారు. ఈనెలలోనూ 10,578 మందికి రూ.4.23 కోట్ల వితంతు పింఛన్లు కొత్తగా మంజూరు చేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలో కరెంటు ఛార్జీలు పెంచబోమని చెప్పారు. అవసరమైతే ఛార్జీలు తగ్గించే దిశగా చర్యలు చేపడతామన్నారు. సమర్థ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టామని అన్నారు. గత ప్రభుత్వంలో తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేసిందన్నారు. దేశ చరిత్రలో తొలిసారి ట్రూడౌన్‌తో విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తున్నామని చెప్పారు. నవంబర్ 13 నుంచి ట్రూ అప్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గుతాయని తెలిపారు. పిఎం కుసుమ్ స్కీములో భాగంగా రైతులకు, పిఎం సూర్యఘర్ కింద ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేస్తున్నామని, బిసిలకు గరిష్టంగా రూ. 98 వేలు సబ్సిడీ ఇస్తున్నామని వివరించారు. విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి కంపెనీల ఏర్పాటుకు కృషి చేస్తామని, ఉత్తరాంధ్రలోని సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి రూ.రెండు వేల కోట్లను కేటాయిస్తామని చెప్పారు.ఉచిత బస్సు పథకం వల్ల ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్ల ఆదాయం తగ్గే అవకాశం ఉన్నందున ఈనెల 4న 'ఆటో డ్రైవర్ సేవలో' అనే పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామని, ఒక్కో ఆటో డ్రైవర్‌కు ఏడాదికి రూ.15వేలు ఆర్థిక సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. దాదాపు 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్లు ఈ పథకానికి అర్హులుగా గుర్తించామన్నారు. వీరందరికీ ఏడాదికి రూ.435 కోట్లు చొప్పున కేటాయించాల్సి ఉందన్నారు. పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి ఒక్కో రైతుకూ రూ.20 వేలు చొప్పున చెలిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల హామీలో భాగంగా మెగా డిఎస్‌సి నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేశామన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల్లో 9,093, పోలీస్ శాఖలో 6,100 పోస్టులను భర్తీ చేశామన్నారు. వర్క్ ఫ్రమ్ హోం పద్ధతిలో ఇప్పటికే 5,500 మందికి ఉపాధి కలుగుతోందన్నారు. ఈ 16 నెలల్లో ఇప్పటివరకు మొత్తం 4,71,574 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. భవిష్యత్తులో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాల అమల్లో మహిళా సంక్షేమానికి పెద్దపీట వేశామని, అందులో భాగంగానే స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా పది కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్ల వంటి సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని వివరించారు.. 2029 నాటికల్లా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ ఇల్లు కట్టించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఇప్పటికే మూడు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని, వచ్చే ఏడాది జూన్ కల్లా మరో ఆరు లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, స్థానిక ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'దొమ్మర' పేరు మార్పు ఉత్తర్వుల ఉపసంహరణ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బిసి జాబితాలోని 'దొమ్మర' పేరును గిరిజలిజగా మారుస్తూ జారీ చేసిన ఉత్తర్వులను ఆ శాఖ ఉపసంహరించుకుంది. ఈ ఏడాది ఆగస్టు 14న జారీ చేసిన ఉత్తర్వులకు ముందు ఉన్న స్థితినే కొనసాగించాలని బిసి సంక్షేమశాఖ కార్యదర్శి ఎస్ సత్యనారాయణ తాజాగా బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

వాయుగుండంగా అల్పపీడనం

- విపత్తుల నిర్వహణ శాఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎమ్‌డి ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ.. తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖపట్నానికి 400 కిలోమీటర్లు, గోపాలపూర్‌కు 420 కిలోమీటర్లు, పారాదీప్‌కు 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్న ఈ వాయుగుండం శుక్రవారం తెల్లవారుజామున గోపాలపూర్-పారాదీప్ మధ్య తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించారు. దీని ప్రభావంతో గురువారం ఉత్తరాంధ్రలో కొన్నిచోట్ల భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందన్నారు.

తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని హెచ్చరించారు.

శ్రేయస్, ఆర్య సెంచరీలు

- తొలి వన్డేలో ఆస్ట్రేలియా-ఎపై ఘన విజయం

కాన్పూర్: ఆస్ట్రేలియా-ఎతో బుధవారం జరిగిన తొలి అనధికారిక వన్డేలో భారత్-ఎ 171 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్-ఎ నిర్దేశించిన 414 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించ క్రమంలో ఆసీస్ జట్టు 33.1 ఓవర్లలో కేవలం 242 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్ నిశాంత్ సింధూ 4 వికెట్లు పడగొట్టి ఆసీస్ పతనాన్ని శాసించాడు. అతడితో పాటు రవి బిష్ణోయ్ రెండు, సిమ్రాన్‌జీత్ సింగ్, యుద్ధ్‌వీర్ సింగ్, అయూష్ బదోని తలా వికెట్ సాధించారు. ఆసీస్ బ్యాటర్లలో మెకెంజీ హార్వే(68) టాప్ స్కోరర్‌గా నిలవగా.. కెప్టెన్ సదర్లాండ్(50), లాచ్లాన్ షా(45) పర్వాలేదనిపించారు.

అంతకుముందు కెప్టెన్ అయ్యర్(110), ప్రియాన్ష్ ఆర్య(101) సెంచరీలకి తోడు రియాన్ పరాగ్(67), ఆయుస్ బదోని(50) అర్ధసెంచరీలతో రాణించడంతో భారత్-ఎ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 413 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఇండియా బ్యాటర్లలో శ్రేయస్ అయ్యర్(83 బంతుల్లో 12ఫోర్లు, 4సిక్స్‌లతో 110పరుగులు), ప్రియాన్ష్ ఆర్య(11 ఫోర్లు, 5సిక్స్‌లతో 101) సెంచరీలతో చెలరేగారు. ఆసీస్ బౌలర్లలో విల్ సదర్లాండ్ రెండు, సంఘా, మర్ఫీ, స్కాట్, స్టార్కర్ తలా వికెట్ సాధించారు. ఇరుజట్ల మధ్య రెండో వన్డే అక్టోబర్ 3న జరగనుంది.

పిహెచ్‌సి వైద్యుల సమస్యలు పరిష్కరించాలి

విజయవాడలో నిరసన తెలుపుతున్న పిహెచ్‌సి వైద్యులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపి ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. ప్రమోషన్లు కల్పించాలని, ట్రైబల్ అలవెన్సు ఇవ్వాలని, చంద్రన్న సంచార చికిత్స పెండింగ్ అలవెన్సులు ఇవ్వాలని, 2020 బ్యాచ్ నేషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో ఈ ఆందోళనలు కొన్ని రోజులుగా కొనసాగుతున్నాయి. కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పిహెచ్‌సి వైద్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలతో కార్యాలయం ప్రాంగణం హోరెత్తించారు. ఎపి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పి.దీప్తి మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గురువారం చలో విజయవాడకు పిలుపునిచ్చారు. అక్టోబర్ 3 నుండి విజయవాడలో నిరసనలు, నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామన్నారు. సీనియర్ డాక్టర్లకు టైం బాండ్ ఉద్యోగోన్నతులు ఇవ్వాలని, జిఒ ఎంఎస్ నెంబర్ 85, 99ను రద్దు చేయాలని ఎపి ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరంలో కలెక్టరేట్ వద్ద, డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వైద్యులు స్థానిక తిరుమల విద్యాసంస్థల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకూ ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఏలూరు జిల్లా డిఎంహెచ్ఒ కార్యాలయం నుంచి ఏలూరు పాత బస్టాండ్ వరకు సాయంత్రం క్యాండిల్ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యులు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ డాక్టర్లకు పిజి కోటా కింద 30 శాతం క్లినికల్ సీట్ల నుంచి 15 శాతానికి ప్రభుత్వం తగ్గించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఒ కార్యాలయం వద్ద వైద్యులు ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ సందీప్, డాక్టర్ విల్సన్ మాట్లాడారు. ప్రభుత్వం నుంచి రాతపూర్వక హామీ ఇచ్చే వరకూ సమ్మె కొనసాగుతుందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన దీక్ష నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ, కోశాధికారి గొర్లి వెంకటరమణ మద్దతు తెలిపి మాట్లాడారు. మూడో తేదీ నుంచి చేపట్టనున్న సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. నంద్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆర్.వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. ఎపి ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.అంకిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ చెన్న కేశవులు పాల్గొని మాట్లాడారు.

రాష్ట్ర ప్రయోజనాలను గాలికొదిలేసిన సిఎం

- మాజీ సిఎం వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం స్పందించడం లేదని, రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారని మాజీ సిఎం వైఎస్ జగన్ విమర్శించారు. దీనిపై బుధవారం సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ప్రకటన విడుదల చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచడం కోసం కర్ణాటక చకచకా అడుగులు వేస్తూ కేబినెట్లోనూ ఆమోదం తెలుపుకుందని తెలిపారు. దీనిపై సిఎం చంద్రబాబుకు చీమకుట్టినట్లయినా లేదని, రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన స్థానంలో ఉండి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, 1995లో ఆల్మట్టి ఎత్తు 209.16 మీటర్ల నుండి 524.25 మీటర్లకు పెంచుతుంటే కనీసం పట్టించుకోలేదని పేర్కొన్నారు. అప్పట్లోనూ టిడిపి ఎంపిల బలం మీదే కేంద్రం ఆధారపడి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ బలాన్ని వాడలేదని విమర్శించారు. గత రెండున్నర దశాబ్దాలుగా వర్షాభావం నెలకొన్న సంవత్సరాల్లో ఆల్మట్టి ఎత్తు పెంపు ప్రభావం తీవ్రంగా ఉందని, కృష్ణా జలాలపై ఆధారపడ్డ ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు మరలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నారని తెలిపారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని 129 టిఎంసిల నుండి 279 టిఎంసిలకు పెంచాలని నిర్ణయం తీసుకోవడంతోపాటు రానున్న మూడేళ్లలో రూ.70 వేల కోట్లు ఖర్చు చేయాలని కర్ణాటక నిర్ణయించిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబు కనీస స్పందన లేదని విమర్శించారు. ఇప్పుడు కూడా కేంద్రంలో బలం ఉందని, దాంతో ప్రాజెక్టు ఎత్తు పెంపును ఆపాలని కోరారు. అలాగే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం వినిపిస్తున్న వాదనలు బలహీనంగా ఉన్నాయని పేర్కొన్నారు. కెడబ్ల్యుడిటి-2 తీర్పు అమల్లోకి వస్తే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. కరువు ఏర్పడే ప్రమాదమూ ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం 2023లో వైసిపి ప్రభుత్వం న్యాయ పోరాటాన్ని ప్రారంభించి సమర్థవంతమైన వాదనలు వినిపించిందని పేర్కొన్నారు. ఇప్పటికైనా మేల్కొని ఎంపిల ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఆల్మట్టి ఎత్తు పెంపును అడ్డుకోవాలని, కృష్ణా వాటర్ ట్రిబ్యునల్ విచారణపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

ప్రజాశక్తి - తిరుమల

తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు శ్రీమలయప్పస్వామి రథోత్సవం వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో యాత్రికులు పాల్గొని రథాన్ని లాగారు. బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్టింపజేసి ఆలయ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్‌స్వామి, తిరుమల చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో

శ్రీ మలయప్పస్వామిని రాత్రి ఏడు గంటలకు అశ్వ వాహనంపై కల్కి అలంకారంలో ఉంచి వాహనసేవ ప్రారంభించారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బందాలు భజనలు, కోలాటాలు ఆకట్టుకున్నాయి.

చక్రస్నానం ఏర్పాట్లను తనిఖీ చేసిన టిటిడి ఇఒ

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ జరగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జెఇఒ వి.వీరబ్రహ్మం, జిల్లా ఎస్‌పి ఎల్.సుబ్బరాయుడు, సివిఎస్ఒ కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఇఒ మాట్లాడుతూ యాత్రికులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఉదయం ఆరు గంటల నుండి తొమ్మిది గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు.

చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఫైర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని యాత్రికులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి చోటు

- ఛైర్మన్లుగా ఇద్దరికి అవకాశం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామకాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంపిలకు చోటు లభించింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీల నియామకం చేస్తూ బుధవారం ప్రకటన విడుదల చేశారు. కామర్స్ కమిటీకి సానా సతీష్ (టిడిపి), రేణుకా చౌదరి (కాంగ్రెస్), అమ్రారామ్ (సిపిఎం) నియామకం అయ్యారు. హోం వ్యవహారాల కమిటీకి కేశినేని శివనాథ్, టి కృష్ణప్రసాద్ (టిడిపి), విద్య, మహిళా, శిశు, యువజన, క్రీడల కమిటీకి డి పురందేశ్వరి (బిజెపి), పరిశ్రమ కమిటీకి మల్లు రవి (కాంగ్రెస్), అరవింద్ ధర్మపురి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి (బిజెపి), బీదా మస్తాన్ రావు (టిడిపి), సైన్స్ అండ్ టెక్నాలజీ, పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల కమిటీకి గడ్డం వంశీకృష్ణ (కాంగ్రెస్), కెఆర్ సురేష్ రెడ్డి (బిఆర్ఎస్), పాకా వెంకట సత్యనారాయణ (బిజెపి), ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిటీకి కడియం కావ్య (కాంగ్రెస్), బైరెడ్డి శబరి (టిడిపి), బి పార్థసారథి రెడ్డి (బిఆర్ఎస్), పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్‌స్, లా అండ్ జస్టిస్ కమిటీకి ఎం రఘునందన్‌రావు (బిజెపి), కమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కమిటీకి ఆర్ రఘురామ్‌రెడ్డి (కాంగ్రెస్), ఎస్ నిరంజన్ రెడ్డి (వైసిపి) నియామకమయ్యారు.

రక్షణ కమిటీకి కేశినేని శివనాథ్ (టిడిపి), డి దామోదర్‌రావు (బిఆర్ఎస్), ఎనర్జీ కమిటీకి కందూరు రఘువీర్ (కాంగ్రెస్), విదేశీ వ్యవహారాల కమిటీకి డికె అరుణ (బిజెపి), వైఎస్ అవినాష్ రెడ్డి (వైసిపి), అయోధ్య రామిరెడ్డి (వైసిపి), కె లక్ష్మణ్ (బిజెపి), జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), ఆర్థిక వ్యవహారాల కమిటీకి లావు శ్రీకృష్ణదేవరాయలు (టిడిపి), సిఎం రమేష్ (బిజెపి), పివి మిథున్ రెడ్డి (వైసిపి), వల్లభనేని బాలశౌరి (జనసేన), వేంరెడ్డి ప్రభాకర్ రెడ్డి (టిడిపి), వైవి సుబ్బారెడ్డి (వైసిపి), వినియోగదారు వ్యవహారాల కమిటీకి ఆర్ కృష్ణయ్య (బిజెపి), లేబర్, టెక్స్‌టైల్స్, స్కిల్ డవలప్‌మెంట్ కమిటీకి జి లక్ష్మీనారాయణ (టిడిపి), పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ కమిటీకి పుట్టా మహేష్ కుమార్ (టిడిపి), మద్దిల గురుమూర్తి (వైసిపి), వల్లభనేని బాలశౌరి (జనసేన), వి శివదాసన్ (సిపిఎం) నియామకమయ్యారు.

రైల్వే కమిటీకి సిఎం రమేష్ (బిజెపి), కె లక్ష్మణ్ (బిజెపి), ఎం రఘునాథ్ రెడ్డి (వైసిపి) నియామకం కాగా, ఈ కమిటీకి ఛైర్మన్‌గా సిఎం రమేష్ నియామకమయ్యారు. హౌసింగ్, అర్బన్ వ్యవహారాల కమిటీకి చామల కిరణ్ కుమార్ రెడ్డి (కాంగ్రెస్), మాగుంట శ్రీనివాసులరెడ్డి (టిడిపి), ఎఎ రహీమ్ (సిపిఎం) నియామకమయ్యారు. ఈ కమిటీకి మాగుంట శ్రీనివాసుల రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ కమిటీకి ఈటెల రాజేంద్ర (బిజెపి), దగ్గుమల్ల ప్రసాదరావు (టిడిపి), ఆర్ సచ్చితానంథమ్ (సిపిఎం), గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ కమిటీకి కె రాధాకృష్ణన్ (సిపిఎం), బొగ్గు, గనులు, ఉక్కు కమిటీకి బికె పార్థసారధి (టిడిపి), అనిల్ కుమార్ యాదవ్ (కాంగ్రెస్), ఎస్ వెంకటేషన్ (సిపిఎం), సామాజిక న్యాయం, సాధికారత కమిటీకి వి విజయేంద్ర ప్రసాద్ (ఇండిపెండెంట్) నియామకమయ్యారు.

రాజమహేంద్రవరం నుంచి తిరుపతికి విమానం

- ప్రారంభించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాజమహేంద్రవరాన్ని తిరుపతికి నేరుగా అనుసంధానం చేస్తూ తొలి విమానాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి కె రామ్మోహన్‌నాయుడు ప్రారంభించారు. బుధవారం నాడిక్కడ విమానయాన మంత్రిత్వశాఖ కార్యాలయం నుంచి వర్చువల్‌గా జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి పాల్గొన్నారు. రాజమహేంద్రవరం విమానాశ్రయం నుండి రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, విమానాశ్రయ అధికారులు పాల్గొన్నారు. దసరా పండగ సందర్భంగా ప్రారంభించిన ఈ విమాన సేవకు, ముందస్తు బుకింగ్‌ల ద్వారా అన్ని విమానాల్లో వందశాతం ఆక్యుపెన్సీతో అద్భుత స్పందన లభించిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమాన ప్రయాణానికి కనెక్టివిటీని అందించిన అలయన్స్ ఎయిర్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

రాజ్యాంగాన్ని అవమానించడమే

మొదటిపేజి తరువాయి

ప్రాతిపదికన ఇదంతా జరిగింది. ఆనాటి రిపబ్లిక్ డే పరేడ్‌లో లక్ష మందికి పైగా పౌరులు పాల్గొన్నారని సాక్ష్యాధారాల ద్వారా వెల్లడైంది. యూనిఫారం ధరించిన ఆర్‌ఎస్‌ఎస్ వలంటీర్లు అక్కడ వున్నారని ఎక్కడా పేర్కొనలేదు. ఇది యాధృచ్ఛికం కాదు' అని తెలిపింది. 'స్వాతంత్ర్య ఉద్యమానికి కేవలం దూరంగా వుండడమే కాదు, నిజానికి విభజించి పాలించు అన్న బ్రిటీష్ వ్యూహాన్ని బలోపేతం చేయడంలో ఆర్‌ఎస్‌ఎస్ సిగ్గుచేటైన పాత్రను తుడిచిపెట్టే ప్రక్రియే ఇదంతా. వలసవాద పాలనకు వ్యతిరేకంగా ఆనాడు సాగించే పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన భారత దేశ ప్రజల ఐక్యతను బలహీనపరిచేందుకే బ్రిటీష్ వారు ఈ విభజించి పాలించు సిద్ధాంతాన్ని అమలు చేశారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో అత్యంత అధ్వాన్నమైన రీతిలో మతోన్మాదం పెచ్చరిల్లి హింస చోటు చేసుకుంది. ఇందులో ఆర్‌ఎస్‌ఎస్ పాత్రను అనేక అధికారిక విచారణా కమిషన్‌లు ఇచ్చిన పలు నివేదికల ద్వారా తెలుసుకోవచ్చు. ఈనాడు మనువాదీ సిద్ధాంతాలను పెంచి పోషించడం ద్వారా సమాజంలోని మైనారిటీ కమ్యూనిటీలను, అలాగే పక్కకు నెట్టేయబడిన వర్గాల ప్రజలను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆర్‌ఎస్‌ఎస్ దాని పరివారం కొనసాగిస్తునే వున్నాయి. ఇది ఆర్‌ఎస్‌ఎస్ నిజమైన చరిత్ర, తన అధికారాన్ని దుర్వినియోగం చేయడం ద్వారా దీన్ని దాచిపెట్టాలని ప్రధాని భావిస్తున్నారు. అలా చేయడం వల్ల తాను నిర్వహించే రాజ్యాంగ పదవి ప్రతిష్టను ప్రధాని దిగజారుస్తున్నారు'. అని సిపిఎం పొలిట్‌బ్యూరో విమర్శించింది.

యు ముంబ, జైపూర్ గెలుపు

- ప్రొ కబడ్డీ సీజన్-12

చెన్నై: ప్రొ కబడ్డీ సీజన్-12 పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. హర్యానా స్టీలర్స్-జైపూర్ పింక్ ప్యాంథర్స్ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ ఒక్క పాయింట్ తేడాతో గెలుపొందగా... ఏకపక్షంగా సాగిన రెండో మ్యాచ్‌లో యు ముంబ జట్టు 18పాయింట్ల తేడాతో తమిళ్ తలైవాస్‌ను చిత్తుచేసింది. యు ముంబ రైడర్ సందీప్(12), డిఫెండర్, కెప్టెన్ సునీల్(6)కి తోడు లోకేశ్(5) రాణించారు. ఇక తమిళ్ తలైవాస్ జట్టులో ఏ ఒక్కరూ రాణించలేకపోయారు. ఇక నువ్వా-నేనా అన్నట్లు సాగిన తొలి మ్యాచ్‌లో జైపూర్ జట్టు తొలి అర్ధభాగం ముగిసేసరికి వెనుకబడింది. కానీ రెండో అర్ధభాగంలో ఇరుజట్లు పోటాపోటీగా తలపడ్డాయి. దీంతో నిర్ణీత సమయం ముగిసేసరికి జైపూర్ జట్టు 37-36పాయింట్ల తేడాతో హర్యానాను చిత్తుచేసింది. ఈ గెలుపుతో జైపూర్ 12పాయింట్లతో 5వ స్థానానికి ఎగబాకగా.. యు ముంబ జట్టు 10పాయింట్లతో 6వ స్థానంలో నిలిచింది.

ప్రో కబడ్డీలో నేడు...

పుణేరి పల్టన్స్ × బెంగళూరు బుల్స్
(రాత్రి 8.00గం॥లకు)
గుజరాత్ జెయింట్స్ × యు ముంబ
(రాత్రి 9.00గం॥లకు)

ప్రజాశక్తి
www.prajasakti.com

జిఎస్‌టి 2.0 సంస్కరణలు ప్రజలకు చేరేలా కృషి

- కెఆర్ సూర్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జిఎస్‌టి 2.0 సంస్కరణ ఫలాలు ప్రజలందరికీ చేరేలా చిత్తశుద్ధితో కృషి చేస్తామని కమర్షియల్ ట్యాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్ సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆయన వాణిజ్య పన్నులశాఖ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గ నిర్ణయాలను బుధవారం మీడియాకు వివరించారు. దసరా నుంచి దీపావళి వరకు ప్రచారంలో ముందుంటామని, వస్తు వినియోగదారుల ప్రయోజనాలతోపాటు రాష్ట్ర ఆదాయం పెంపు కోసం చిత్తశుద్ధితో పనిచేయడం ద్వారా పన్ను ఎగవేతను సమర్థవంతంగా అరికడతామని తెలిపారు. గతంలో వైసిపి ఎంపి టికెట్‌కు ప్రయత్నించిన అధికారే నేటికీ శాఖను గుప్పెట్లో పెట్టుకుని నడిపిస్తున్నారని అన్నారు. అక్రమ రవాణా, ట్రాన్స్‌పోర్టు కంపెనీలతో ఉన్నతాధికారుల కుమ్మక్కుకు సంబంధించి త్వరలో ఆధారాలతో ముఖ్యమంత్రికి నివేదిస్తామన్నారు. శాఖ నిర్వహణ తీరు పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, క్షేత్రస్థాయి ఉద్యోగులు, అధికారులు నేటికీ వివక్షకు గురవుతూనే ఉన్నారని అన్నారు.

నాపై తప్పుడు కేసులు పెట్టారు

- ఎంపి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

టిడిపి కూటమి ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందం పొందిందని రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ఆరోపించారు. తిరుపతిలోని తన నివాసంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ... 'టిడిపి ప్రభుత్వం నాపై తప్పుడు కేసులు పెట్టింది. గతంలోనూ రెండు మూడుసార్లు అలాగే చేసింది. ఇప్పుడు కుట్రపూర్వకంగానే తనను అరెస్టు చేసింది. తన అరెస్టు వల్ల కన్నవారు కాస్త మనోవేదనకు గురయ్యారు తప్ప మరేమీ జరగలేదు' అని అన్నారు. టిడిపి అధికారంలో ఉన్న ప్రతిసారి ఇబ్బందులు పెడుతూనే ఉందని, రకరకాల అక్రమ కేసులు పెడుతూ డైవర్షన్ రాజకీయాలు చేస్తుందన్నారు. రెట్టించిన ఉత్సాహంతో మరింత ముందుకు వెళతానని, వైసిపి కార్యకర్తలకు ఇబ్బందులు కలిగిస్తే వెనుకాడే ప్రసక్తే లేదన్నారు. షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో ఇంతకంటే ఎక్కువ మాట్లాడలేనన్నారు. జైల్లో తనను తీవ్రవాదుల్లా చూశారని, సిసి కెమెరాల నిఘాలో ఉంచారని, అధికారులపైన తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. కష్టకాలంలో తనకు అండగా నిలిచిన పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎంపి రెడ్డప్ప, మాజీ ఎమ్మెల్యేలు బియ్యపు మధుసూదన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

హైడ్రో ప్రాజెక్టు సిమెంట్ దిమ్మలు ధ్వంసం

ప్రజాశక్తి - అరకులోయ రూరల్ (అల్లూరి జిల్లా)

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుజ్జెలి హైడ్రో పవర్ ప్రాజెక్టు పరిధిలో నవయుగ కంపెనీ ఎగువ డ్యామ్ నిర్మాణం కోసం అరకువేలి మండలం ఇరగాయ పంచాయతీ, మొర్రిగూడ గ్రామంలో పాతిన సిమెంట్ దిమ్మలను బుధవారం ఆదివాసీ గిరిజన సంఘం, హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యాన ఆదివాసులు ధ్వంసం చేశారు. అనంతరం హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ కొర్రా స్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నవయుగ ఎలక్ట్రిసిటీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అరకువేలి మండలం లోతేరు, ఇరగాయి పంచాయతీ పరిధిలో ఎగువ డ్యామ్ నిర్మాణం కోసం దూద్ కొండి, కాగువలస ముర్రిగూడ మన్యం పార్వతీపురం జిల్లా పాచిపెంట మండలం సతాబి గ్రామంలో నాలుగు దిమ్మలు పాతారని తెలిపారు. ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టం, పీసా, గ్రామసభ చట్టం, అటవీ హక్కుల చట్టం ఉల్లంఘించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ పర్యావరణ అనుమతులు ఇచ్చి ఆదివాసుల భూములు కట్టబెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి జారీ చేసిన జిఒలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మొర్రిగూడలో సిమెంట్ దిమ్మలను ధ్వంసం చేస్తున్న ఆదివాసీలు

మౌలిక సదుపాయాలు కల్పించండి

- కాంగ్రెస్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎస్‌సి కాలనీల్లో గుడుల కంటే ముందు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఎపిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. దళిత బిడ్డలు చదువుకుంటున్నచోట 228 మందికి ఒకే మరుగుదొడ్డి ఉందని జులైలో హైకోర్టు ప్రకటించిందని తెలిపారు. ఎస్‌సి కాలనీల్లో కనీస సదుపాయాలైన రోడ్లు, డ్రెయిన్లు ఎస్‌సి, ఎస్‌టి కాలనీల్లో లేవని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటిపై తొలుత దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. టిటిడి తన నిధులతో స్వయంగా గుడులు కడితే ఎవరికీ అభ్యంతరం ఉండదన్నారు. టిటిడి నిధులతో కట్టే ఆలయాలకు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమోట్ చేసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. సిఎం ఒక మతానికి పెద్ద దిక్కులా వ్యవహరించడం సరికాదన్నారు. అన్ని మతాలను సమదృష్టితో చూడాల్సిన బాధ్యత ఆయనకు ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో బిజెపితో జతకట్టిన చంద్రబాబు మిగతా మతాలకు అభద్రతా భావం కలిగించకూడదని సూచించారు. కాంగ్రెస్ పార్టీ హిందువులకు వ్యతిరేకమని చూపించే కుటిల ప్రయత్నాలు ఆపాలని కోరారు.

సాగునీటి ప్రాజెక్టులపై అఖిలపక్షం

- సిపిఐ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

నీటి పారుదల ప్రాజెక్టులపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో సిఎం చంద్రబాబు చేస్తున్న ప్రకటనలతో ప్రజల్లో గందరగోళం నెలకొందని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం పోలవరం ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, 'సోమవారం - పోలవరం' అంటూ ప్రతి వారం సమీక్ష నిర్వహించారని తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన అనంతరం పోలవరం పూర్తవకుండా ఉన్న దానిని పక్కనపెట్టారన్నారు. కేంద్రం పోలవరం ఎత్తు తగ్గించిన మాట్లాడటం లేదని విమర్శించారు. గత ఏడాదిన్నర కాలంగా 'పోలవరం - బనకచర్ల' ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. తాజాగా 'పోలవరం - సోమశిల' ప్రాజెక్టుకు తన ప్రాధాన్యతను మార్చుకున్నారని పేర్కొన్నారు. ఇలా మూన్నాళ్లకోసారి నిర్ణయాలు మార్చుకోవడం సరైంది కాదన్నారు.

ఇప్పటికే రాయలసీమ, ఉత్తరాంధ్రలో చేపట్టిన అనేక ప్రాజెక్టులు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్నాయన్నారు. కర్నూలు జిల్లాలో అత్యంత కరువు పీడిత ప్రాంతంగా ఉన్న అక్కడి ప్రాజెక్టుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ముఖ్యమంత్రి తన ప్రకటనలతో ప్రజలను గందరగోళంలో పడేస్తున్నారని చెప్పారు. ప్రాధాన్యతా క్రమంలోనే ప్రాజెక్టుల నిర్మాణం జరగాలని కోరారు.

జూనియర్ షూటింగ్ వరల్డ్‌కప్‌లో ముఖేష్‌కు స్వర్ణం

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

ఢిల్లీలోని డాక్టర్ కర్ణిసింగ్ షూటింగ్ రేంజ్‌లో జరుగుతున్న ఐఎస్‌ఎస్‌ఎఫ్ జూనియర్ వరల్డ్‌కప్ షూటింగ్ పోటీల చివరి రోజైన బుధవారం గుంటూరుకు చెందిన నేలవల్లి ముఖేష్ స్వర్ణ పతకంతో మెరిశారు. 25 మీటర్ల పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో మంగళవారం తొలి రౌండు ప్రెసిషన్ స్టేజ్‌లో 289/300 స్కోరుతో రెండో స్థానంలో నిలిచిన ముఖేష్ బుధవారం జరిగిన ర్యాపిడ్ ఫైర్ స్టేజిలో 296/300 స్కోర్ సాధించి మొత్తం 585/600 పాయింట్లతో గోల్డ్ మెడల్ గెలుకున్నారు. న్యూట్రల్ అథ్లెట్‌గా ఈ వరల్డ్ కప్‌లో పోటీ చేసిన రష్యాకు చెందిన అలెగ్జాండర్ కొవలేవ్ 577/600కు రజత పతకం లభించింది. ఇండియాకు చెందిన సాహిల్ చౌదరి 573/600తో కాంస్యం గెలిచారు. ముఖేష్‌కు ఈ జూనియర్ వరల్డ్ కప్‌లో ఇది రెండో పతకం. గత సోమవారం 25 మీటర్ల రాపిడ్ ఫైర్ పిస్టల్ విభాగంలో ముఖేష్ రజతం గెలిచారు.

స్వర్ణ పతకంతో ముఖేష్

అత్యాచారానికి గురైన బాలికకు మహిళా కమిషన్ పరామర్శ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడలో అత్యాచారానికి గురైన బాలికను ఆస్పత్రిలో మహిళా కమిషన్ ఛైర్మన్ రాయపాటి శైలజ బుధవారం పరామర్శించారు. బాలిక ఆరోగ్యస్థితిపై ఆస్పత్రి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. రక్షణ ఇవ్వాల్సిన బంధువే నేరస్తుడు కావడం సిగ్గుచేటన్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలానికి చెందిన ఇంటర్ విద్యార్థినిపై జరిగిన సామూహిక అత్యాచారం కేసును సుమోటోగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నేరస్తులు ఎవరైనా కఠిన శిక్షల నుంచి తప్పించుకోలేరని శైలజ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజానీకానికి ప్రముఖుల దసరా శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రజానీకానికి ప్రముఖులు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నరు అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు. పేదల కడుపు నింపే అన్న క్యాంటీన్లు, పేదల సేవలో పెన్షన్లు, మహిళలకు ఆసరాగా నిలిచే దీపం, స్త్రీ శక్తి పథకం (మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం), తల్లికి వందనం, రైతులకు అండగా నిలిచే అన్నదాత సుఖీభవ, పి-4 విధానం, పారిశ్రామిక ప్రగతితో ఈ దసరా పండగ ఇంటింటా వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

గూగుల్ భూసేకరణపై విశాఖ ఎయిర్‌పోర్టులో ముఖ్యమంత్రికి వివరిస్తున్న ఎమ్మెల్యే గంటా, కలెక్టర్ హరేంధిరప్రసాద్

గూగుల్ భూసేకరణను ఆటంకపరిస్తే ఉపేక్షించం

- రైతుల పేరుతో తప్పుడు కేసులపై చంద్రబాబు ఆగ్రహం
- పనులు వేగవంతం చేయాలని ఆదేశం

ప్రజాశక్తి - మధురవాడ (విశాఖపట్నం), అమరావతి బ్యూరో

గూగుల్ డేటా సెంటర్ భూ సేకరణలో రైతులకు తెలీకుండా కోర్టులో తప్పుడు కేసులు ఫైల్ చేసిన ఉదంతంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం వెళ్లేందుకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వచ్చిన చంద్రబాబుకు బుధవారం ఎయిర్ పోర్టులో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్వాగతం పలికారు. అనంతరం డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిని, ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను వివరించారు. ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుకు ఆటంకాలు సృష్టించే ఆలోచనతో వైసిపి తరపున పనిచేస్తున్న బినామీ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. భూములిచ్చిన రైతులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం గురించి చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే గంటా తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. భూసేకరణ ప్రాంతాల్లో ఒకసారి పరిహారాన్ని ప్రకటించిన తర్వాత దాన్ని పెంచడమనేది ఎక్కడా లేదని, కేవలం రైతుల అభ్యర్థనను దృష్టిలో ఉంచుకుని రేటు పెంచామని గ్రహించాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేయాలని సూచించారు.

రాష్ట్రానికి 4 కొత్త కేంద్రీయ విద్యాలయాలు

రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయిస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని సిఎం చంద్రబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. చిత్తూరు జిల్లాలో మంగసముద్రం, బైరుగానిపల్లె, శ్రీకాకుళం జిల్లా పలాసలో, అమరావతిలోని శాఖమూరులో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఈసారైనా రక్తపాతం ఆగేనా..?

- నేడు దేవరగట్టులో కర్రల సమరం
- ఉత్సవానికి పోలీసుల పహారా

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

కర్నూలు హోళగుంద మండలం దేవరగట్టులో దసరా సందర్భంగా గురువారం రాత్రి జరిగే బన్ని ఉత్సవాల్లో రక్తం చిందకుండా ఆపేందుకు పోలీసులు ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. 110 సిసి కెమెరాలు, 10 డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. సిసి కెమెరాలకు ఒక కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేశారు. డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలతో 15 రోజుల నుండి వరుసగా 20 నుండి 30 గ్రామాల ప్రజలలో అవగాహన కల్పించారు. ఇప్పటికే 200 మందిని బైండోవర్ చేశారు. దేవరగట్టు పరిసర ప్రాంతాలలో ఐదు చెక్ పోస్టులు, పది పికెట్లు ఏర్పాటు చేశారు. బన్ని ఉత్సవానికి ఇద్దరు అడిషనల్ ఎస్‌పిలు, ఏడుమంది డిఎస్‌పిలతో పాటు 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశారు. అగ్ని దివిటీలు, ఇనుప రింగులు తొడిగిన కర్రలను నిషేధించారు. ఇప్పటికే 340 రింగులు తొడికిన కర్రలను స్వాధీనం చేసుకున్నారు. దేవరగట్టు కొండ పరిసర ప్రాంతాలైన సులువాయి, మునానుగుంది, అరికెర, కొండపైకి వెళ్లే దారిలోని బిలేహాల్ వంటి పది చోట్ల చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. వాహనాలను కొండ దగ్గరకు అనుమతించడం లేదు.

ఆగని రక్తపాతం

ఉత్సవమూర్తులను దక్కించుకోవడానికి వేలాది మంది కర్రలతో సమరానికి సై అంటూ రంగంలోకి దిగుతారు. ఒక గ్రూపు వారు విగ్రహాలను తీసుకెళుంటే, మరో గ్రూపు వారు ఆపే ప్రయత్నం చేస్తారు. ఇలా రెండు గ్రూపుల మధ్య కర్రల సమరం నడుస్తుంది. అనంతరం విగ్రహాలను తిరిగి దేవరగట్టు మీద ఉంచడంతో ఉత్సవం పూర్తవుతుంది.

కర్రల సమరంలో వందలాది మంది గాయాలపాలవుతారు. 2023లో 90 మందికి గాయాలు కాగా గతేడాది జైత్ర యాత్రలో రింగ్‌కర్రలు, అగ్ని దివిటీల ఆవిరితగిలి 95 మందికి గాయాలయ్యాయి. 800 మంది పోలీసులు ఉన్నప్పటికీ రింగ్ కర్రలను దేవరగట్టుకు రాకుండా ఆపలేకపోయారు. అవగాహన సదస్సులు, రింగ్ కర్రలు స్వాధీనం చేసుకున్నప్పటికీ రక్తపాతం ఆగలేదు. ఈ ఏడాదైనా కర్రల సమరానికి తెర పడుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.



గతేడాది జరిగిన బన్ని ఉత్సవంలో పాల్గొన్న ప్రజలు (ఫైల్)

ఉత్సవం ముసుగులో గాయాలు చేసుకోవద్దు

దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాన్ని సంప్రదాయ సంబరంగా ప్రశాంతంగా జరుపుకోవాలి. ఉత్సవాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేశాం. అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. కొందరు వ్యక్తులు కావాలనే మనస్పర్థలు, పాత కక్షలతో దాడులకు పాల్పడుతున్నారు. బన్ని ఉత్సవం సంబరంలాగానే ఆచారించాలి. ఉత్సవంలో చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి.

- విక్రాంత్ పాటిల్, కర్నూలు ఎస్‌పి.

తెప్పోత్సవం రద్దు

- నేటితో దసరా ఉత్సవాలు ముగింపు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఘట్టమైన తెప్పోత్సవాన్ని రద్దు చేశారు. కనక దుర్గా సతీసమేత ఉత్సవ విగ్రహాలను హంసవాహనంపై ఉంచి దుర్గా ఘాట్ నుండి నది విహారం చేయాల్సి ఉంది. అయితే కృష్ణా నదికి ఆరు లక్షల క్యూసెక్కులకుపైగా వరద కొనసాగుతుండడంతో తెప్పోత్సవ నిర్వహణకు జలవనరుల శాఖ అనుమతి ఇవ్వలేదు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. 2022, 2023లోనూ దశమి రోజున వర్షం కురవడంతో తెప్పోత్సవం రద్దయిన విషయం తెలిసిందే. ఈ ఏడాది కృష్ణా నది వరద నేపథ్యంలో తెప్పోత్సవాన్ని రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు.

దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు గురువారంతో ముగియనున్నాయి. బుధవారం మహిషాసుర మర్దిని దేవిగా అమ్మవారిని అలంకరించారు. దుర్గమ్మకు తిరుమల తిరుపతి దేవస్థానం తరపున బోర్డు సభ్యులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఇప్పటి వరకు సుమారు 79,596 మంది దుర్గమ్మను దర్శించుకున్నారు.



తెప్పోత్సవం నిర్వహించాల్సిన హంసవాహనం

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం నియంత్రణకు కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, జాతీయ భద్రతకు ముప్పు వంటి అంశాలను నియంత్రించేందుకు ప్రభుత్వం బుధవారం మంత్రుల కమిటీని నియమించింది. మంత్రుల కమిటీకి నారా లోకేష్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా హోంమంత్రి వంగలపూడి అనిత, వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఐఅండ్‌పిఆర్‌శాఖ మంత్రి పార్థసారధిని ప్రభుత్వం నియమించింది.

జిఎస్‌టి తగ్గింపుతో ప్రజారోగ్యంపై రూ.వెయ్యి కోట్లు ఆదాకు అవకాశం

- మంత్రి సత్యకుమార్ వెల్లడి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) తగ్గింపుతో రాష్ట్ర ఆరోగ్య రంగంలో సుమారు రూ.వెయ్యి కోట్లు వరకూ ఆదా కానుందని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ మొత్తంలో ప్రజలు కొనుగోలు చేసే మందులు, సర్జికల్స్‌పై రూ.716 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా జరిగే కొనుగోళ్లకు సంబంధించి రూ.250 కోట్ల వరకూ వ్యయం తగ్గనుందని అంచనా వేసినట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

రాష్ట్రంలో 35 వేల మందుల దుకాణాలు, 5 వేల వరకూ టోకు వర్తక సంస్థలు ఉన్నాయని, ఈ సంస్థల్లో గత ఆర్థిక సంవత్సరంలో రూ.11,250 కోట్ల విలువైన మందులు, సర్జికల్స్ విక్రయాలు జరిగాయని, దీని ప్రకారం రూ.1,350 కోట్ల వరకూ పన్నుల భారం ప్రజలపై పడినట్లు రాష్ట్ర ఔషధ నియంత్రణ విభాగం తెలిపిందన్నారు. ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్టు గత ఆర్థిక సంవత్సరంలో రూ.4,077 కోట్ల విలువైన ప్రీ అథరైజేషన్లు ఇచ్చిందన్నారు. తగ్గిన జిఎస్‌టి వల్ల రూ.203.85 కోట్ల వరకూ ఆదా అవుతుందని అంచనా వేశారు. మందులు, సర్జికల్ కొనుగోళ్లతో మరో రూ.40 కోట్ల ఆదా అవుతుందన్నారు.

వ్యసన విమోచన కేంద్రాలకు రూ.33 కోట్లు

వ్యసన విమోచన కేంద్రాలు (డి అడిక్షన్ సెంటర్స్) బలోపేతానికి రూ.33.80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జిల్లా, బోధనాస్పత్రుల్లో ఉన్న 21 కేంద్రాల్లో వైద్య పరికరాలు, మందులు, మౌలిక సదుపాయాల కల్పన, సాంకేతిక వ్యవస్థను మెరుగుపరచడానికి వైద్యారోగ్యశాఖ సిద్ధం చేసిన ప్రతిపాదనలను ఎక్సైజ్ శాఖకు పంపినట్లు మంత్రి తెలిపారు. ఔఈ కేంద్రాల ఆధ్వర్యాన వ్యసనాల బారినపడిన వారిని బయటకు తెచ్చి సన్మార్గంలో నడిచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కేంద్రాల్లో 2024 నుంచి సెప్టెంబరు 2025 వరకూ 22,909 మంది ఇన్ పేషెంట్లు, 1,30,513 మంది అవుట్ పేషెంట్లు సేవలు పొందారని తెలిపారు.

సిఆర్‌డిఎకు రూ.13 కోట్లు విడుదల

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రాంత అభివృద్ధి సంస్థ (సిఆర్‌డిఎ)కు రూ.13 కోట్లు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నిధులను హడ్కో రుణానికి వాయిదా కట్టేందుకు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు పీడీ ఖాతాల్లోంచి తీసుకోవాలని సూచించారు.

పట్టణాభివృద్ధిశాఖ ఒఎస్‌డిగా వెంకట సుబ్బయ్య

పట్టణాభివృద్ధి శాఖ ఒఎస్‌డిగా ఇప్పటి వరకూ అదనపు డైరెక్టరుగా ఉన్న వెంకట సుబ్బయ్యను నియమించారు. ఏడాదిపాటు కాంట్రాక్టు పద్ధతిలో ఆయన సేవలు అందిస్తారని ఉత్తర్వుల్లో తెలిపారు.

పిడుగుపాటుకు 33 మూగజీవాలు మృత్యువాత

ప్రజాశక్తి - అల్లూరి

అల్లూరి జిల్లా ఏజెన్సీలో పిడుగుపాటుకు 33 మూగజీవాలు మృత్యువాతపడ్డాయి. బాధితుల కథనం ప్రకారం... పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ పరిధి కోడువలస గ్రామానికి చెందిన రైతు తన 20 పశువులను మేత కోసం తీసుకువెళ్లారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి పిడుగుపడింది. దీంతో 20 పశువులు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. చింతపల్లి మండలం తాజంగి పంచాయతీ పరిధి టీకరవీధిలో 13 మేకలు పిడుగుపాటుకు మృత్యువాత పడ్డాయి. అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలంలో పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.

చింతపల్లి మండలం తాజంగి పంచాయతీ టీకరవీధిలో మృతిచెందిన మేకలు

వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టే కుట్ర

- వైసిపి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టేందుకు సిఎం చంద్రబాబు కుట్ర పన్నారని, ఆయన ఎప్పుడు సిఎంగా ఉన్నా రైతుకు కష్టాలే వస్తున్నాయని వైసిపి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ విమర్శించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతే మద్యం తాగి చనిపోయారన్న చంద్రబాబు వ్యవసాయాన్ని ఎలా కాపాడతారని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ఒక్కపైసా ఇవ్వలేదని వివరించారు.

డ్వాక్రా సొమ్ముపై చంద్రబాబు కన్ను :భాగ్యలక్ష్మి

డ్వాక్రా మహిళల పొదుపు సొమ్ముపై చంద్రబాబు కన్ను పడిందని, పథకాల పేరుతో నిధుల మళ్లింపునకు రంగం సిద్ధం చేశారని విజయవాడ మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి ఆరోపించారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ పెట్టి కల్యాణ లక్ష్మికి మాత్రం వడ్డీతో రుణాలిస్తున్నారని వివరించారు. ప్రభుత్వ తీరుపై మహిళల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోందని విమర్శించారు.

కాకినాడలో దారుణం

- యువతిని చంపి ఆపై తాను ఆత్మహత్య

ప్రజాశక్తి - సామర్లకోట, గొల్లప్రోలు

కాకినాడ జిల్లా సామర్లకోట మండలంలో దారుణం చోటు చేసుకుంది. యువతి గొంతుకోసి ఆపై రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు...కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం దుర్గాడకు చెందిన గొల్లపల్లి గ్రామానికి చెందిన దీప్తి (17) ఇంటర్ చదువుతున్నారు. అదే గ్రామానికి చెందిన కొమ్ము అశోక్ (25) చెన్నైలో ఉద్యోగం చేస్తున్నారు. ఏడవ తరగతి నుంచి దీప్తిని అశోక్ వేధించేవాడు. ఈ క్రమంలో బుధవారం పనసపాడు సుబ్రహ్మణేశ్వర ఆలయ సమీపంలోని కాలువగట్టు పొదల్లో దీప్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అదే సమయంలో గుడపర్తి వద్ద ఒక యువకుడు రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ రెండు సంఘటనలకూ సంబంధం ఉన్నట్టు పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరి రాజు చెప్పారు.

అశోక్ టోపీ దీప్తి మృతదేహం వద్ద లభించడంతో పాటు, ఇద్దరూ ఒకరికొకరు ఫోన్‌లో మాట్లాడుకుంటున్నట్లు నిర్ధారించారు. యువతిని గొంతుకోసి చంపినట్లు ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. అయితే అశోక్ ఒక్కడే హత్య చేశాడా? లేక మరొకరి సాయం తీసుకున్నాడా? అనేది దర్యాప్తులో తేలనుందని డిఎస్‌పి తెలిపారు.

స్వావలంబన దిశగా భారత్ : పివిఎన్ మాధవ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రధాని మోడీ నేతృత్వంలో దేశం స్వావలంబన దిశగా అడుగులు వేస్తోందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. విజయవాడ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా ఆత్మనిర్భర్ భారత్ అమలు చేస్తుందన్నారు. దేశం అన్ని విధాలా ఎదగాలనే ఉద్దేశంతో మోడీ స్వదేశీ నినాదాన్ని తీసుకున్నారన్నారు. గురువారం నాడు విజయవాడలో జరిగే చేనేత సంతలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని తెలిపారు.

GOOD NEWS TO FARMERS

భారత ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య ఎస్.ఓ. 2900 (ఇ), తేది24-10-2015 వ్యవసాయ సహకార మరియు రైతు సంక్షేమ శాఖ ప్రకారం మేము ఈ క్రింద తెలిపిన 100% నీటిలో కరిగిపోయే మిశ్రమ ఎరువులను ద్రవ / గుళికల రూపంలో దిగుమతి / తయారు చేసిన వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు సరఫరా చేయగలమని రైతులకు మరియు వ్యవసాయ శాఖ వారికి తెలియ చేస్తున్నాము.

సరఫరా చేయువారు :

కిసాన్ ప్లాంట్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ ,షాప్ నెం.90, డోర్ నెం.15-17/265, బ్లాక్ నెం.7, అన్నపూర్ణ కమర్షియల్ కాంప్లెక్స్ వెల్ఫేర్ సొసైటీ, రెవెన్యూ వార్డ్ నెం.30, అన్నపూర్ణ నగర్, బుడంపాడు బైపాస్ గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522 017.

ఈమెయిల్:kisanplantcare27@gmail.com, ఫోన్ నెం.: 7207892229.

S.No.	Type of Fertilizers	Nutrient Percentage
1	N:P:K	19:19:19
2	N:P:K	00:00:50
3	N:P:K:Mg:B	15:05:30:2:0.02
4	N:P:K	24:24:16
5	N:P:K	15:08:35
6	N:P:K	13:40:13
7	N:P:K:S	16:00:09:19
8	N:P:K	10:05:30
9	N:P:K	28:28:00
10	N:P:K:S	9:27:18:7.5
11	N:P:K	20:20:20

పై ఎరువులు పంటల అభివృద్ధికి మరియు అధిక దిగుబడుల కొరకు సహకరించును.

తయారుచేయు వారు :

కిసాన్ ప్లాంట్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం.46, సర్వే నెం. 682 - 717, దండు మల్కాపూర్, చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామం, దండు మల్కాపూర్ ఇండస్ట్రియల్ పార్క్, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ - 508 252.

సంపాదకీయం

ఆందోళనకరం

తాజాగా విడుదలైన నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక ఆందోళన కలిగిస్తోంది. 2023వ సంవత్సరానికి సంబంధించిన ఈ నివేదిక గిరిజనులతో పాటు, మహిళలు, పసిపిల్లలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న దాడులు దేశవ్యాప్తంగా పెరుగుతున్నట్టు తేల్చింది. 2022తో పోలిస్తే 2023లో 7.2 శాతం నేరాలు పెరిగాయి. 448.3కి క్రైమ్ రేటు చేరింది. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం ఒక వైపు 'సబ్ కా వికాస్' వంటి నినాదాలు ఇస్తుండగా, మరోవైపు అరాచక శక్తులు చెలరేగి పోతున్న తీరుకు ఈ గణాంకాలు అద్దం పడతాయి. నిజానికి ఈ లెక్కలకు ఒక పరిమితి ఉంది. పోలీస్‌స్టేషన్‌లో అధికారికంగా నమోదైన కేసులనే ఎన్‌సిఆర్‌బి పరిగణనలోకి తీసుకుంటుంది. బెదిరింపులు, ఒత్తిళ్ల కారణంగా స్టేషన్‌దాకా రాని కేసులు, వచ్చినా నమోదుకాని కేసులు, నమోదైనా తీవ్రతను తగ్గించి నామమాత్రపు సెక్షన్లతో సరిపుచ్చినవి ఎన్ని ఉంటాయో ఎవరికి వారు ఊహించుకోవాల్సిందే. అటువంటి వాటిని కూడా కలుపుకుంటే జరుగుతున్న వికాసమేంటో ఇట్టే అర్ధమవుతుంది. దీనికో ఉదాహరణ 2022వ సంవత్సరంలో మణిపూర్‌లో ఆదివాసీలపై వేధింపులకు సంబంధించి ఒకేఒక్క కేసు నమోదైంది. 2023లో ఆ సంఖ్య 3,399కి పెరిగింది. ఆదివాసీలను లక్ష్యంగా చేసుకుని విధ్వంసానికి దిగడమే దీనికి కారణం. మణిపూర్‌లో జరిగిన ఆ హింసాకాండ వెనుక బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన శక్తులున్నాయన్న విషయం బహిరంగ రహస్యమే! అక్కడ జరిగిన హింసాకాండను, అరాచక శక్తులకు అప్పటి బిజెపి ప్రభుత్వం నుండి లభించిన మద్దతును పరిగణలోకి తీసుకుంటే నమోదైన కేసులు చాలా తక్కువన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రెండు దశాబ్దాలకు పైగా బిజెపి అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్‌లో గిరిజనులపై దాడులు ఏ మాత్రం తగ్గడం లేదు. రాజస్థాన్‌లోనూ ఇదే పరిస్థితి!మొత్తంమీద దేశ వ్యాప్తంగా 2023లో దేశ వ్యాప్తంగా షెడ్యూల్ తెగలపైన దాడులు, అత్యాచారాల సంఖ్య భారీగా పెరిగింది. 2022తో పోలిస్తే ఈ పెరుగుదల 28.8శాతంగా నమోదుకావడం కలవరం సృష్టిస్తోంది.

దేశ వ్యాప్తంగా మహిళలు పెద్ద సంఖ్యలో గృహహింస బారిన పడుతున్నారని తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో గృహహింస కేసులు పెద్ద సంఖ్యలో నమోదయ్యాయి. పోక్సో చట్టం కింద నమోదైన కేసులే 14.8 శాతం ఉండటం దిగజారుతున్న భద్రతకు సంకేతం! పసిపిల్లలపై జరుగుతున్న నేరాల్లో కూడా గణనీయమైన పెరుగుదల నమోదు కావడం బాధాకరం. ఈ విభాగంలో నేరాలు 9.2 శాతం పెరిగినట్టు ఎన్‌సిఆర్‌బి నివేదిక పేర్కొంది. వీటిలో అత్యధికం లైంగిక నేరాలు! చిన్న పిల్లల కిడ్నాప్ కేసులు కూడా పెద్ద సంఖ్యలో నమోదు అయ్యాయి. సైబర్ నేరాలు ఏకంగా 31.2 శాతం పెరిగినట్లు తాజా నివేదికలో పేర్కొన్నారు. వీటిలో అధికభాగం ఫ్రాడ్, బ్లాక్‌మెయిల్‌కు సంబంధించినవి. ఒకవైపు సైబర్ చట్టాలను బలోపేతం చేస్తున్నామని కేంద్రం పదేపదే చెబుతున్నప్పటికీ ఫలితం అంతంతమాత్రమే! ఆర్థిక నేరాలు కూడా 2023లో నాలుగు శాతం పెరిగాయి.

మన రాష్ట్రం విషయానికి వస్తే దళితులు, గిరిజనులు, మహిళలు, బాలలపై నేరాలు 2022తో పోలిస్తే కొంత తగ్గినట్లు నివేదికలో పేర్కొన్నారు. అయితే, ఆ తగ్గుదల శాతం నామమాత్రమే! అదే సమయంలో రైతులు, వ్యవసాయ కార్మికుల బలవన్మరణాల సంఖ్య పెరిగింది. ఈ జాబితాలో మహారాష్ట్ర, కర్ణాటక, తరువాత స్థానంలో మన రాష్ట్రం ఉంది. దేశ వ్యాప్తంగా 2023లో 10,786 మంది రైతులు, వ్యవసాయ కార్మికులు 2023లో ఆత్మహత్యలు చేసుకోగా వారిలో 8.57 శాతం రాష్ట్రానికి చెందిన వారే కావడం వ్యవసాయ రంగంలో నెలకొన్న సంక్షోభానికి నిదర్శనం. ట్రంప్ టారిఫ్ దాడి నేపథ్యంలో ప్రస్తుత సంవత్సరంలో ఆ దుస్థితి మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా నేరాల సంఖ్యను గణనీయంగా తగ్గించడంపై దృష్టి సారించాలి. దీనిలో భాగంగా పోలీసింగ్‌తో పాటు, సామాజిక, ఆర్థిక, ప్రాంతీయ సమస్యలను సామరస్యంగా పరిష్కరించాలి. విచారణ ప్రక్రియ కోసం ఫాస్ట్ ట్రాక్ పద్ధతులను అమలు చేయాలి. లేని పక్షంలో వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర స్వప్నాలను సాధించడం అసాధ్యం.

జయంతి



దేశ రక్షణకు
సైనికుడు ఎంత ముఖ్యమో,
దేశం ఆకలి తీర్చడంలో
రైతు పాత్ర కూడా అంతే ముఖ్యం.
- లాల్ బహదూర్ శాస్త్రి,
భారత పూర్వ ప్రధాని.

జననం : 2.10.1904
మరణం : 11.1.1966

ప్రజల సంపదపై ప్రైవేటు పెత్తనమే పి3

విశ్లేషణ

వి. శ్రీనివాసరావు

రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సంకల్పించింది. కొంత పెట్టుబడి పెడితే రెండు, మూడు సంవత్సరాల్లో పూర్తి చేయగలిగిన అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవన్న సాకుతో ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారు. దీనిపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతో స్వరం మార్చి తాము ప్రైవేటుపరం చేయడం లేదని, యాజమాన్యం ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని ముఖ్యమంత్రితో సహా ప్రభుత్వ నేతలు పదే పదే ప్రకటిస్తున్నారు. అయితే ఒక మంత్రి కేవలం నిర్మాణం పూర్తి చేయడానికే కాంట్రాక్టరును మార్చామని చెప్పగా, మరొక మంత్రి నిర్మాణం పూర్తి చేసి నిర్వహణా బాధ్యత కూడా వారే చూస్తారని అన్నారు. ఇలా మంత్రులు ఒకరికొకరు పొంతన లేకుండా మాట్లాడటమే కాకుండా వైసిపి స్వప్రయోజనాల కోసం నియమించిన కాంట్రాక్టర్లను మార్చినందువల్ల తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం ప్రైవేటీకరణ అంశాన్ని తెలుగుదేశం, వైసిపి ల మధ్య రాజకీయ వివాదంగా మార్చే ప్రయత్నం రెండు పార్టీలు చేస్తున్నాయి. ఈ వివాదం నడుస్తుండగానే ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర డబ్బు లేనందువల్ల ఆలస్యం కాకుండా త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యమిచ్చామని 33 సంవత్సరాల తర్వాత ఇది తిరిగి ప్రభుత్వ స్వాధీనమవుతుందని చెప్పారు. ఇంతలోనే మాట మార్చి 66 సంవత్సరాల వరకు పొడిగించే అవకాశం ఉందని సెలవిచ్చారు. అంతేకాకుండా తన ప్రైవేటీకరణ పథకాలను సమర్థించుకోడానికి చైనా సంస్కరణలతో పోలుస్తూ అసెంబ్లీలో పెద్ద ఉపన్యాసం చేశారు. ఈ మాటలు విన్నవారికి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసమే చిత్తశుద్ధితో ఆలోచిస్తున్నట్లు భ్రమలు కలిగే అవకాశం ఉంది. వేల కోట్ల రూపాయల విలువ చేసే ఈ 10 మెడికల్ కాలేజీలను పి3 కిందకు మార్చడం హేతుబద్ధమేనా? తద్వారా ప్రజలకు మేలు జరుగుతుందా లేదా? ఆలోచించాల్సిన అవసరం ఉంది.

అబద్ధాలతో సమర్థించుకోలేరు

గత ప్రభుత్వం 2021లో 17 మెడికల్ కాలేజీలను ప్రభుత్వరంగంలో అదీ ఎక్కువ భాగం వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టేందుకు నిర్ణయించింది. స్థలాలు కొనుగోలు చేసింది. వీటికి కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో 60 శాతం ఖర్చు భరిస్తుంది. 2024 నాటికి 5 కాలేజీలు పూర్తయి నడుస్తున్నాయి. మరో రెండు కాలేజీలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఆపేసింది. ఫ్యాకల్టీని వెనక్కి పంపింది. కేంద్రం కేటాయించిన మెడికల్ సీట్లను తిరస్కరించింది. మిగతావి 20 నుండి 70 శాతం మధ్య నిర్మాణ దశలో ఉన్నాయి. అయితే అదే సమయంలో 107 జీవో తెచ్చి సగం సీట్లు సెల్ఫ్ ఫైనాన్స్ పేరుతో ప్రభుత్వమే అమ్మకానికి పెట్టింది. దీన్ని నాడు వామపక్షాలతో సహా టిడిపి కూడా వ్యతిరేకించింది. ఇప్పుడదే పార్టీ మాట తప్పి మొత్తానికి మొత్తం ప్రైవేటుకి అప్పగిస్తున్నది. తమ తప్పును సమర్థించుకోడానికి ఆ పది కాలేజీల నిర్మాణం అసలు ప్రారంభమే కాలేదని, ఒట్టి స్థలాలు మాత్రమే ఉన్నాయని సెల్ఫీలు దిగి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నది.

చంద్రబాబు సమర్థతకు ఇది పరీక్ష

గత ప్రభుత్వ అనుభవాన్ని బట్టి వీటిని రాబోయే నాలుగైదు ఏళ్లలో పూర్తి చేయవచ్చు. చంద్రబాబు ప్రభుత్వం సమర్థవంతమైందని చెప్పుకుంటున్నారు కాబట్టి మూడేళ్లల్లో కూడా పూర్తిచేయవచ్చు. తమ సమర్థతను నిరూపించుకోవడానికి మంచి అవకాశం వచ్చినా పి3 పేరుతో వీటిని ప్రైవేటు కంపెనీలకు ధారాదత్తం చేయడాన్ని ఏమనాలి? దీని వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకే కాదు అగ్ర కులాల్లోని పేద విద్యార్థులకు కూడా అవకాశాలు తగ్గిపోతాయి. పేద, మధ్య తరగతి వర్గాలకు వైద్యం దూరమవుతుంది. ఇప్పటి వరకు ఎంతో కొంత అందుబాటులో ఉన్న ఎన్‌టిఆర్ వైద్యసేవ ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల పాలైంది. పి3 అనేది ప్రైవేటీకరణకన్నా ప్రమాదకరమైన విధానం. దీనికే మానిటైజేషన్ అని పేరు పెట్టారు. ఈ పేరుతో పెట్టుబడి లేకుండానే ప్రజల సంపదను ఆధిపత్యంలోకి తెచ్చుకోవచ్చు. అందుకే ప్రజలు 10 మెడికల్ కాలేజీలను పి3లో పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

ప్రైవేటీకరణ కన్నా ప్రమాదకరమైంది పి3

పి3 అంటే ప్రైవేటీకరణ కాదు, ప్రభుత్వంతో పాటు ప్రైవేటు భాగస్వామ్యమని ముఖ్యమంత్రి చెప్పిన దానితో విభేదించాల్సిన అవసరం లేదు. కాని ఇక్కడ భాగస్వామి యాజమాని అవుతున్నాడు. పి3 అంటే (పబ్లిక్ ప్రాపర్టీపై ప్రైవేటు పెత్తనం) పెట్టుబడి పెట్టకుండానే ఆధిపత్యం సంపాదించడం. ఇది ప్రైవేటీకరణ కన్నా ప్రమాదకరమైంది. ప్రైవేటు రంగం వేరు ప్రైవేటీకరణ వేరు. ప్రైవేటు రంగంలో ఇప్పటికే పలు విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు, మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో అనేకం నష్టాల్లో ఉండి మూత పడుతున్నాయి. ఫలితంగా కొన్ని సంస్థలు గుత్తాధిపత్యంలోకి వచ్చాయి. అవే నేటి విద్యా వైద్య విధానాలను శాసిస్తున్నాయి. ప్రభుత్వ రంగంలోనే 17 కొత్త కాలేజీలు పెట్టడం వల్ల ప్రైవేటు యాజమాన్యాలకు నష్టం. వ్యాపారాన్ని విస్తరించుకునే అవకాశం పోయింది. అందువల్లే అవి ఉన్న ప్రభుత్వ కాలేజీలను స్వాధీనం చేసుకోవడానికి అంగలారుస్తున్నాయి. ఇంతకు ముందులాగా పూర్తిగా డబ్బులు పెట్టి కొనడంకన్నా (ప్రైవేటీకరణ) నామినల్ రేటుకి ఉదాహరణకి ఐ.టి లో టాటా లాంటి కంపెనీలకు ఎకరం 99 పైసలకు, మరికొందరికి వంద రూపాయలకే మెడికల్ కాలేజీ స్థలాలను దీర్ఘకాలం లీజుకి ఇస్తున్నారు. ఒకేసారి పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే లాభంకన్నా లీజుకి తీసుకుంటే సంపదపై ఆధిపత్యం వస్తుంది. లాభాలు పెరుగుతాయి. స్వంత పెట్టుబడి లేకుండానే ప్రభుత్వ ఆస్తి, ప్రజల సంపదపై ప్రైవేటుకి పెత్తనం వస్తుంది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, రహదార్లు కొత్తగా బనకచర్ల పేరుతో ఇరిగేషన్ ప్రాజెక్టులు పి3 పేరుతోనే ప్రైవేటుపరం చేయబోతున్నారు.

ప్రైవేటీకరణ విధానాలు విఫలమయ్యాయి

ప్రైవేటీకరణ అంటే ప్రభుత్వ సంస్థలను పూర్తిగా ప్రైవేటు కంపెనీలకు అమ్మేయడం. ఆర్థిక సంస్కరణల మొదటి దశలో ఇదే జరిగింది. ఉదాహరణకు... 1995–2004 మధ్య చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న 9 ఏళ్ళలో ప్రపంచ బ్యాంకు ప్రాయోజిత ఆర్థిక సంస్కరణలను చాలా వేగంగా ముందుకు తీసుకెళ్ళారు. ఈ కాలంలోనే విద్యుత్ సంస్కరణలు తెచ్చి చార్జీలు పెంచగా ప్రజల నుండి తీవ్ర ప్రతిఘటన ఎదురైన అనుభవం ఉంది. విద్యుత్ ఉత్పత్తిలో ప్రైవేటు కంపెనీలు ఇబ్బడిముబ్బడిగా ప్రవేశించాయి. జెన్‌కో భాగస్వామ్యం తగ్గి ప్రైవేటు కంపెనీల హవాతో కరెంటు చార్జీలు మోయలేని భారంగా మారాయి. ఈ కాలంలోనే ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌ఎంటి, ఐడిపిఎల్, నిజాం షుగర్స్ వగైరాలను ప్రైవేటు కంపెనీలకు అమ్మేశారు. సహకార రంగంలోని ప్రకాశం, చిత్తూరు, గోదావరి డెయిరీలు, చక్కెర ఫ్యాక్టరీలు అమ్మేశారు. లేదా మూసేశారు. వీటి స్థానంలో ప్రైవేటు డెయిరీలు కుప్పలు తెప్పలుగా వచ్చి పడ్డాయి. చక్కెర ఉత్పత్తి తగ్గిపోయింది. దీనితో రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారు. వినియోగదారులపై అదనపు భారాలు పడ్డాయి. చంద్రబాబు నాయుడు గారు చెప్తున్నట్లుగా ఈ కంపెనీలు కొన్నవారు ఎవ్వరూ వాటిని పునరుద్ధరించలేదు, ఆధునీకరించలేదు. విలువైన ప్రభుత్వ స్థలాలను రియల్ ఎస్టేట్‌గా మార్చి వందల కోట్లు గడించారు. పాత కార్మికులకు, ఉద్యోగులకు విఆర్‌ఎస్ ఇచ్చి సాగనంపారు. కొత్తగా ఎవరికీ ఉపాధి కల్పించలేదు. ఫలితంగా ఉత్పత్తి ద్వారా అభివృద్ధి అయ్యేకన్నా స్పెక్యులేషన్‌పై ఆధారపడ్డ గాలి బుడగ లాంటి రియల్ ఎస్టేట్ విస్తరించింది. వ్యవసాయ భూములు చేతులు మారి ఖాళీ అయ్యాయి. ధనిక రైతులు వ్యాపారంలోకి మళ్ళగా వ్యవసాయ కార్మికులు వలసబాట పట్టారు. వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారి సంఖ్య 68 శాతం నుండి 52 శాతానికి పడిపోయింది. చంద్రబాబు అభివృద్ధి నినాదం ఉపాధి పెంచక పోగా తగ్గించింది. కొత్త వారికి ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న వారితో ఇంకా ఎక్కువ పని చేయించుకోవడానికి పని గంటలు పెంచింది. హైదరాబాద్‌ను సైబరాబాద్‌గా తానే మార్చానని గొప్పలు చెప్పుకుంటున్న బాబు హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు లాంటి మహానగరాలు ప్రభుత్వరంగ సంస్థల ద్వారా అభివృద్ధి చెందాయన్న వాస్తవాన్ని మరుగు పరుస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలపై ఆధారపడి అనేక చిన్న చిన్న పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందాయి. అందులో కొన్ని ఇప్పుడు బడా కంపెనీలుగా మారాయి. వాస్తవాలు ఇవికాగా, అంతా ప్రైవేటీకరణ వల్లే అభివృద్ధి అయ్యిందని తప్పుడు ప్రచారం సాగించడం ప్రజలను దారి తప్పించడానికే.

పి3 అంటే (పబ్లిక్ ప్రాపర్టీపై ప్రైవేటు పెత్తనం) పెట్టుబడి పెట్టకుండానే ఆధిపత్యం సంపాదించడం. ఇది ప్రైవేటీకరణ కన్నా ప్రమాదకరమైంది. ప్రైవేటు రంగం వేరు, ప్రైవేటీకరణ వేరు. ప్రైవేటు రంగంలో ఇప్పటికే పలు విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలు, మెడికల్ ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిల్లో అనేకం నష్టాల్లో ఉండి మూత పడుతున్నాయి. ఫలితంగా కొన్ని సంస్థలు గుత్తాధిపత్యంలోకి వచ్చాయి. అవే నేటి విద్యా వైద్య విధానాలను శాసిస్తున్నాయి. ప్రభుత్వ రంగంలోనే 17 కొత్త కాలేజీలు పెట్టడం వల్ల ప్రైవేటు యాజమాన్యాలకు నష్టం. వ్యాపారాన్ని విస్తరించుకునే అవకాశం పోయింది. అందువల్లే అవి ఉన్న ప్రభుత్వ కాలేజీలను స్వాధీనం చేసుకోవడానికి అంగలారుస్తున్నాయి. ఇంతకు ముందులాగా పూర్తిగా డబ్బులు పెట్టి కొనడంకన్నా (ప్రైవేటీకరణ) నామినల్ రేటుకి ఉదాహరణకి ఐ.టి లో టాటా లాంటి కంపెనీలకు ఎకరం 99 పైసలకు, మరికొందరికి వంద రూపాయలకే మెడికల్ కాలేజీ స్థలాలను దీర్ఘకాలం లీజుకి ఇస్తున్నారు. ఒకేసారి పెట్టుబడి పెట్టడం వల్ల వచ్చే లాభంకన్నా లీజుకి తీసుకుంటే సంపదపై ఆధిపత్యం వస్తుంది. లాభాలు పెరుగుతాయి. స్వంత పెట్టుబడి లేకుండానే ప్రభుత్వ ఆస్తి, ప్రజల సంపదపై ప్రైవేటుకి పెత్తనం వస్తుంది. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, రహదార్లు కొత్తగా బనకచర్ల పేరుతో ఇరిగేషన్ ప్రాజెక్టులు పి3 పేరుతోనే ప్రైవేటుపరం చేయబోతున్నారు.

ప్రైవేటీకరణ విధానాలు ఉపాధిని దెబ్బతీశాయి

ఆర్థిక సంస్కరణల తర్వాత అసమానతలు తీవ్రంగా పెరిగాయి. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయింది. ఫలితంగా పారిశ్రామికోత్పత్తి గత పది మాసాలుగా మందగించింది. పెట్టుబడి పెట్టడానికి అవకాశం లేక కంపెనీల దగ్గర దాదాపు 11 లక్షల కోట్ల నగదు నిల్వపడిపోయింది. 2 లక్షల కోట్ల విలువ కలిగిన విదేశీ పెట్టుబడి పెట్టిన ప్రాజెక్టులు మధ్యలోనే ఆగిపోయాయి. షేర్ మార్కెట్ ఎగుడుదిగుడుగా నడుస్తోంది. ఇది నిలకడలేని పెట్టుబడి. ఉపాధిని పెంచకపోగా సంపదను కొల్లగొట్టుకు పోతున్నది. ఫలితంగా విదేశీ మార్కెట్లపై ఆధారపడే ధోరణి పెరిగింది. దాంతో వున్న ఉద్యోగాలే ఊడిపోతున్నాయి. టి.సి.ఎస్, ఇంటెల్, మైక్రోసాఫ్ట్ వంటి కంపెనీలు వేలాదిమందిని తొలగిస్తున్నాయి. మన 'విశాఖ ఉక్కు' సైతం 5 వేల మందిని తొలగించింది. ఇదంతా ప్రైవేటు కంపెనీలకు లాభాలు దోచిపెట్టడానికే.

చైనా మార్గం వేరు...చంద్రబాబు చేస్తున్నది వేరు...

పి3ని సమర్థించుకోవడానికి చైనాను తెచ్చి మధ్యలో అడ్డంపెట్టుకొని వాదిస్తున్నారు. నిజానికి చైనా మన విధానానికి పూర్తిగా భిన్నమైన మార్గాన్ని అనుసరిస్తుంది. **ఒకటి:** విదేశీ కంపెనీల నుండి టెక్నాలజీని ట్రాన్స్‌ఫర్ చేసుకుని వారే ఒక టెక్నోజైంట్‌గా మారారు. ఈ రోజు ఉత్పత్తిలో అగ్రగామిగా మారి ప్రపంచ సప్లయిర్‌గా రూపాంతరం చెందింది. **రెండు:** వారు ఉత్పత్తుల అమ్మకాలకు విదేశీ మార్కెట్లపై ఆధారపడేకన్నా ప్రజల కొనుగోలు శక్తిని పెంచి స్వదేశీ మార్కెట్‌ను విస్తరించుకొన్నారు. **మూడు:** విద్యావైద్యం వంటి కీలక సామాజిక రంగాలు ప్రభుత్వ రంగంలోనే ఉన్నాయి. **నాలుగు:** ప్రైవేటు రంగం ప్రభుత్వ నియంత్రణలో ఉంది. ఈ విషయాలు మరుగుపరచి సందర్భ రహితంగా డెంగ్ జియావో పింగ్ ని ప్రస్తావిస్తున్నారు. చైనాలో ఉన్నది సోషలిస్టు వ్యవస్థ. అందువల్లనే అది ముందడుగు వేయగలుగుతుంది. ఇప్పటికైనా మించి పోయింది లేదు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకోడానికి ఇంకా అవకాశం ఉంది. పి3 ఆలోచన మానుకొని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసినట్లుగా 107, 108 జీవోలను రద్దు చేసి ప్రభుత్వ రంగంలో మిగతా 10 కాలేజీలను కూడా అభివృద్ధి చేయాలి. అప్పుడే చంద్రబాబు ప్రభుత్వ విశ్వసనీయత ఎంతో కొంత నిలబడుతుంది.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శి /

గాంధీజీ - ప్రజలు

నివాళి

వి. రాంభూపాల్

'ఇలాంటి ఓ వ్యక్తి ఈ భూ మండలం మీద రక్తమాంసాలు గల శరీరంతో మనుగడ సాగించారంటే ముందు తరాల వారు నమ్మలేకపోవచ్చు.' మహాత్మా గాంధీ గురించి ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ అన్న మాటలివి. 1891 నాటికే లండన్‌లో లా పట్టా పుచ్చుకుని, దక్షిణాఫ్రికాలో ప్రాక్టీసు చేసి, భారతదేశంలోని సాధారణ ప్రజల జీవితంతో తన జీవితాన్ని, జీవన విధానాన్ని మమేకం చేసిన మొట్టమొదటి భారత జాతీయ నాయకుడు గాంధీజీ. దేశ ప్రజల అత్యంత ఆదరాభిమానాలు పొందిన మహోన్నతుడు గాంధీ. మహాత్ముడిగా, జాతి పితగా కీర్తి ప్రతిష్టలు పొందడం వెనుక మూడు కీలక అంశాలున్నాయని ప్రఖ్యాత చరిత్రకారుడు బిపిన్ చంద్ర తెలిపాడు. అవి ఒకటి, హిందూ-ముస్లిం ఐక్యత, రెండు-అస్పృశ్యతా వ్యతిరేక పోరాటం, మూడు-మహిళల సామాజిక హోదా. ఈ మూడింటిలో దండలో దారం లాగా ప్రజలతో ఆయన పెనవేసుకున్న జీవన విధానం అత్యంత ప్రధానమైనది. నాయకులకు ప్రజలతో సరైన నిత్య సంబంధాలు వుండాలని గాంధీ బలంగా విశ్వసించాడు. తన విజ్ఞానానికి, ఆచరణకు, గుణపాఠాలకు ప్రజలే పునాది అని ఆయన తన జీవితాంతం నమ్మాడు, ఆచరించాడు. 'నాయకులు తమంతట తాము ఉద్యమాలను సృష్టించజాలరనీ, అందుకు భిన్నంగా ప్రజలే ఉద్యమ పరిస్థితులను సృష్టిస్తారని, అప్పుడు సరైన నాయకత్వాన్ని అందించడమే నిజమైన నాయకుల గొప్పతనమని' గాంధీ బోధించాడు. "ఒక డిమాండ్‌ను సాధించడం ముఖ్యం కాదు. దాన్ని ఎలా సాధించగలిగామన్నదే ముఖ్యం. ఇందులో అత్యంత ముఖ్యమైనదేమిటంటే ప్రజలు ఆ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారా లేదా అన్నదే" నాయకత్వ ప్రతిభకు కొలమానం అన్నాడు. సమాజ మార్పును, అందుకు ప్రధాన కారణమైన ఉత్పత్తి శక్తుల పాత్రను సరిగా అంచనా వేయడంలో ఆయనకున్న వర్గ దృక్పథం ప్రధాన కారణం. అయితే తన అభిప్రాయాలను ఎప్పటికప్పుడు మార్చుకోవడానికి ఆయన వెనుకాడేవారు కాదు. యంత్రాలు చెడ్డవని 1909లో చెప్పిన గాంధీ, 'ప్రజలందరి ఉపయోగం కోసం శాస్త్రం కనిపెట్టే ప్రతి విషయాన్ని నేను ఆహ్వానిస్తాను' అని 1934లో ప్రకటించాడు. ప్రజల నుండి నేర్చుకోవడానికి ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చినందునే నిత్యమూ మార్పు చెందాడు. తనకు ఎదురయ్యే అన్ని సందేహాలకు, సమస్యలకు, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, విమర్శలకు ఆచరణతో బదులు ఇవ్వడానికి ఆయన ఎంచుకున్న మార్గం ప్రజా మార్గం. దేశమంతటా విస్తారంగా పర్యటించాడు. అనేక జాతులు, కులాలు, మతాలు, విభిన్న తరగతుల వారితో సుదీర్ఘ చర్చలు చేశాడు. వాస్తవ పరిస్థితులను గుర్తించాడు, ప్రజలు పాల్గొనే పోరాట రూపాలను రూపొందించాడు. ప్రజలు చెక్కిన శిల్పంగా తనను తాను మలచుకున్నాడు.



అక్టోబర్ 2 గాంధీ జయంతి

బాల్యం, సత్యాగ్రహ ప్రారంభం

మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో 1869 అక్టోబరు 2న కరంచంద్ గాంధీ, పుత్లీబాయి లకు నాలుగో సంతానంగా జన్మించాడు. బాల్యంలో శ్రవణుడు కథ, హరిశ్చంద నాటకం తన జీవితాన్ని బాగా ప్రభావితం చేశాయని గాంధీ అనేక సందర్భాల్లో చెప్పుకున్నాడు. చిన్న పిల్లల మనస్సు మీద సాహిత్య, సాంస్కృతిక రంగాలు ఎంతటి ప్రభావం కలిగిస్తాయో గాంధీ బాల్యం మనకు నేర్పుతుంది. బ్రిటన్‌లో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించాలనే ఆయన కోరికకు నాటి సాంప్రదాయాలు, ఆచారాలు అనేక ఆటంకాలు కలిగించాయి. చివరకు కుల బహిష్కరణకు కారణమయ్యాయి. తన తల్లి, అన్న, మిత్రుల సహకారంతో వీటిని అధిగమించి లండన్‌కు వెళ్ళాడు. 1891లో లా పట్టా పొంది, దాదా అబ్దుల్లా అండ్ కో అనే కంపెనీ కోర్టు కేసు కోసం దక్షిణాఫ్రికా వెళ్ళాల్సి వచ్చింది. అది గాంధీ జీవితాన్ని మార్చివేసింది. తాను అప్పటి వరకు ఊహిస్తున్న సమాజం వేరు, దక్షిణాఫ్రికాలో వలస వెళ్ళిన భారతీయుల కష్టాలు, జాతివివక్ష, హీనస్థితి వేరు. అందరితో కలిసి నివసించడానికి, అందరు తిరగాడే రోడ్డుపై నడవడానికి భారతీయులకు అక్కడ వీలులేదు. భారతీయ ప్రజలు ఎదుర్కొంటున్న ఈ దారుణాలు గాంధీని తీవ్రంగా కలచివేశాయి. 1893-94లో జాత్యహంకారానికి వ్యతిరేకంగా భిన్నమైన పోరాట రూపాన్ని ఎన్నుకున్నారు. అదే సత్యాగ్రహం, అహింస.

ప్రజల చైతన్య స్థాయి, అక్కడి వాస్తవ పరిస్థితుల ఆధారంగా ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు గాంధీ రాసుకున్నాడు. పది సంవత్సరాల పాటు అక్కడ నిర్వహించిన ఉద్యమాల్లో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, పార్శీలు, గుజరాతీలు, దక్షిణ భారతీయులు, పై వర్గానికి చెందిన వర్తకులు, గని కార్మికులు ఇలా అందరూ పాల్గొనే రూపాలను ఆచరించాడు. ప్రజల ఐక్యతా బలాన్ని గాంధీ గుర్తించాడు. ఆచరణకు ఎంత ప్రాధాన్యత ఇచ్చాడో అధ్యయనానికీ అంతే ప్రాధాన్యత ఇచ్చాడు. అబ్దుల్లా సేర్ ఇంగ్లీషులోకి అనువదించిన 'ఖురాన్'ను, క్రైస్తవ మతానికి చెందిన 'ది పర్ఫెక్ట్ వే' అనే గ్రంథాన్ని ఎంతో శ్రద్ధతో చదివాడు. "రష్యాకు చెందిన లియో టాల్‌స్టాయ్ రచించిన "ది కింగ్‌డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ విదిన్ యు' అనే గ్రంథం నన్ను ముగ్ధుణ్ని చేసింది. ఆ గ్రంథం నా మనస్సులో అంకితమై పోయింది...నా క్రైస్తవ మిత్రుల సాంగత్యం వల్ల నాకు కలిగిన ధర్మ జిజ్ఞాస అధికం. అందుకే నేను వారికి రుణపడ్డాను" అని తన ఆత్మకథలో గాంధీ పేర్కొన్నాడు.

ప్రజా మార్గంలో...

గాంధీ భారత దేశానికి తిరిగి రాకముందు జాతీయ కాంగ్రెసు చేపట్టిన ఆందోళనల్లో సాధారణ ప్రజల పాత్ర పరిమితంగా వుండేది. కారణం వారు లేవనెత్తిన అంశాలు అత్యధికంగా వున్న రైతాంగాన్ని, ఆధునికంగా అభివృద్ధి అవుతున్న కార్మిక వర్గాన్ని పెద్దగా ఆకర్షించలేదు. బొంబాయి, కలకత్తా లాంటి నగరాల్లో తిలక్ లాంటి వారు చేపట్టిన ఉద్యమాల్లో కార్మికులు పాల్గొన్నా అవి సంఘీభావ కార్యక్రమాలుగా వున్నాయి. కానీ గాంధీ మొదట చేపట్టిందే రైతు, కార్మిక వర్గాల సమస్యలు. చంపారన్ జిల్లాలో రైతుల సాగు భూమిలో 15 శాతం భూమిలో తప్పనిసరిగా నీలిమందు పండించాలని, తాము నిర్ణయించిన ధరలకే ఆ పంట అమ్మాలని బ్రిటీష్ కంపెనీ అధికారులు రైతులను బలవంతం చేసేవారు. రైతులు కొద్దిమంది గాంధీ దగ్గరకు వచ్చి ఈ విషయాన్ని చెప్పి తమను కాపాడమని కోరారు. ఆయన వెంటనే ఉద్యమానికి పిలుపు ఇవ్వలేదు. అక్కడి పరిస్థితులు అధ్యయనం చేయడానికి బాబూ రాజేంద్ర ప్రసాద్, మజర్-ఉల్-హక్, కృపలానీ, మహదేవ్ దేశాయ్‌లతో కలిసి వెళ్ళారు. పరిస్థితిపై అంచనాకు వచ్చి 1917లో సత్యాగ్రహానికి పిలుపునిచ్చారు. మొదట్లో బెదిరింపులకు దిగిన బ్రిటీష్ అధికారులు చివరకు ప్రజల డిమాండ్లకు తలొగ్గారు. రైతుల పక్షాన గాంధీ భారతదేశంలో మొదటి విజయం సాధించాడు. తమ పక్షాన నిలిచిన గాంధీజీని మహాత్ముడిగా రైతులు పిలిచారు. ఆ తర్వాత అహ్మదాబాద్ మిల్లు కార్మికుల వేతనాల సమస్యపై నాలుగురోజులు నిరాహారదీక్ష చేసి 35 శాతం వేతనం పెరిగేటట్లు చేశాడు. అయితే ఈ సందర్భంగా గాంధీ చెప్పిన ధర్మకర్తృత్వ సిద్ధాంతం, కార్మికుల-యజమానుల సంబంధం పట్ల ఆయన నిర్ధారణలు కార్మిక వర్గాన్ని ఆకర్షించలేదు. దీనికి వ్యక్తిగతంగా గాంధీని నిందించడంకంటే ఆయన వర్గ స్పృహకే ఈ పరిమితులు వున్నాయని గుర్తించడం సరైంది.

ప్రజల నుండి నేర్చుకోవడానికి ఆయన అత్యంత ప్రాధాన్యత ఇచ్చినందునే నిత్యమూ మార్పు చెందాడు. తనకు ఎదురయ్యే అన్ని సందేహాలకు, సమస్యలకు, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి, విమర్శలకు ఆచరణతో బదులు ఇవ్వడానికి ఆయన ఎంచుకున్న మార్గం ప్రజా మార్గం. దేశమంతటా విస్తారంగా పర్యటించాడు. అనేక జాతులు, కులాలు, మతాలు, విభిన్న తరగతుల వారితో సుదీర్ఘ చర్చలు చేశాడు. వాస్తవ పరిస్థితులను గుర్తించాడు, ప్రజలు పాల్గొనే పోరాట రూపాలను రూపొందించాడు. ప్రజలు చెక్కిన శిల్పంగా తనను తాను మలచుకున్నాడు.

గుజరాత్ లోని ఖేడా జిల్లాలో 1918లో వరదలు వచ్చి పంట దిగుబడి నాలుగో వంతుకు పడిపోయినా బ్రిటిష్ ప్రభుత్వం పన్ను తగ్గించకపోగా, బలవంతాన వసూళ్ళకు పూనుకుంది. శిస్తులు చెల్లించొద్దని రైతులకు గాంధీజీ పిలుపునిచ్చారు. 5 నెలల తర్వాత ప్రభుత్వం దిగొచ్చి రెండు సంవత్సరాలు శిస్తు మాఫీ చేసింది. ఈ అనుభవమే ఆ తర్వాత గాంధీని జాతీయ నాయకుడిగా గుర్తింపు తెచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమానికి కారణమయ్యింది. ప్రజల నుండి నేర్చుకోవడానికి గాంధీ ఎంత ప్రాధాన్యత ఇచ్చాడో ఈ సంఘటన తెలుపుతుంది. 1919 ఏప్రిల్ 13న జలియన్‌వాలా బాగ్‌లో బ్రిటిష్ సైనికులు అమానుషంగా కాల్పులు జరిపి దాదాపు 1000 మందిని బలితీసుకున్నారు. దీన్ని తీవ్రంగా నిరసిస్తూ గాంధీజీ సహాయ నిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు. ఇందులో ప్రజలు ప్రత్యక్షంగా ఎక్కడికక్కడ, ఎవరికి వారు పాల్గొనగలిగే విదేశీ వస్తువుల బహిష్కరణ, విద్యా సంస్థలను, న్యాయస్థానాలను బహిష్కరించడం, రాట్నం ద్వారా నూలు వడకడం లాంటి వాటికి ప్రాధాన్యత ఇచ్చాడు. దీనివల్ల గతంలో ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ పిలుపులో భాగస్వాములయ్యారు. సరిగ్గా ఈ సమయంలోనే 1920లో భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 1921లో అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయ కాంగ్రెసు సమావేశంలో 'సంపూర్ణ స్వాతంత్ర్యా'నికి పిలుపునిచ్చి, ప్రజాప్రణాళిక ప్రకటించింది. పంజాబ్‌లోని చౌరీ చౌరా పోలీస్ స్టేషన్‌పై ప్రజలు దాడి చేయడానికి నిరసనగా గాంధీ సహాయ నిరాకరణోద్యమాన్ని నిలిపివేశాడు. ఇది దేశ ప్రజల్లో ముఖ్యంగా యువతలో తీవ్ర ఆగ్రహానికి, నిర్లిప్తతకు దారి తీసింది. ఈ పరిస్థితిని ఒకవైపు బ్రిటీష్ సామ్రాజ్యవాదం, మరోవైపు దేశంలోని మతతత్వ శక్తులు వినియోగించుకున్నాయి.

ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాలకు మరో ప్రజా ఉద్యమం ఉప్పు సత్యగ్రహానికి పిలుపునిచ్చాడు. 'భారతీయులు ఉప్పు సాగు చేయరాదు, అమ్మరాదు' అని బ్రిటీష్ ప్రభుత్వం చేసిన చట్టాన్ని ధిక్కరిస్తూ గాంధీజీ 1930 మార్చి 12 నుంచి ఏప్రిల్ 6 వరకు అహ్మదాబాద్ నుంచి దండి వరకు 388 కి.మీ. పాదయాత్ర చేపట్టారు. ప్రజల నుంచి ఊహించని స్పందన వచ్చింది. ఈ ఉద్యమంలో 80 వేల మంది భారతీయులు జైలుకు వెళ్ళారు. ఆ తర్వాత 1942 ఆగస్టు 8న 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని ప్రారంభించిన గాంధీజీ తాను మూడు దశాబ్దాలుగా అనుసరిస్తూ వచ్చిన అహింసా సిద్ధాంతానికి భిన్నంగా 'డూ ఆర్ డై' (విజయమో, వీర స్వర్గమో) నినాదం ఇచ్చాడు. నాడు దేశంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న రైతాంగ, కార్మిక పోరాటాల నేపథ్యంలో ప్రజల చైతన్య స్థాయికి తగ్గట్టుగా ఈ పిలుపు ఇచ్చాడని గమనించాలి. 'తాము సాగు చేసుకుంటున్న భూములు రైతులవే' అని 1937లో ప్రకటించాడు. ఆయన కేవలం రాజకీయ పోరాటాలకే పరిమితం కాలేదు. సామాజిక సమస్యలపై అనేక ఉద్యమాలు చేపట్టారు. ఖిలాఫత్ ఉద్యమం సందర్భంగా హిందూ-ముస్లిం ఐక్యత కోసం, కుల వివక్షకు వ్యతిరేకంగా, మహిళా సాధికారత కోసం, బాల్య వివాహాలకు నిరసనగా, వితంతువుల సమస్యలపై ఆందోళనలు చేపట్టాడు. నీతి అనేది రాజకీయాల్లో అంతర్భాగంగా వుండాలని గట్టిగా భావించాడు. మతతత్వ ప్రమాదాన్ని గుర్తించిన గాంధీ 1942లో 'మతం అనేది వ్యక్తిగత విషయం. రాజకీయాల్లో దానికి స్థానం లేదు' అని ప్రకటించాడు.

1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సాధించిన ఆనందం కంటే భారత్-పాకిస్థాన్ విభజన తద్వారా జరిగిన మత ఘర్షణలు గాంధీజీని తీవ్రంగా కలచివేశాయి. మతోన్మాదం జడలు విప్పి అమానుషంగా ప్రవర్తిస్తూ రక్తం ఏరులై పారిస్తున్న ప్రాంతాలైన నౌఖాలీ, బీహార్, కలకత్తా, ఢిల్లీ మురికివాడల్లో చెప్పులు లేకండా 77 సంవత్సరాల వయసులో మత సామరస్యం కోసం గాంధీ సాహసోపేతమైన పర్యటనలు చేశాడు. నిరాహార దీక్షలు చేపట్టాడు. సామ్రాజ్యవాదాన్ని ఓడించడంలో కీలక పాత్ర పోషించిన మహాత్ముడు, హిందూ మతోన్మాది గాడ్సే తుపాకి తూటాలకు బలయ్యాడు. మతోన్మాదాన్ని బలపరిచే శక్తులు నేడు రాజ్యాధికారంలో వున్నాయి. ఈ పరిస్థితులను ప్రజల ద్వారానే ఎదుర్కోవాలి. అందుకు ప్రజాపంథానే సరైన మార్గం.

/ వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు /

గోదావరి తగ్గుముఖం

- అమల్లో మొదటి ప్రమాద హెచ్చరిక
- లంక గ్రామాలకు చేరిన వరద

ప్రకాశం బ్యారేజ్ నుంచి దిగువకు ప్రవహిస్తున్న నీరు

ప్రజాశక్తి - యంత్రాంగం

గోదావరి వరద క్రమేపీ తగ్గుముఖం పట్టింది. భద్రాచలంలో వద్ద మంగళవారం 50 అడుగులకు చేరిన ప్రవాహం క్రమేపీ తగ్గుతూ 47 అడుగులకు చేరుకుంది. దీంతో రెండో ప్రమాద హెచ్చరికను విరమించుకున్నారు. ప్రస్తుతం మొదటి ప్రమాద హెచ్చరికను అధికారులు అమలు చేస్తున్నారు. ధవళేశ్వరం వద్ద బుధవారం సాయంత్రం మూడు గంటలకు 13.60 అడుగుల నీటిమట్టం నమోదైంది. 13.75 అడుగుల నీటిమట్టం చేరితే అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది. కాటన్ బ్యారేజ్ 175 గేట్ల ద్వారా 12.59 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. దీంతో లంక గ్రామాల్లోని ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. విలీన మండలాలు అయిన కుక్కునూరు మండలంలో గుండేటి, పాలవాగు కాజ్‌వేలు ముంపులోనే ఉండటంతో 15 గ్రామాలకు రాకపోకలు నిలిచే ఉన్నాయి. వరద తగ్గటంతో సీతారామనగరం-వేలేరు మధ్య రాకపోకలు ప్రారంభమయ్యాయి. వేలేరుపాడు మండలంలో కట్కూరు, కొయిదా, రేపాకగొమ్ము, రుద్రంకోట, నార్లవరం, చిగురుమామిడి తదితర సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

పోలవరానికి 11 లక్షల క్యూసెక్కులు

పోలవరం ప్రాజెక్టులకి ఆదివారం వస్తున్న 11,06,947 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ స్పిల్‌వే ఎగువన 33.150 మీటర్లు, స్పిల్‌వే దిగువన 24.650 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్ ఎగువన 33.990 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్ దిగువన 24.050 మీటర్లు, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య 16.100 మీటర్ల నీటిమట్టం నమోదైనట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం 12.70 మీటర్లు నమోదైనట్లు సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

ఉధృతంగా వశిష్ఠ గోదావరి

పశ్చిమగోదావరి జిల్లాలో వశిష్ఠ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. బుధవారం సాయంత్రం నాటికి కోడేరు వద్ద వరద ఉధృతి మరింత పెరిగింది. ఆచంట, యలమంచిలి మండలాల్లోని లంకలను వరద చుట్టుముట్టింది. ఆచంట మండలంలో కోడేరు, పెదమల్లం, కరుగోరుమిల్లి, భీమలాపురం పుష్కరఘాట్లు నీట మునిగాయి. వరద మరో మూడు అడుగుల మేర పెరిగితే లంక గ్రామాల్లోకి నీరు ప్రవేశించే ప్రమాదం ఉంది. యలమంచిలి మండలంలో లంక గ్రామాలైన కనకాయలంక, పెదలంక, బాడవ, యలమంచిలి లంక, లక్ష్మీపాలెం గంగపాలెం, అబ్బిరాజుపాలెం, దొడ్డిపట్ల, బూరుగుపల్లి, కంపుస్తంభం పాలెం తదితర గ్రామాల్లోని కొబ్బరి తోటలు, పల్లపు ప్రాంతాల్లో ఉన్న ఇళ్ల వద్దకు వరద నీరు భారీగా చేరింది. కనకాయలంక గ్రామస్తులు పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు.

ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద

ప్రకాశం బ్యారేజీకి వరద ప్రవాహం కొనసాగుతుంది. శ్రీశైలం నుంచి 5.38 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండగా నాగార్జున సాగర్‌కు 5.18 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. సాగర్ నుంచి 4.38 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పులిచింతల జలాశయంనుండి నీటి ప్రవాహం తగ్గినా ఖమ్మం, కృష్ణా జిల్లాల నుంచి వచ్చే ప్రవాహంతో కలిపి ప్రకాశం బ్యారేజీకి 6.27 లక్షల క్యూసెక్కులు వస్తుండగా బ్యారేజ్ 69 గేట్లను ఎత్తి దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు కొనసాగిస్తున్నారు.

మడ్డువలసకు భారీ వరద
10513 క్యూసెక్కులు విడుదల

విజయనగరం జిల్లా వంగర మండలంలోని గొర్లె శ్రీరాములునాయుడు మడ్డువలస ప్రాజెక్టుకు ఎగువను కురుస్తున్న వర్షాల కారణంగా సువర్ణముఖి, వేగావతి నదుల నుంచి పదివేల క్యూ సెక్కుల వరద నీరు బుధవారం వచ్చి చేరింది. దీంతో ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తి 10, 513 క్యూ సెక్కుల నీటిని నాగావళి నదిలోకి విడిచి పెట్టినట్లు ప్రాజెక్ట్ ఎఇ కె.నితిన్ కుమార్ తెలిపారు. కుడి, ఎడమ కాలువల ద్వారా మరో 360 క్యూ సెక్కుల నీటిని ఆయకట్టుకు విడిచి పెడుతున్నామన్నారు. ప్రాజెక్ట్ లెవెల్ నీటిమట్టం 65 మీటర్లు కాగా, ప్రస్తుతం 64.28 మీటర్లు లెవెల్ నీటిమట్టం ఉందని వెల్లడించారు.

ఆదిత్యునికి కిరణ స్పర్శ

ప్రజాశక్తి - శ్రీకాకుళం సిటీ

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో ఆదిత్యుని మూలవిరాట్టును సూర్యకిరణాలు బుధవారం తాకాయి. ఆరు నిమిషాల పైబడి పాదాల నుంచి శిరస్సు వరకు భానుని కిరణాలు స్పృశించాయి. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించేందుకు యాత్రికులు ఆలయానికి పెద్దసంఖ్యలో చేరుకున్నారు. వేకువజామున నాలుగు గంటల నుంచే క్యూలైన్లలో బారులు తీరారు. ఆకాశంలో మబ్బులు లేకపోవడంతో ఉదయం 6.10 గంటల సమయంలో బంగారు రంగులో లేలేత కిరణాలు స్వామి మూలవిరాట్టుపై ప్రకాశించడాన్ని తిలకించారు. ఆలయ గోపురం నుంచి గర్భగుడిలోని స్వామివారి మూలవిరాట్టుకు మధ్య 350 అడుగుల దూరం ఉంటుంది. ఆలయ ప్రాకారాలు, మండపం, ధ్వజస్తంభాన్ని దాటుకొని సూర్య కిరణాలు స్వామి వారి విగ్రహాన్ని తాకడం విశేషం. ఏటా దక్షిణాయనం, ఉత్తరాయణం మార్పుల్లో భాగంగా అక్టోబరు 1, 2 మార్చి 9, 10 తేదీల్లో ఆదిత్యున్ని సూర్యకిరణాలు స్పర్శిస్తుంటాయి.

పిడుగుపాటుకు విద్యార్థిని మృతి

ప్రజాశక్తి - అనంతగిరి

ఉరుములతో కూడిన భారీ వర్షం పిడుగుపాటుకు సెల్ ఫోన్ మాట్లాడుతూ విద్యార్థిని మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్దబిడ్డ పంచాయతీ పరిధి చెరకుమడతలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బడ్నాయిన. కీర్తి (16) మంగళవారం సాయంత్రం ఇంటిలో సెల్ ఫోన్ మాట్లాడుతుంది. ఒక్కసారిగా గ్రామానికి సమీపం అటవీ ప్రాంతంలో పిడుగు పడటంతో ఇంటిలోనే కుప్పకూలి మృతి చెందారు. 108 అంబులెన్స్ సిబ్బంది పరీక్షలు నిర్వహించిన అనంతరం మృతి చెందినట్లు తెలిపారు.

విశాఖపట్నం-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ

దసరా సందర్భంగా ప్రయాణికుల అదనపు రద్దీని తగ్గించడానికి, తూర్పు కోస్ట్ రైల్వే విశాఖపట్నం నుండి చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లను నడపాలని నిర్ణయించింది. ఈ క్రమంలో రైలు నెంబర్ 08589 విశాఖపట్నం - చర్లపల్లి స్పెషల్ రైలు ఈ నెల 3వ తేదీ రాత్రి 7.30 గంటలకు విశాఖపట్నం నుండి బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 10.00 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రైలు నెంబర్ 08590 చర్లపల్లి-విశాఖపట్నం ప్రత్యేక రైలు ఈ నెల 4వ తేదీ రాత్రి 20.00 గంటలకు చర్లపల్లి నుండి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 11.45 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, ఎలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, అనపర్తి, రాజమండ్రి, నిడదవోలు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి పాగిలాల, నడికుడిపల్లి మీదుగా ప్రయాణిస్తుంది.రైల్వేప్రయాణికులు ప్రత్యేక రైలు సేవలను వినియోగించుకోవాలని రైల్వే శాఖ అధికారులు కోరారు.

చిన్నారి ప్రతిభకు ప్రపంచ రికార్డు

ప్రజాశక్తి - సీతానగరం

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలానికి చెందిన నాలుగేళ్ల చిన్నారి ఊర అభిజయ్ అసాధారణ జ్ఞాపకశక్తితో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. కేవలం 3 నిమిషాల 10 సెకన్లలో 197 దేశాల జెండాలను గుర్తించి రికార్డు సృష్టించాడు. ఈ అరుదైన ప్రతిభకు గాను అతనికి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు లభించాయి. సెప్టెంబర్ 27న చెన్నైలో జరిగిన కార్యక్రమంలో చిన్నారి అభిజయ్‌కు కలామ్స్ వరల్డ్ రికార్డు లభించింది. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ కూడా అచీవర్ అవార్డును అందించి సత్కరించింది. గ్రామస్తులు ఆనందంతో అభినందించారు.

సింహాద్రి అప్పన్న సన్నిధిలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి- వేపగుంట : సింహాద్రి అప్పన్నను కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి. శ్రీసుధ తమ కుటుంబ సభ్యులతో బుధవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ పర్యవేక్షణాధికారి బి.సత్యశ్రీనివాస్ పర్యవేక్షణలో ఆలయఅర్చకులు వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. కప్ప స్తంభం ఆలింగనం, బేడామండల ప్రదక్షిణ, అంతరాలయ దర్శనం చేశారు. అనంతరం ఆలయ ఇఒ కె. తిరుమలేశ్వరరావు స్వామి శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదాలను అందజేశారు.

'గీతం'లో న్యూరో మాడ్యులేషన్ సెంటర్

ప్రజాశక్తి-మధురవాడ: మానసిక సమస్యలకు మందులను ఉపయోగించకుండా చికిత్సను అందించేలా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) సైకియాట్రిక్ విభాగంలో బుధవారం న్యూరోమాడ్యులేషన్ సెంటర్‌ను జిమ్సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిమ్సర్ సైకియాట్రి విభాగం ఆధ్వర్యంలో రోగులకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడానికి న్యూరోమాడ్యులేషన్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. నేటి తరం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యగా మానసిక ఆరోగ్యం ఉందని, వాటిని నివారించవలసిన బాధ్యత డాక్టర్లదేనన్నారు. మానసిక సమస్యలకు, మత్తు పదార్థాలు అలవాటును తప్పించడానికి మెజర్ డిప్రెసివ్ డిజార్డర్(ఎండిడి), ఒబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఒసిడి) వంటి సమస్యలకు ఈ న్యూరో మాడ్యులేషన్ సెంటర్ ద్వారా మానసిక రుగ్మతలు నిర్ధారణ, కౌన్సిలింగ్, ఆధునిక చికిత్సలు ద్వారా రోగులకు మంచి ఆరోగ్యం అందించ వచ్చన్నారు.

తాగునీటి సరఫరాలో జాప్యమెందుకు?

- ఉద్దానం, మెగా ప్రాజెక్టుల పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం

ప్రజాశక్తి - కవిటి

ప్రతి గ్రామానికీ తాగునీటి సరఫరా చేసేలా ఆయా మండలాల్లో ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ విప్ బెందాళం అశోక్‌తో కలిసి అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా విప్ అశోక్ మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా నిరాటంకంగా సాగిన ఉద్దానం మంచినీటి సరఫరా పథకం మెగా ప్రాజెక్టు రాకతో అస్తవ్యస్తమైందన్నారు. దశాబ్దాలుగా అందులో పనిచేసిన సిబ్బందిని ఒక్క వాట్సాప్ మెసేజ్‌తో తొలగించడాన్ని తప్పుపట్టారు. దీనిపై ఉద్దానం ఇఇ శంకర్‌బాబు, డిఇ మురళీ మోహన్ కలెక్టర్‌కు నివేదిస్తూ 380 గ్రామాల్లో 374 గ్రామాలకు నీరందుతోందని, 35 గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా నీటి సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇకపై ఉద్దానం ప్రాజెక్టు అనకుండా ఆర్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలోనే పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రూ.55 కోట్ల ఉపాధి హామీ నిధులు మంజూరైనా పనుల్లో జాప్యమవుతోందని విప్ అశోక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తీర ప్రాంత రహదారుల నిర్మాణంలో అటవీ శాఖతో అవాంతరాలు ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ దీనిపై చొరవ చూపి సమస్య పరిష్కరించాలని కోరారు. పనులు జరిగేందుకు అవసరమైతే బయటి కాంట్రాక్టర్లను తీసుకురావాలని విప్ సూచించారు. సోంపేటలో డ్రైనేజీలు పూడుకుపోవడంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కవిటి, ఇచ్ఛాపురం పరిస్థితి అలాగే ఉందని స్పష్టం చేశారు. ఇకపై పారిశుధ్య నిర్వహణపై పూర్తి దృష్టిసారించాలని అధికారులను ఆదేశించారు. కవిటి పిఆర్ ఎఇ ప్రవీణ్ కుమార్ సమీక్షకు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేయగా, కలెక్టర్ ఆయనపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండపల్లి పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై విప్ అశోక్ తీవ్రంగా స్పందించగా, కలెక్టర్ ఇకపై పంచాయతీకి సంబంధించిన ప్రతి నిర్మాణం డిపిఒ పరిశీలించిన తర్వాతే అమలులోకి రావాలని స్పష్టం చేశారు. సమీక్షలో డ్వామా పీడీ సుధాకర్, ఆర్‌డిఒ వెంకటేష్, కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన

ఆర్.పి.నం.14/ఎ.టి.ఓ/2025-26, నిట్ నం.56 నుండి 57, తేది : 25.09.2025
కార్యపాలక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, బాపట్ల పరిధిలోని వివిధ నియోజక వర్గములలో వివిధ అభివృద్ధి పనులకు **అంచనా విలువ :** రూ.55.00 లక్షలకు వివిధ నిధుల ద్వారా మంజూరు చేయబడినవి. టెండర్లు ది.03.10.2025 నుండి https://www.tender.apeprocurement.gov.in ద్వారా చూడగలరు. ఫోన్ : 8985299375.
సం/- కార్యపాలక ఇంజనీరు,
పి.ఆర్.ఐ/ పి.ఐ.యు డివిజన్, బాపట్ల.
DIPRNo: 17669/CL/ADVT/1/1/2021-22

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీ మల్లెల గోపాల రత్తయ్య, తండ్రి : వెంకటేశ్వరరావు, #1-184, గౌడ బజార్, రామాలయం ఎదురుగా, తోలుకోడు గ్రామం, మైలవరం, విజయవాడ-521230.
2. శ్రీమతి ఆళ్ల రోజా రమణి, భర్త : మల్లెల గోపాల రత్తయ్య, డి నెం.61-2-121, R L నగర్, కాలువ కట్ట, రామలింగేశ్వర నగర్, విజయవాడ-520013.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ మల్లెల గోపాల రత్తయ్య మరియు శ్రీమతి ఆళ్ల రోజా రమణి, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **అకౌంట్ నెం.1620619000180 క్రింద రూ.21,33,751.91 (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఏడు వందల యాభై ఒక్క రూపాయల తొంభై ఒక్క పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 11.02.2020 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 14.09.2020** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనత నోటీసు రెండు వార్తాపత్రికలలో తేది.**18.09.2020** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **29.09.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.37,40,733.06 (అక్షరాల ముప్పై ఏడు లక్షల నలభై వేల ఏడు వందల ముప్పై మూడు రూపాయలు మరియు ఆరు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్ట్రార్ పరిధి, పటమట సబ్ రిజిస్ట్రార్, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, యనమలకుదురు గ్రామం, యస్.నెం. 4/2 లో 401.24 చ॥గ॥ల లేదా 335.47 చ॥మీ॥ల రెసిడెన్షియల్ స్థలం. **హద్దులు డీడ్ ప్రకారం.**

షెడ్యూల్ బి: అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 26 చ॥గ॥లు లేదా 21.739 చ॥మీ॥ల ఉమ్మడి వాటాతో గోపి కృష్ణ కన్‌స్ట్రక్షన్స్ అపార్ట్‌మెంట్‌లో రెండవ అంతస్తులోని **ఫ్లాట్ నెం. యస్‌ఎఫ్ 301**, డాక్యుమెంట్ నెం.2330/2017 ప్రకారం. **హద్దులు డీడ్ ప్రకారం.**

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ మల్లెల గోపాల రత్తయ్య & శ్రీమతి ఆళ్ల రోజా రమణి

తేది: 29.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీమతి శాంతి గొట్టిముక్కల, భర్త : శ్రీనివాసరావు, హెచ్ నెం.24-63, రామాలయం వీధి, ఇబ్రహీంపట్నం, విజయవాడ-521456.
2. శ్రీమతి నవ్య ఘంటా, తండ్రి : జి. శివ రామ కృష్ణ, హెచ్ నెం.32-35-42, జమీందర్ స్ట్రీట్, విజయవాడ-520004.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీమతి శాంతి గొట్టిముక్కల మరియు శ్రీమతి నవ్య ఘంటా, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ.53,25,648.75 (అక్షరాల యాభై మూడు లక్షల ఇరవై ఐదు వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 08.08.2023 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 01.12.2023** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతికంగా **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు లాంఛనాత్మక/భౌతికంగా స్వాధీనత నోటీసు **ప్రజాశక్తి** (తెలుగు) & **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. **06.12.2023** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **29.09.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.69,38,532.95 (అక్షరాల అరవై తొమ్మిది లక్షల ముప్పై ఎనిమిది వేల ఐదు వందల ముప్పై రెండు రూపాయలు మరియు తొంభై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్ ఎ: గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నల్లపాడు గ్రామం, డి.నెం. 403/C, ఫ్లాట్ నెం.10A, 11,12,13,14, సమీప డి.నెం. 3-73/2 లో మొత్తం 1200 చ॥గ॥ల స్థలంలో 470 చ॥గ॥ల స్థలంలోని అభయ రెసిడెన్సీ అనే పేరు గల అపార్ట్‌మెంట్. డాక్యుమెంట్ నెం.2920/2020. **హద్దులు డీడ్ ప్రకారం.**

షెడ్యూల్ బి: ఐటమ్ నెం. 1: పై షెడ్యూల్ ఎ ఆస్తిలో అభయ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఫ్లాట్ నెం. 101 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 23.5 చ॥గ॥ల లేదా 19.64 చ॥మీ॥. **హద్దులు డీడ్ ప్రకారం.**

ఐటమ్ నెం.2: పై షెడ్యూల్ ఎ ఆస్తిలో అభయ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ లో ఫ్లాట్ నెం. 102 మరియు అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు ఉమ్మడి వాటా 23.5 చ॥గ॥ల లేదా 19.64 చ॥మీ॥. **హద్దులు డీడ్ ప్రకారం.**

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు : శ్రీమతి శాంతి గొట్టిముక్కల, భర్త : శ్రీనివాసరావు

తేది: 29.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) M/s. రాజ్య లక్ష్మి కాటన్ ట్రేడర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు ప్రొప్రయిటర్ : నరసింహ స్వామి పెరుమాళ్ల (మరణించినారు), #3/183, మెయిన్ రోడ్, పెసపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522410.
2) శ్రీమతి పెరుమాళ్ల రాజ్య లక్ష్మి, (లేటు శ్రీ పి నరసింహ స్వామి వారి చట్టపరమైన వారసురాలు), కోనాయపాలెం గ్రామం, చందర్లపాడు మండలం, కృష్ణా జిల్లా-521182.
3) శ్రీ పెరుమాళ్ల రాజ గోపాల్ రావు, తండ్రి : సుబ్బారావు, 21 వార్డు, భవనారుషి నగర్, సత్తెనపల్లి, గుంటూరు-522403.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత/సంస్థ **M/s రాజ్య లక్ష్మి కాటన్ ట్రేడర్స్ మరియు తనఖాదారు మరియు హామీదారు (పైన తెలుపబడిన పేర్లు)** వారిని బకాయి **అకౌంట్ నెం.4483261000022 క్రింద రూ.22,39,559.99/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల యాభై తొమ్మిది రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** అధీకృత అధికారి **చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 08.07.2022 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది.20.10.2022** న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **సాక్షి** (తెలుగు) & **ది హాన్స్ ఇండియా** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. 26.10.2022 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.**29.09.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 41,32,326.85 (అక్షరాల నలభై ఒక లక్ష ముప్పై రెండు వేల మూడు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు ఎనభై ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారి నుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు

గుంటూరు జిల్లా, నరసరావుపేట రెవెన్యూ డివిజన్, క్రోసూరు సబ్ డివిజన్, క్రోసూరు మండలం, పెసపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, డి నెం.34, అసెస్‌మెంట్ నెం.360, డి నెం. 3-183 నందు విస్తీర్ణం ఎకరా 12-40 సెంట్లులోని 121 చ॥గ॥లు లేదా 101.64 చ॥మీ॥లులోని ఆర్‌సిసి రూఫ్ ఇల్లు. **హద్దులు : తూర్పు :** పంచాయితీ బజార్ - 60 లింకులు, **దక్షిణం :** బూతుకూరి పెద మల్లారెడ్డి గారి ఆస్తి - 41 లింకులు, **పడమర :** బూతుకూరి పెద మల్లారెడ్డి కుమారుని యొక్క ఆస్తి ఉమ్మడి గోడ - 59 లింకులు, **ఉత్తరం :** బజార్ - 43 లింకులు.

టైటిల్ హోల్డర్: శ్రీ పెరుమాళ్ల నరసింహా స్వామి (లేటు), తండ్రి : పి. రాజగోపాల రావు

తేది: 29.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
(1) శ్రీ మహ్మద్ మక్బుల్, తండ్రి: అక్బర్ మహ్మద్, డి.నెం.10-60/1, పెండ్యాల కాలనీ, పెండ్యాల గ్రామం, కంచికచర్ల మండలం, ఆంధ్రప్రదేశ్-521185.
(2) శ్రీ మహ్మద్ మక్బుల్, తండ్రి: అక్బర్ మహ్మద్, డోర్ నెం.6-154, ఈశ్వర్ టవర్స్, చోడవరం గ్రామం, ఆంధ్రప్రదేశ్-521139.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీ మహ్మద్ మక్బుల్, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 25,37,339.00 (అక్షరాల ఇరవై ఐదు లక్షల ముప్పై ఏడు వేల మూడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 20.08.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 15.11.2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసు **ప్రజాశక్తి** (తెలుగు) & **న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. **19.11.2024** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **29.09.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 29,22,519.05 (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల ఇరవై రెండు వేల ఐదు వందల పంతొమ్మిది రూపాయలు మరియు ఐదు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: కృష్ణా జిల్లా, విజయవాడ తూర్పు రిజిస్ట్రారు ఆఫీసు జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, కంకిపాడు మండలం, చోడవరం గ్రామం, ఆర్.ఎస్.నెం. 259/5 లో విస్తీర్ణం 1132.66 చ॥గ॥ లేదా 947.02 చ॥మీ॥ స్థలము. సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 650/2021 తేది. 01.02.2021. **హద్దులు డీడ్ ప్రకారం.**

షెడ్యూలు-బి : పైన తెలిపిన షెడ్యూలు-ఎ మొత్తం స్థలములోని **ఈశ్వర్ టవర్స్** అపార్ట్‌మెంటులో మొదటి అంతస్తులో **ఫ్లాట్ నెం.102**, ప్లింత్ ఏరియా 750 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 110 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 84 చ॥అ॥, అసెస్‌మెంట్ నెం. 927, డోర్ నెం.6-154. **హద్దులు డీడ్ ప్రకారం.**

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు : శ్రీ మహ్మద్ మక్బుల్, తండ్రి: అక్బర్ మహ్మద్

తేది: 29.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. శ్రీమతి జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: జె. ప్రసాద్, R/o డి.నెం. 2-40, హాస్పిటల్ వీధి, మణికొండ గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా-521260.
2. శ్రీమతి జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: జె. ప్రసాద్, డి.నెం. 74-24-35/A, ఆర్‌యస్ నెం: 225/4, ఫ్లాట్ నెం. 402, యాపిల్ గ్రాండ్, 3వ అంతస్తు, ధనేకులవారివీధి, అయ్యప్పనగర్, విజయవాడ - 520007.
3. శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, R/o డి.నెం. 2-40, హాస్పిటల్ వీధి, మణికొండ గ్రామం, ఉంగుటూరు మండలం, కృష్ణా జిల్లా-521260.
4. శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, డి.నెం. 74-24-35/A, ఆర్‌యస్ నెం: 225/4, ఫ్లాట్ నెం. 402, యాపిల్ గ్రాండ్, 3వ అంతస్తు, ధనేకులవారివీధి, అయ్యప్పనగర్, విజయవాడ - 520007.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ శ్రీమతి జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: ప్రసాద్ మరియు శ్రీ జొన్నలగడ్డ ప్రసాద్, తండ్రి: సత్యనారాయణ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **రూ. 80,62,923.00 (అక్షరాల ఎనభై లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 02.05.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 11.07.2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసు **ప్రజాశక్తి** (తెలుగు) **& ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది. **14.07.2024** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది. **29.09.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.94,54,161.09 (అక్షరాల తొంభై నాలుగు లక్షల యాభై నాలుగు వేల నూట అరవై ఒక్క రూపాయలు మరియు తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు వారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ: విజయవాడ పటమట ఎస్‌ఆర్‌ఒ, సేల్ డీడ్ నెం.7694/2023, తేదీ.03.06.2023. విజయవాడ, విఎమ్‌సి ఏరియా, పటమట, రెవిన్యూ వార్డు నెం.10, పాత అసెస్‌మెంట్ నెం. 1073152225, సమీప డి.నెం. 74-24-35/1A, ఆర్.ఎస్. నెం. 225/4 నందు 710.22 చ॥గ॥ స్థలంలో **అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 60 చ॥గ॥ వాటాతో "యాపిల్ గ్రాండ్"** ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, మూడవ అంతస్తులోని ప్లింత్ ఏరియా 1455 చ॥అ॥, ఉమ్మడి ఏరియా 350 చ॥అ॥, పార్కింగ్ ఏరియా 200 చ॥అ॥ గల ఫ్లాట్ నెం. 402. **హద్దులు డీడ్ ప్రకారం.**

షెడ్యూలు-బి: పైన తెలిపిన మొత్తం స్థలంలో నిర్మించిన **"యాపిల్ గ్రాండ్"** నందు మూడవ **అంతస్తులోని ప్లింత్ ఏరియా 1455 చ॥అ॥, ఉమ్మడి ఏరియాలు 350 చ॥అ॥ మరియు 200 చ॥అ॥ పార్కింగ్ ఏరియాతో ఫ్లాట్ నెం.402** అన్ని సౌకర్యాలతో. **హద్దులు డీడ్ ప్రకారం.**

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు : శ్రీమతి జొన్నలగడ్డ నాగలక్ష్మి, భర్త: జె. ప్రసాద్

తేది: 29.09.2025, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank (భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate
ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీసు, డి.నెం. 54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ-520008, ఫోన్: 8331011695, ఇ-మెయిల్: armvij@canarabank.com

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1. M/s శ్రీ సీతా మహాలక్ష్మి రైస్ ట్రేడర్స్, డోర్ నెం.5-35, కె యస్ టాకీస్ రోడ్డు, విజయవాడ రోడ్డు, బాపులపాడు గ్రామం, హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా - 521105.
2. శ్రీ. దుట్టా వెంకటేశ్వరరావు, తండ్రి: సీతారామయ్య, డోర్ నెం.5-35, కె యస్ టాకీస్ రోడ్డు, విజయవాడ రోడ్డు, బాపులపాడు గ్రామం, హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా - 521105.
3. శ్రీమతి దుట్టా శేష కిరణ్మయి, భర్త: డి. వెంకటేశ్వరరావు, డోర్ నెం.5-35, కె యస్ టాకీస్ రోడ్డు, విజయవాడ రోడ్డు, బాపులపాడు గ్రామం, హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా - 521105.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్స్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి నోటీసు.

కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును) సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్స్ (ఇక మీదట "రూల్స్"గా రిఫర్ చేయబడును) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s **శ్రీ సీతా మహాలక్ష్మి రైస్ ట్రేడర్స్**, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్ M/s **శ్రీ సీతా మహాలక్ష్మి రైస్ ట్రేడర్స్** కు సంబంధించిన బకాయి **రూ. 3,58,49,912.73 (అక్షరాల మూడు కోట్ల యాభై ఎనిమిది లక్షలు నలభై తొమ్మిది వేల తొమ్మిది వందల పన్నెండు రూపాయలు మరియు డబ్బై మూడు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ సెక్యూర్డ్ క్రెడిటార్ **చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద 29.01.2024 తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 10.04.2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/భౌతిక **స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును రెండు ప్రముఖ వార్తాపత్రికలు **ఈనాడు** (తెలుగు) మరియు **ఇండియన్ ఎక్స్‌ప్రెస్** (ఇంగ్లీష్) లలో **తేది. 11.04.2024** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలసిన బకాయి **తేది 29.09.2025 నాటికి రూ.1,16,13,049.84 (అక్షరాల ఒక కోటి పదహారు లక్షల పదమూడు వేల నలభై తొమ్మిది రూపాయలు మరియు ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ.

దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు

కృష్ణా జిల్లా, కానుమోలు సబ్-రిజిస్ట్రీ, బాపులపాడు గ్రామపంచాయితీ, బాపులపాడు గ్రామం, డి.నెం. 5-46 మరియు 5-47, ఆర్.ఎస్. నెం. 81/1B లో ఎ. 0-26 సెంట్లు, ఆర్.ఎస్. నెం. 81/2 లో ఎ. 0-78 సెంట్లు కలిపి మొత్తం ఎ. 1-04 సెంట్లు లేదా 5033.6 చ॥గ॥ స్థలం మరియు అందులోని సీతామహాలక్ష్మి రైస్ & గ్రౌండ్ నట్ ఆయిల్ మిల్లు అన్ని సౌకర్యాలతో. హద్దులు డీడ్ ప్రకారం. రోడ్డు ప్రభావిత ప్రాంతం 38.89 చ॥గ॥, స్థలం నికర విస్తీర్ణం 4994.71 చ॥గ॥ లేదా ఎ. 1.03 సెంట్లు.

తనఖాదారు/టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ. దుట్టా వెంకటేశ్వర రావు, తండ్రి: దుట్టా సీతారామయ్య.

తేది: 29.09.2025, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఇథియోపియాలో దారుణం

- చర్చి వద్ద పరంజా కూలి 36 మంది మృతి
- 200 మందికి పైగా గాయాలు

అడిస్ అబాబా : ఇథియోపియాలోని అంహారా ప్రాంతంలోని ఒక చర్చి వద్ద తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పరంజా కూలి 36 మంది మరణించారు. 200 మందికి పైగా గాయపడ్డారని ప్రభుత్వ మీడియా బుధవారం తెలిపింది. వార్షిక ఉత్సవాల్లో భాగంగా చర్చి వద్దకు ఉదయమే భక్తులు చేరుకున్న సమయంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. మృతుల సంఖ్య ఇప్పటివరకు 36గా వుందని, ఈ సంఖ్య పెరిగే అవకాశముందని జిల్లా పోలీసు అధికారి అహ్మద్ గెబెయేలు ప్రభుత్వ మీడియా ఫనాకు చెప్పారు. స్థానిక ఆస్పత్రుల్లో 200మందికి పైగా చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఇంకా కొంతమంది శిధిలాల కింద చిక్కుకున్నారని స్థానిక అధికారి ఒకరు ఇథియోపియా బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (ఇబిసి)కు తెలియజేశారు. తీవ్రంగా గాయపడిన కొంతమందిని రాజధానిలోని ఆస్పత్రికి తరలించారు. పెద్ద ఎత్తున కర్రలు, స్తంభాలతో గుట్టలా పడివున్న శిధిలాల చుట్టూ ప్రజలు గుమిగూడడం ఇబిసి షేర్ చేసిన దృశ్యాల్లో కనిపిస్తోంది.

గత నెలలో 9 శాతం పెరిగిన జిఎస్‌టి వసూళ్లు

న్యూఢిల్లీ : ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు పెరిగాయి. 9 శాతం పెరిగి రూ.1.89 లక్షల కోట్లకు చేరాయి. సెప్టెంబర్ 22న అమల్లోకి వచ్చిన రేటు హేతుబద్ధీకరణ రూపంలో జీఎస్టీ 2.0తో ఈ వసూళ్లు పెరిగాయని అధికారులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్ 22 నుంచి జిఎస్‌టి రేటు తగ్గింపుల కారణంగా ఈ నెలలో డిమాండ్ పెరిగిందని అధికారులు తెలిపారు. అయితే గతేడాది స్థూల జిఎస్‌టి వసూళ్లు రూ.1.73 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.

ఘనంగా దసరా సాంస్కృతికోత్సవాలు

- ఆకట్టుకున్న వీర వనితల ప్రభ మహోత్సవం
- ఉర్రూతలూగించిన ప్రదర్శనలు

విజయవాడ అజిత్‌సింగ్‌నగర్‌లో వీర వనితల ప్రభ మహోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ సింగ్‌నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో బుధవారం దసరా సాంస్కృతికోత్సవాల వీరవనితల ప్రభ మహోత్సవం పెద్దఎత్తున జరిగింది. దసరా సాంస్కృతిక ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహపూరిత వాతావరణంలో సాగింది. డాబాకొట్ల సెంటర్ నుంచి ఎంబి స్టేడియం వరకు చెడును దునుమాడి సమాజానికి సేవలందించిన తొమ్మిది మంది వీరవనితల ప్రభమహోత్సవం జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి, రాణిరుద్రమదేవి, సావిత్రీబాయిపూలే, మధర్ థెరిస్సా, హేమలత లవణం, దూబగుంట రోశమ్మ, కెప్టెన్ లక్ష్మీసెహెగల్, డాక్టర్ కొమ్మర్రాజు అచ్చమాంబ, వీరగున్నమ్మ వేషధారణలతో, చిత్ర పటాలతో వేలాది మంది బాలబాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ప్రదర్శన ప్రజలను ఆలోచింపచేసింది. నగరంలోని 15 విద్యాలయాల నుంచి దాండియా ప్రదర్శనలు, ఏడు జానపద, వెస్ట్రన్ నృత్యాల బృందాలు, ఏడు మహిళా కోలాటాల ప్రదర్శనలు, 18 డ్యాన్స్ స్కూళ్ల నుంచి శాస్త్రీయ నృత్యాలు యంబి స్టేడియంలో సాయంత్రం ప్రదర్శితమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, ఎపి ఎన్‌జిఒ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి ఆర్.కొండలరావు, ఎంబివికె కార్యదర్శి పిన్నమనేని మురళీ కృష్ణ, దసరా సాంస్కృతిక ఉత్సవాల కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.సంధ్యారాణి, ఎ పున్నారావు, కార్యక్రమాల నిర్వ హుకులు పి.ఐజాక్ న్యూటన్, గుండు నారాయణ రావు, ఎంబివికె బాధ్యులు టి క్రాంతి కిరణ్, యువి రామరాజు, కె.స్వరూపరాణి పాల్గొన్నారు.

గాజాలో దయనీయ పరిస్థితి

గాజా : ఇజ్రాయిల్ దాడులతో గాజా ప్రజలు అత్యంతదయనీయపరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిలువనీడ లేక తినడానికి తిండి దొరక్క మానవతా సహాయంపై ఆధారపడి బతుకీడ్చుతున్నారు. తమ పిల్లలకింత తిండిపెట్టాలని ఆరాటపడుతూ ఏదైనా ఉపాధి దొరుకుతుందేమోనని చూసే మహిళలకు మాత్రం దారుణ పరిస్థితులు ఎదురవుతున్నాయి. వారు లైంగిక దోపిడీకి గురవుతున్నారని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మీడియా కథనాలు ప్రకారం.. ఆహారం, డబ్బు, ఉపాధి పేరిట మహిళలను లొంగదీసు కుంటున్నారు. కల్లోలిత ప్రాంతాల్లో మహిళలు ఇలాంటి దుర్భరపరిస్థితులు ఎదుర్కోవడం కొత్తేంకాదని మానవతా సహాయం అందించే బృందాలు, మానవహక్కుల కార్యకర్తలు పేర్కొన్నారు. ఇలాంటి మానవతా సంక్షోభాలు ప్రజలను దుర్బలంగా మారుస్తాయని, వాటి పర్యవసానాల్లో లైంగిక హింస పెరగడం ఒకటని హ్యూమన్ రైట్స్ వాచ్ ప్రతినిధి హీథర్ బార్ ఆందోళన వ్యక్తంచేశారు. ఇక గాజా మహిళలు, బాలికల దయనీయ పరిస్థితిని వెల్లడించడానికి మాటలు కూడా రావడంలేదని విచారం వ్యక్తంచేశారు. సహాయం పొందేందుకు లైంగిక దోపిడీ గురైన మహిళలకు తాము చికిత్స అందించినట్లు పాలస్తీనాకు చెందిన సైకాలజిస్టులు వెల్లడించారు. వారిలో కొందరు గర్భం దాల్చారని చెప్పారు. ఇలాంటి ఘటనల గురించి తమకు తెలుసని ఐరాస సంస్థలలో కలిసి పనిచేస్తోన్న మానవ హక్కుల సంస్థలు అంగీకరించడం గమనార్హం.

గాజా ప్రణాళికను హమాస్ ఆమోదించాలి: పోప్ డిమాండ్

వాటికన్ సిటీ : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని, హమాస్ వద్ద గల బందీలను విడుదల చేయాలని చరిత్రలో తొలి అమెరికన్ పోప్ లియో కోరారు. గాజాలో మారణకాండను ఆపేందుకు అమెరికా చొరవతో సిద్ధమైన 20సూత్రాల ప్రణాళికతో ఈ దాడులు నిలిచిపోతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇదొక వాస్తవికతలతో కూడిన ప్రతిపాదనగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ఇందులో కొన్ని అంశాలు చాలా ఆసక్తికరంగా వున్నాయని, హమాస్ కూడా నిర్దిష్ట కాలపరిమితిలో దీన్ని ఆమోదిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గాజాకు మానవతా సాయాన్ని తీసుకెళుతున్న ఎయిడ్ ఫ్లోటిల్లాపై పోప్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

మాపై నిఘా దారుణం

- వాంగ్‌చుక్‌ను విడుదల చేయాలి
- రాష్ట్రపతికి ఆయన సతీమణి లేఖ

లేహ్: పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను అరెస్టు చేసి ఐదు రోజులైంది. ఈ విషయంపై ఆయన భార్య పర్యావరణ కార్యకర్త గీతాంజలి ఆంగ్మో వాంగ్‌చుక్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ రాశారు. హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నే టివ్స్, లడఖ్ (హెచ్ఐఎఎల్) వ్యవస్థాపకురాలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఆంగ్మో రాష్ట్రపతికి రాసిన లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వాంగ్‌చుక్‌ను "కారణం లేకుండా" నిర్బంధిం చారని, తన భర్తతో ఫోన్‌లో లేదా వ్యక్తిగతంగా మాట్లాడటానికి ఎందుకు అనుమతించలేదని ప్రశ్నించారు.

"నా భర్తను అక్రమంగా నిర్బంధించడమే కాకుండా, రాష్ట్రంతో పాటు దర్యాప్తు సంస్థలూ మమ్మల్ని వేధిస్తున్నాయి. తమపై నిఘా ఉంచిన విధానం చాలా దారుణం. ఈ చర్య భారత రాజ్యాంగ స్ఫూర్తి, నైతికతను ఉల్లంఘి స్తోంది. ఇందులో ప్రతి పౌరుడికీ చట్టపరమైన ప్రాతినిధ్యానికి ప్రాథమిక హక్కును హామీ ఇచ్చే ఆర్టికల్ 21, 22 ఉన్నాయి" అని ఆంగ్మో ప్రాతినిధ్య పత్రంలో పేర్కొన్నారు.

సెప్టెంబర్ 30న, ఇనిస్టిట్యూట్ సెక్యూరిటీ గార్డుకు ఎఫ్ఐఆర్ ఉన్న ఒక కమ్యూనికేషన్ అందిం దని, "లడఖ్ హిల్స్‌లోని ఫెలోషిప్ విద్యా ర్థులు, రెసిడెన్షియల్ సిబ్బంది,హెచ్ఎఐఎల్ ఇనిస్టిట్యూట్, ఫియాంగ్‌లో నివసిస్తున్న టీచర్స్ ట్రైనీల వివరా లు", వారి పేరు, తల్లిదండ్రులు, నివాసం, తాజా ఛాయాచిత్రాలతోపాటుసంస్థలో సంప్రదింపు నంబర్లు ఇవ్వాలంటూ కోరుతున్నారని ఆమె తెలిపారు.

వాంగ్‌చుక్‌పై "అణచివేసే వేట" జరుగుతోందని ఆంగ్మో ఆ లేఖలో పేర్కొన్నారు. "ఈ దేశ ప్రజలు సంఘీభావం, మద్దతుతో ముందుకు వస్తున్నారు. దేశానికి సేవ చేసిన నిష్కళంకమైన ట్రాక్ రికార్డ్ కలిగిన శాంతియుత నిరసనకారుడిపై ప్రభుత్వం తీసుకున్న చర్య చూసి 'షాక్' అయ్యారు" అని ఆమె లేఖలో వివరించారు.

భారత సైన్యానికి సమర్థవంతమైన ఆశ్రయాలను నిర్మించడంలో, లడఖ్ ప్రజల "జాతీయవాదం"లో తన భర్త సహకారాన్ని నొక్కి చెబుతూ.. ఆంగ్మో "లడఖ్ నేల పుత్రుడిపై ఇంత దారుణంగా ప్రవర్తించడం పాపం మాత్రమే కాదు, సంఘీభావం, శాంతియుత సహజీవనంతో బలమైన సరిహద్దులను నిర్మించడంలో వ్యూహాత్మక లోపముంది" అని అన్నారు.

తన భర్త "ఎల్లప్పుడూ భారతదేశం యొక్క సంఘీభావం, మన సరిహద్దులను బలోపేతం చేయడం , బలమైన ప్రజాస్వామ్య యంత్రాంగం ద్వారా - చట్టం 6వ షెడ్యూల్‌తో రాష్ట్ర హోదా / యుటి ద్వారా దాని పరిధీయ ప్రాంతాల ఏకీకరణ కోసం నిలబడతారు" అని ఆమె అన్నారు.

వాంగ్‌చుక్‌ను "బేషరతుగా విడుదల" చేయాలని అధ్యక్షుడిని కోరుతూ, "ఎవరికీ ఎప్పుడూ ముప్పు కలిగించని వ్యక్తి, బేషరతుగా ఆయన్ను విడిచిపెట్టండి" అని కోరారు. ప్రధానమంత్రి కార్యాలయం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ , లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయానికి కూడా రాష్ట్రపతికి పంపిన లేఖ కాపీలను ఆమె పంపారు.

వాంగ్‌చుక్‌ను కలవకుండా సిపిఎం నేతల అడ్డగింత

జైపూర్ : రాజస్తాన్‌లోని జోధ్‌పూర్ జైల్లో ఉన్న లడఖ్ ప్రజా ఉద్యమ నాయకుడు సోనం వాంగ్‌చుక్‌ను సిపిఎం నాయకులు కలుసుకోకుండా పోలీసులు అడ్డుకున్నారు. వాంగ్‌చుక్‌ను కలవడానికి జోధ్‌పూర్ జైలు వద్దకు సిపిఎం సీనియర్ నాయకులు, సికార్ ఎంపి అమ్రారామ్, రాజస్తాన్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ పరిక్, మాజీ ఎమ్మెల్యే పేమారామ్, నాయకులు కిషన్ మేఘవాల్ బుధవారం చేరుకున్నారు. అయితే పోలీసులు వీరిని మార్గ మధ్యలోనే అడ్డుకున్నారు. జైల్లో ఉన్న వాంగ్‌చుక్‌ను కలవడానికి ప్రయత్నించిన మొదటి రాజకీయ పార్టీ సిపిఎం. పోలీసుల చర్య కేవలం నాయకులను అడ్డుకోవడం మాత్రమే కాదని, ప్రజాస్వామ్య గొంతుకను అణిచివేసే ప్రయత్నమని సిపిఎం నాయకులు విమర్శించారు. అయినా తమ పోరాటం కొనసాగుతుందని, మౌనంగా ఉండమని స్పష్టం చేశారు.

'కరూర్' బాధితులకు ఎఐఎడబ్ల్యూయు పరామర్శ

- మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
- విజయ్, బిజెపి నాయకులపై విమర్శలు

చెన్నై : కరూర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన బాధితుల్ని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం (ఎఐఎడబ్ల్యూయు) నాయకులు బుధవారం పరామర్శించారు. ఎఐఎడబ్ల్యూయు ప్రధాన కార్యదర్శి బి వెంకట్ నాయకత్వంలో ప్రతినిధి బృందం బాధితుల్ని, బాధిత కుటుంబాలను పరామర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాల రోదనలు చూసి ప్రతినిధి బృందం సభ్యులు చలించి పోయారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ విషాద ఘటన పై నటుడు, టివికె వ్యవస్థాపకులు విజయ్ స్పందన సరిగా లేదని, ఈ ఘటనపై స్పందించటానికి 3, 4 రోజులు పట్టిదని అన్నారు. విజయ్ స్పందనలో ఆత్మ పరిశీలన కన్నా రాజకీయ దాడే ప్రధాన లక్ష్యంగా ఉందని అన్నారు. ఈ ఘటనపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వ స్పందన, బిజెపి నాయకులు తీరు మరింత అన్యాయంగా ఉందని విమర్శించారు. తమిళనాడుకే చెందిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పైసా సహాయం కూడా ప్రకటించకుండా మోడీకి సంఘటన గురించి వివరిస్తామని చెప్పడాన్ని ఖండించారు. ఘటన గురించి మోడీకి తెలియదా? సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏమి చేస్తుందని ప్రశ్నించారు. బాధితులకు రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాల్లోకి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఈ ఘటనపై ఏకసభ్య కమిషన్ రిపోర్ట్ నిష్పక్షపాతంగా వచ్చేటట్లు చూడాలని, ఇంకోసారి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బృందంలో అమృత లింగం, సంగర్, జ్యోతిబసు తదితరులు ఉన్నారు.

నవంబర్ 21 'కొదమసింహం' రీ రిలీజ్

చిరంజీవి కెరీర్‌లో 'కొదమసింహం' చాలా ప్రత్యేకమైన సినిమా. ఆయన నటించిన ఒకే ఒక కౌబాయ్ సినిమా ఇది. 1990, ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని సాధించిన ఈ సినిమాను రీ రిలీజ్ చేయటానికి చిత్ర నిర్మాతలు ప్రయత్నాలు చేస్తున్నారు. నవంబర్ 21న ఈ చిత్రాన్ని 4కే కన్వర్షన్, 5.1 డిజిటల్ సౌండింగ్‌తో సరికొత్తగా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. విజయదశమి పర్వదినం సందర్భంగా రమా ఫిలింస్ అధినేత కైకాల నాగేశ్వరరావు ఈ ప్రకటన చేశారు. చిరంజీవి కౌబాయ్‌గా నటించి ప్రేక్షకుల్ని అలరించిన 'కొదమసింహం' సినిమాలో రాజ్‌కోటి మ్యూజిక్; మోహన్‌బాబు కామెడీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కె.మురళీమోహన రావు దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రాధ, సోనం, వాణీ విశ్వనాథ్ కథానాయకురాళ్లుగా నటించారు. ప్రేక్షకుల్ని మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు ఈ చిత్రాన్ని సరికొత్తగా ముస్తాబు చేసి విడుదల చేస్తున్నామని నిర్మాతలు తెలిపారు.

'మన శంకరవరప్రసాద్..' శశిరేఖ

అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. తాజాగా చిత్రబృందం నుండి దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నటిస్తున్న నయనతార పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని చెప్పారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది. ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. 2026 సంక్రాంతికి ఈ సినిమా విడుదలకానుంది.

త్వరలో టామ్ క్రూజ్, అనా డి వివాహం

హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్ (63), నటి అనా డి (37) త్వరలోనే వివాహం చేసుకోనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిద్దరూ 'డీపర్' అనే యాక్షన్ థ్రిల్లర్ సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరి మధ్య సాన్నిహిత్యం పెరిగి పెళ్లి వరకు చేరిందని టాక్. కాగా, ఈ జంట తమ పెళ్లిని అంతరిక్షంలో లేదా సముద్రం అడుగుభాగంలో (అండర్ వాటర్ వెడ్డింగ్) చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఆనా డి ఆర్మాస్, టామ్ క్రూజ్ ఇద్దరికి అడ్వెంచరస్ ఫీట్స్ చేయడమంటే చాలా ఆసక్తి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది.

'చౌదరి' గారి ఫస్ట్‌లుక్ విడుదల

ఎల్లో టకోమా ప్రొడక్షన్ బ్యానర్‌లో ఎడ్‌కాన్ ప్లస్ సంస్థ నిర్మించిన సినిమా 'చౌదరి గారి అమ్మాయి'. కథానాయకుడు వినయ్‌తేజ్, రిషిత కథానాయిక. సిద్ధార్థ వర్మ కాకాని దర్శక త్వంలో తెరకెక్కింది. ఈ సినిమాలో చౌదరి గారుగా వీరంకి వెంకట నరసింహారావు కీలక పాత్రలో నటించారు. ఆయన పాత్రను తెలియ జేసే పోస్టర్‌ను చిత్రయూనిట్ విడుదల చేసింది.

శుభ్‌మన్ సేనకు తొలి పరీక్ష

- నేటినుంచి వెస్టిండీస్‌తో తొలి టెస్ట్
- ఉదయం 9.00గం॥ల నుంచి

అహ్మదాబాద్: ఇంగ్లండ్ పర్యటనలో అదరగొట్టిన టీమిండియా టెస్ట్ జట్టు.. స్వదేశంలో వెస్టిండీస్‌తో సిరీస్‌కు సిద్ధమైంది. భారత్-వెస్టిండీస్ జట్ల మధ్య రెండు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ గురువారం నుంచి ప్రారంభం కానుంది. తొలిటెస్ట్‌కు అహ్మదాబాద్, రెండో టెస్ట్ ఢిల్లీలో జరగనున్నాయి. ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లిన జట్టునే వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌కు స్వదేశంలో ఇదే తొలి పరీక్ష. డబ్ల్యుటిసి పాయింట్లను దృష్టిలో ఉంచుకొని టీమిండియా ఈ సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాల్సి ఉంది. మరోవైపు టెస్టుల్లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్న విండీస్ జట్టుకు ఈ సిరీస్ కత్తిమీద సాములాంటిదే. ఆసియాఖండ పిచ్‌లు స్పిన్‌కు స్వర్గధామం కావడంతో ఆ జట్టు బ్యాటర్లు

క్రీజ్‌లో నిలదొక్కుకోవాలంటే చెమటోడ్చాల్సిందే. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా ఐదు టెస్టుల్లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అత్యధికంగా 700కు పైగా పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. అలాగే జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్ ఫామ్‌లో ఉండడం భారత్‌కు కలిసిరానుంది. ఆల్‌రౌండర్లు జడేజా, సుందర్, నితీశ్‌రెడ్డితోపాటు పేసర్లు బుమ్రా, సిరాజ్ బౌలింగ్‌లో చెలరేగితే విండీస్ బ్యాటర్లు పెవీలియన్‌కు క్యూ కట్టాల్సిందే. ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్‌ను 2-2తో సమం చేసిన ఉత్సాహంతో టీమిండియా ఈ సిరీస్‌కు సిద్ధం కాగా.. విండీస్ జట్టు పసికూన నేపాల్ చేతిలో టి20 సిరీస్‌ను చేజార్చుకొన్న ఒత్తిడిలో ఉంది. రెండో, చివరి టెస్ట్ ఢిల్లీ వేదికగా 10నుంచి ప్రారంభం కానుంది.

జట్లు(అంచనా)...

ఇండియా: గిల్(కెప్టెన్), జైస్వాల్, కెఎల్ రాహుల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), జడేజా(వైస్ కెప్టెన్), సుందర్, నితీశ్‌రెడ్డి, అక్షర్/కుల్దీప్, బుమ్రా, సిరాజ్.

వెస్టిండీస్: ఛేస్(కెప్టెన్), వర్రికన్(వైస్ కెప్టెన్), ఆండెర్సన్, అథంజె, క్యాంప్‌బెల్, చంద్రపాల్, హోప్(వికెట్ కీపర్), కింగ్, ఫిలిప్, బ్లేడ్స్, సీల్స్.

గార్డినర్ సెంచరీ

- న్యూజిలాండ్‌పై ఆసీస్ ఘన విజయం
- ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్

ఇండోర్: ఐసిసి మహిళల ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. న్యూజిలాండ్ మహిళలపై 89 పరుగుల తేడాతో ఆసీస్ జట్టు విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 326 పరుగులకు ఆలౌట్ కాగా.. అనంతరం న్యూజిలాండ్‌ను 43.2ఓవర్లలో 237పరుగులకే కుప్పకూల్చింది. దీంతో ఏడుసార్లు ఛాంపియన్ ఆసీస్ జట్టు ఘనంగా తన 8వ టైటిల్ వేటను మొదలు పెట్టింది. భారీ ఛేదనలో భాగంగా న్యూజిలాండ్ జట్టుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్లు సూజీ బేట్, ప్లిమెర్ డకౌట్లయ్యారు. దీంతో ఆ జట్టు పరుగుల ఖాతా తెరవకుండానే రెండు వికెట్లు కోల్పోయింది. ఆ దశలో కెప్టెన్ సోఫీ డివైన్(112) సెంచరీకి తోడు అమేలియా కెర్ర్(33) ఇసాబెల్లా గాజే(28) కివీస్‌ను ఆదుకున్నారు. లోయర్ ఆర్డర్‌లో జెస్ కేర్(2), తహుహు(1నాటౌట్), కర్సన్, లిల్లింగ్ డకౌట్లయ్యారు. ఆసీస్ బౌలర్లు మోలినెక్స్, సదర్లాండ్‌కు మూడేసి, కింగ్‌కు రెండు వికెట్లు దక్కాయి.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు స్టార్ ఆల్‌రౌండర్ ఆష్లీ గార్డనర్(115; 83 బంతుల్లో 16 ఫోర్లు, సిక్సర్) అద్భుతమైన సెంచరీతో చెలరేగింది. లోయర్ ఆర్డర్ బ్యాటర్ కిమ్ గార్త్(38)తో కలిసి అర్ధ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఫోబ్ లిచ్‌ఫీల్డ్(45), పెర్రీ(33), కిమ్ గార్త్(38) రాణించారు. స్టార్ ప్లేయర్లు బెత్ మూనీ(5), సదర్లాండ్(5), హీలీ(19) నిరాశపరిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో లియా తహుహు, జెస్ కేర్ తలా మూడు వికెట్లు సాధించగా.. ఈఅల్లింగ్, అమీలియా కేర్ చెరో రెండు వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గార్డినర్‌లకు లభించింది.

ఐసిసి వన్డే ప్రపంచకప్‌లో నేడు...

బంగ్లాదేశ్ మహిళలు × పాకిస్తాన్ మహిళలు
(వేదిక: కొలంబో; మ. 3.00గం॥లకు)

అభిషేక్ నయా చరిత్ర

- టి20ల్లో 931 రేటింగ్ పాయింట్లతో సరికొత్త రికార్డు

దుబాయ్: టీమిండియా నయా సంచలనం, విధ్వంస ఆటగాడు అభిషేక్ శర్మ టి20ల్లో సరిక్రొత్త చరిత్ర సృష్టించాడు. ఐసిసి టి20 ర్యాంకింగ్స్ చరిత్రలో అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన తొలి బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఆసియా కప్ 2025లో అదిరిపోయే ప్రదర్శనల తర్వాత అభిషేక్ నంబర్ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పాటు రేటింగ్ పాయింట్లను గణనీయంగా పెంచుకున్నాడు. ఐసిసి తాజాగా విడుదల చేసిన టి20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ రేటింగ్ పాయింట్ల సంఖ్య 931కు చేరుకుంది. ఐసిసి టి20 ర్యాంకింగ్స్ చరిత్రలో ఇప్పటివరకు ఎవరికీ ఇన్ని రేటింగ్ పాయింట్లు దక్కలేదు. గతంలో ఈ రికార్డు ఇంగ్లండ్ ఆటగాడు డేవిడ్ మలాన్ పేరిట ఉండేది. మలాన్ తన కెరీర్‌లో అత్యుత్తమంగా 919 రేటింగ్ పాయింట్లు సాధించాడు. సూర్యకుమార్ యాదవ్ 912 రేటింగ్ పాయింట్లతో 3వ స్థానంలో ఉన్నాడు. ఆసియా కప్ టోర్నీలో అభిషేక్ శర్మ 7 మ్యాచుల్లో 44.86 సగటున 314 పరుగులు చేశాడు.

టి20 అత్యధిక రేటింగ్ పాయింట్లు..

931 : అభిషేక్ శర్మ(భారత్)
919 : డేవిడ్ మలాన్(ఇంగ్లండ్)
912 : సూర్యకుమార్(భారత్)
909 : విరాట్ కోహ్లి(భారత్)
904 : ఆరోన్ ఫించ్(ఆస్ట్రేలియా)

మహారాజశ్రీ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
OS.NO. 80/2023

Between:
Union Bank of India, Bharathi Nagar Branch, Vijayawada ... వాది.
AND
Y. Sudhakar Babu ... ప్రతివాది.
To.
Yejju Sudhakar Babu, S/o. Rama Rao, D.No. 32-30-18, Surya Residency, 3/8, 4th Floor, Maruthinagar, Vijayawada-520004.
పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం **ది.09-10-2025వ** తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు కావున సదరు తేదిన మీరు గాని మీ తరపున ప్లీడరు గారు గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట **ది.09-10-2025వ తేది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు లో హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు దావాలో విచారించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(By Order of the Hon'ble Court)
ఇట్లు
యం.డి ప్రభాకర్, M.Com, LL.M., న్యాయవాది,
డి.నెం.31-16-30, బుల్లెమ్మ వీధి, మాచవరం,
విజయవాడ-520004. **ఫోన్: 9290055959**
email: advdurgaprabhakar@gmail.com

మహారాజశ్రీ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
OS.NO. 1163/2023

Between:
Union Bank of India, Labbipet Branch, Vijayawada ... వాది.
AND
Kadambi Kanaka Durga ... ప్రతివాది.
To.
Kadambi Kanaka Durga, Prop: Vijaya Durga Sales Corporation, W/o. Vasudevank.S., Shop No. 297, Opp Dr.Somaraju Towers, 37th Line, Srinagar Colony, Vijayawada-520011.
పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన మీకు నోటీసు నిమిత్తం **ది.23-10-2025వ** తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు కావున సదరు తేదిన మీరు గాని మీ తరపున ప్లీడరు గారు గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట **ది.23-10-2025వ తేది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు లో హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు దావాలో విచారించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(By Order of the Hon'ble Court)
ఇట్లు
యం.డి ప్రభాకర్, M.Com, LL.M., న్యాయవాది,
డి.నెం.31-16-30, బుల్లెమ్మ వీధి, మాచవరం,
విజయవాడ-520004. **ఫోన్: 9290055959**
email: advdurgaprabhakar@gmail.com

మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు విజయవాడ
OS.NO. 1847/2023

Between:
Union Bank of India, Satyanarayanapuram Branch, Vijayawada ... వాది.
AND
M/s. Sri Vaishnavi Foot Wear and Others ... ప్రతివాది.
To.
1: M/s. Sri Vaishnavi Foot Wear, Reptd. By Its Managing Partner Karri Satish S/o.Trinadh, D.No. 26-23-34, Sundaramma Street, Gandhinagar, Vijayawada-520003.
2. Karri Satish, S/o. Trinadh, Managing Partner of M/s. Sri Vaishnavi Foot Wear, D.No. 26-23-34, Sundaramma Street, Gandhinagar, Vijayawada-520003.
3. Sammeta Sai Ram, S/o. Nirmaleswara Rao, Managing Partner of M/s.Sri Vaishnavi Foot Wear, Block No. T-1, Konduru Enclave, Y.V. Rao Hospital Road, Vijayawada-520010.
4. Karri Aswani, W/o. Satish, Partner of M/s. Sri Vaishnavi Foot Wear, D.No. 26-23-34, Sundaramma Street, Gandhinagar, Vijayawada-520003.
5. Sammeta Sravani Surekha, W/o. Sai Ram, Partner of M/s.Sri Vaishnavi Foot Wear, Block No. T-1, Konduru Enclave, Y.V.Rao Hospital Road, Vijayawada-520010.
పై నెంబరు గల దావాలో ప్రతివాది అయిన **1 to 5** అను మీకు నోటీసు నిమిత్తం **ది.18-11-2025వ** తేదిన పై కోర్టు వారు వాయిదా వేసినారు కావున సదరు తేదిన మీరు గాని మీ తరపున ప్లీడరు గారు గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట **ది.18-11-2025వ తేది ఉదయం 10.30 ని.లకు** పై కోర్టు లో హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పై నెంబరు దావాలో విచారించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(By Order of the Hon'ble Court)
ఇట్లు
యం.డి ప్రభాకర్, M.Com, LL.M., న్యాయవాది,
డి.నెం.31-16-30, బుల్లెమ్మ వీధి, మాచవరం,
విజయవాడ-520004. **ఫోన్: 9290055959**
email: advdurgaprabhakar@gmail.com

అనుమానాస్పద రీతిలో ఉత్తరాఖండ్ జర్నలిస్టు మృతి

ఉత్తరకాశీ, న్యూఢిల్లీ : బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉన్న రాష్ట్రాల్లో పాత్రికేయులకు సైతం రక్షణ లేకుండా పోతోంది. నిజాలను నిర్భయంగా వెల్లడించే ప్రత్యామ్నాయ మీడియాపై విస్మయకర రీతిలో దాడులు పెరిగిపోతున్నాయి. తాజాగా ఉత్తరాఖండ్‌లో ప్రముఖ జర్నలిస్టు రాజీవ్ ప్రతాప్ సింగ్ అనుమానాస్పదరీతిలో చనిపోయారు. గత సెప్టెంబరు 18న ఆయన అదృశ్యమవగా ఆ మరుసటి రోజు ఆయన కారును భాగీరథి నదికి సమీపంలో కనుగొన్నారు. ఆ తర్వాత పది రోజులకు అంటే సెప్టెంబరు 28న ఆయన మృతదేహాన్ని ఉత్తరకాశీలోని ఒక చెరువు నుండి స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలోని దయనీయ పరిస్థితులను తన కథనాల ద్వారా వెల్లడించిన నేపథ్యంలో రాజీవ్ ఇలా అనుమానాస్పద రీతిలో మరణించడం పట్ల పాత్రికేయులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనను కచ్చితంగా హత్య చేసి..ఇలా పడేసివుంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జర్నలిస్టు రాజీవ్ ప్రతాప్ సింగ్ మృతిపై తక్షణమే నిష్పాక్షికంగా, పారదర్శకంగా దర్యాప్తు జరగాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో నిజాయితీ గల జర్నలిజం నేడు భయం, అభద్రతా నీడలో జీవిస్తోందని రాహుల్ గాంధీ విమర్శించారు.

దేశ రాజధాని నగరంలో మహిళలకు రక్షణ కరువు

న్యూఢిల్లీ : కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంత్రి అమిత్ షా స్వీయ పర్యవేక్షణా పరిధిలో శాంతిభద్రతలు ఉండే దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో పౌరులకు రక్షణ లేకుండా పోతోంది. ప్రధానంగా మహిళలకు, యువతకు రాజధాని నగరం అత్యంత అభద్రతా నగరంగా మారింది. గత మూడేళ్లుగా మహిళలను లక్ష్యం చేసుకొని అఘాయిత్యాలు, దాడులు పెరిగిపోతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక ప్రకారం..2023లో దేశవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల మహిళలను లక్ష్యంగా చేసుకొని దాడులు, అఘాయిత్యాలు చోటుచేసుకున్నాయి. అయితే ఒక్క ఢిల్లీలోనే 2023లో మహిళలు లక్ష్యంగా మొత్తం 13,366 నేరాలు నమోదయ్యాయి. దేశంలోని ఇతర మెట్రోపాలిటన్ నగరాలతో పోలిస్తే వరుసగా మూడవ సంవత్సరం మహిళలకు ఢిల్లీ అత్యంత అసురక్షిత నగరం నిలవడం ఆందోళనకరం. రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తర ప్రదేశ్‌లో 66,381, మహారాష్ట్రలో 47,101, రాజస్థాన్‌లో 45,450, బెంగాల్‌లో 34,691 , మధ్యప్రదేశ్‌లో 32,342 కేసులు నమోదయ్యాయి. ఢిల్లీలో 1,088 లైంగికదాడి కేసులు నమోదయ్యాయి. ఇది దేశంలోని 19 మెట్రోపాలిటన్ నగరాల్లో అత్యధికం. దేశ రాజధానిలో అత్యధికంగా 503 హత్య కేసులు నమోదయ్యాయి. బెంగళూరులో 206, జైపూర్‌లో 129 హత్య కేసులు నమోదయ్యాయి. వరకట్న నిషేధ చట్టం, 1961 ప్రకారం 15,489 కేసులు, అనైతిక రవాణా (నివారణ) చట్టం, 1956 ప్రకారం మహిళా బాధితులకు సంబంధించిన కేసులు 1,788 నమోదయ్యాయి. గృహ హింస నుంచి మహిళల రక్షణ చట్టం, 2005 ప్రకారం 632 కేసులు నమోదయ్యాయి. కోర్టు డిస్పోజల్ డేటా ప్రకారం గతేడాది నుంచి 21,84,756 కేసులు విచారణలో పెండింగ్‌లో ఉన్నాయి, 3,50,937 కొత్త కేసులు , 6,276 తిరిగి తెరవబడ్డాయి, మొత్తం 25,35,693 కేసులు ఉన్నాయి. కోర్టులలో పెండింగ్ కేసులు 23,03,657 కేసులు లేదా 90.8 శాతం చేరుకున్నాయి.

డిసెంబరులో పుతిన్ పర్యటన

న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ ఈ ఏడాది డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్-రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో పుతిన్ పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ గత ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత అధికారులు తెలిపారు.

యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి. డీఆర్‌డీఓకు చెందిన మాజీ క్షిపణి శాస్త్రవేత్త ఎ.శివతను పిళ్లై నేతృత్వంలోని కమిటీ బిడ్లను విశ్లేషిస్తుంది. సిఫార్సులను అందజేయడానికి ముందు ఈ కమిటీ సాంకేతిక, వాణిజ్య వివరాలను పూర్తి స్థాయిలో అధ్యయనం చేస్తుంది. ప్రొటోటైప్ అభివృద్ధి కోసం కేటాయించిన బడ్జెట్ పదిహేను వేల కోట్ల రూపాయలు. తుది ఆర్డర్ అనేక లక్షల కోట్ల రూపాయల్లో ఉంటుంది. బిడ్లు దాఖలు చేసిన కంపెనీలు ఎఎంసిఎ డిజైన్‌ను అర్థం చేసుకోవడంలో తమ అనుభవాన్ని, సాంకేతిక నైపుణ్యాన్ని చూపించాల్సి ఉంటుంది. ముందుగా నాలుగైదు ప్రొటోటైప్ విమానాలను తయారు చేసుకొని, ఆ తర్వాత ఉత్పత్తిని చేపడతారు. అనంతరం వాటిని పూర్తి స్థాయిలో పరీక్షిస్తారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఎ పెంపు

- రబీ సీజన్ పంటలకు ఎంఎస్‌పి
- నూతనంగా 57 కేంద్రీయ విద్యాలయాలు
- కేంద్ర మంత్రివర్గం ఆమోదం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బీహార్ ఎన్నికలు, పలుచోట్ల రాష్ట్రాల్లో అసంతృప్త జ్వాలలు ఎగిసిపడుతున్న తరుణంలో కేంద్ర మంత్రివర్గం బుధవారం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 3 శాతం డిఎ పెంపునకు ఆమోదముద్ర వేశారు. అలాగే రబీ సీజన్‌కు సంబంధించిన పలు పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి), దేశవ్యాప్తంగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు పచ్చజెండా ఊపారు. ఈ వివరాలను కేంద్ర మంత్రి అశ్వనీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు డియర్‌నెస్ అలవెన్స్ (డిఎ), పెన్షనర్లకు డియర్‌నెస్ రిలీఫ్ (డిఆర్) 3 శాతం పెంచుతూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయించిందని, ఈ పెంపు 2025 జులై 1 నుంచే అమల్లోకి వస్తుందని అశ్వనీ వైష్ణవ్ తెలిపారు. దీంతో 53 శాతంగా ఉన్న డిఎ 58 శాతానికి చేరిందన్నారు. దాదాపు 49.19 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, 68.72 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఇందుకోసం ఏడాదికి రూ.10,083.96 కోట్లు వెచ్చించాల్సివుంటుందని తెలిపారు.
- 2026-27 మార్కెటింగ్ సీజన్ కోసం రబీ పంటలకు కనీస మద్దతు ధరల (ఎంఎస్‌పి)కు ఆర్థిక వ్యవహారాల

కేంద్ర మంత్రివర్గ నిర్ణయాలను మీడియాకు వెల్లడిస్తున్న మంత్రి అశ్వనీ వైష్ణవ్

కేబినేట్ కమిటీ (సిసిఇఎ) ఆమోదించిందని, దీని ప్రకారం..గోధుమకు రూ.2,585, బార్లీకి రూ.2,150, శనగపప్పుకు రూ.5,875, మసూర్ రూ.7,000, ఆవాలుకు రూ.6,200, కుసుమకు రూ.6,540 మద్దతు ధర నిర్ణయించినట్లు వైష్ణవ్ తెలిపారు.
- దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్రమంత్రివర్గం ఆమోదం తెలిపింది. వీటిలో తెలంగాణకు నాలుగు కేంద్రీయ విద్యాలయాలు కేటాయించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లాలోని నాగవరం శివార్‌లో కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రూ. 5862.55 కోట్లు ఖర్చు చేయనున్నారు. 57 కేవీల్లో కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏడు, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో 50 నడవనున్నాయి.
- పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించేందుకు రూ.11,440 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మొత్తాన్ని 2025-26 నుండి 2030-31 వరకు ఆరేళ్ల పాటు ఖర్చు చేస్తారు. పరిశోధన, క్వాలిటీ సీడ్స్, ట్రైనింగ్, మౌలిక వసతుల పెంపు, పప్పు ధాన్యాల సాగు విస్తీర్ణం పెంపు, ధర స్థిరీకరణ నిధి తదితర వాటికి ఈ నిధులు వెచ్చిస్తారు. 2030-31 నాటికి 370 లక్షల హెక్టార్లలో పప్పు ధాన్యాల సాగు చేసే రైతులకు 126 లక్షల క్వింటాళ్ల సర్టిఫైడ్ విత్తనాలను పంపిణీ చేస్తారు. వరి బీడు ప్రాంతాలు, ఇతర వైవిధ్యభరితమైన భూములను లక్ష్యంగా చేసుకుని, అంతర పంటలు, పంట వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పప్పుధాన్యాల విస్తీర్ణాన్ని అదనంగా 35 లక్షల హెక్టార్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది.
- కాగా బయో మెడికల్ రీసెర్చ్ కెరీర్ ప్రోగ్రాం (బిఆర్‌సిపి) ఫేజ్ 3కి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2025-26 నుండి 2030-31 వరకు బయోటెక్నాలజీ విభాగం, యుకెలోని వెల్‌కమ్ ట్రస్ట్ భాగస్వామ్యంతో అమలు చేస్తారు. ఈ ప్రాజెక్టులో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అస్సాంలోని కాలిబోర్ నుంచి నుమాలిఘర్ సెక్షన్ మధ్య జాతీయ రహదారి (715)ను నాలుగు లైన్ల విస్తరించేందుకు ఆర్థిక వ్యవహారాల కేబినేట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదం తెలిపింది. మొత్తం 85.675 కిలో మీటర్ల మీర రహదారి విస్తరణకు మొత్తం రూ.6,957 కోట్లు ఖర్చు చేయనున్నారు. వందేమాతరం గేయం 150 ఏళ్ల ఉత్సవాల నిర్వహణకు కూడా కేంద్రంమంత్రివర్గం ఆమోదం తెలిపింది.

పండగ వేళ గ్యాస్ బాదుడు

న్యూఢిల్లీ : పండుగవేళ వినియోగదారులకు మోడీ సర్కారు షాక్ ఇచ్చింది. కొన్ని నెలలుగా తగ్గుతూ వచ్చిన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు మళ్లీ పెరిగాయి. ఈ కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ నుంచే అమలులోకి వచ్చాయి. అయితే హోటల్స్, రెస్టారెంట్లలో ఉపయోగించే 19 కేజీల కమర్షియల్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరను రూ.15.50 మేర పెంచుతున్నట్టు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వెల్లడించాయి. అయితే గృహ అవసరాల కోసం వినియోగించే 14.2 కిలోల సిలిండర్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేపట్టలేదని పేర్కొన్నాయి. గత సెప్టెంబర్‌లో రూ.51.50 మేర తగ్గి రూ. 1,580 తగ్గింది. అయితే తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో ఈ వాణిజ్య సిలిండర్ ధర రూ.1, 595.50కు చేరుకుంది. అలాగే ముంబయిలో రూ.15.0 పెరిగి రూ.1,547కు చేరింది. ఇక కోల్‌కతా, చెన్నైల్లో రూ.16 మేర పెరిగి ఎల్‌పీజీ ధరలు వరుసగా రూ.1,700, రూ.1,754కు పెరిగినట్టు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్(ఐఓసీ) పేర్కొంది. ఈ వాణిజ్య సిలిండర్లను హోటళ్లలోనే ఎక్కువగా ఉపయోగిస్తారు. అయితే ధరల పెరుగుదల వల్ల దేశ రాజధాని అంతటా చిరు వ్యాపారులపై భారం పడనుంది. వారు తమ రోజువారి పనుల కోసం (చిన్న దుకాణాలు, హోటళ్లు, వ్యాపారాలు) సిలిండర్‌ల పైనే ఎక్కువగా ఆధారపడతారు.

గత నెలలో 9 శాతం పెరిగిన జీఎస్‌టి వసూళ్లు

ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో వస్తు సేవల పన్ను (జీఎస్‌టి) వసూళ్లు పెరిగాయి. 9 శాతం పెరిగి రూ.1.89 లక్షల కోట్లకు చేరాయి. సెప్టెంబర్ 22న అమల్లోకి వచ్చిన రేటు హేతుబద్ధీకరణ రూపంలో జీఎస్టీ 2.0తో ఈ వసూళ్లు పెరిగాయని అధికారులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్ 22 నుంచి జీఎస్‌టి రేటు తగ్గింపుల కారణంగా ఈ నెలలో డిమాండ్ పెరిగిందని అధికారులు తెలిపారు.

వడ్డీ రేట్లు యథాతథం

- రిజర్వ్‌బ్యాంకు

న్యూఢిల్లీ: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) మరోసారి కీలకవడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరసగా రెండోసారి రెపో రేటును 5.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్టు బుధవారం ప్రకటించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్బీఐ జూన్ సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1 శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టు సమావేశంలో మాత్రం యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. ఈసారి యథాతథంగా కొనసాగిస్తున్నట్టు ఆర్బీఐ ప్రకటించింది.

అయితే, 2026-27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని పేర్కొంది. దాంతో కీలక వడ్డీరేట్లను (రెపోరేట్) మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని తెలిపింది. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. అలాగే మోడీ సర్కార్ తెచ్చిన జీఎస్టీ సంస్కరణలపై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్పందించారు. ఇది దేశ ఆర్థిక వృద్ధిపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తుందని తెలిపారు.

గ్రీస్‌లో కార్మికుల సార్వత్రిక సమ్మె

- పని గంటల పెంపునకు నిరసనగా కన్నెర్ర
- దేశ వ్యాప్తంగా నిలిచిపోయిన రవాణా, ప్రభుత్వ కార్యాలయాలు

ఏథెన్స్ : పని గంటల పెంపునకు నిరసనగా గ్రీస్‌లో కార్మికులు బుధవారం 24 గంటల సార్వత్రిక సమ్మె నిర్వహించారు. దీంతో దేశ వ్యాప్తంగా రైళ్లు, రోడ్డు రవాణా, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, మున్సిపాలిటీలు, కోర్టులతో సహ అనేక సేవలు నిలిచిపోయాయి. కార్మిక చట్టాల్లో మార్పులు, పని గంటలు పెంపు వంటి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశంలోని పెద్ద కార్మిక సంఘాలైన ఎడిఇడివై, జీఎస్‌ఇఇలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా ఏథెన్స్‌తో పాటు ఇతర నగరాల్లో భారీ ప్రదర్శనలు జరిగాయి. ఈ సమ్మెకు ప్రభుత్వ, ప్రయివేటు ఉపాధ్యాయ సంఘాలు, రైల్వే కార్మిక సంఘాలు, ఫెర్రి కార్మిక సంఘాలు మద్దతు ఇచ్చాయి. అయితే విమాన ట్రాఫిక్ కార్మిక సంఘానికి సమ్మెలో పాల్గొనడానికి కోర్టు అనుమతించలేదు. గ్రీస్ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక చట్టాన్ని కార్మికులు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీని ప్రకారం పనిగంటలను 13 గంటలకు, పని వారానికి 5 రోజుల నుండి 6 రోజులకు పెంచిందని, అంతేకాకుండా కార్మికులు వ్యతిరేకిస్తే తొలగించే అధికారాన్ని యాజమాన్యానికి కల్పించి ఉద్యోగ భద్రత లేకుండా చేసిందని కార్మిక సంఘాలు విమర్శిస్తున్నాయి. యూరప్ దేశాల్లో అత్యంత తక్కువ వేతనాలు గ్రీస్‌లోనే ఉన్నాయని, కార్మికులు రెండు శతాబ్దాలపాటు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వం కాలరాస్తుందని, ఈ చట్టం అమలైతే కార్మికుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. అయితే గ్రీకు కార్మిక మంత్రి నికి కెరామియోస్ కమ్యునిస్టు పార్టీలు, కార్మిక సంఘాలు దేశాన్ని మధ్య యుగాల్లోకి తీసుకువెళు _న్నాయని వాపోయారు. కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఇప్పటికే గ్రీస్ మార్కెట్ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుందని, శ్రామిక శక్తిని కాపాడుకోకపోతే భారీ నష్టం తప్పదని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మానవత్వపు విలువలను పరిరక్షించుకోవాలి

- చైనా 76వ వార్షికోత్సవ వేడుకల్లో జిన్‌పింగ్ పిలుపు

బీజింగ్ : పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం బీజింగ్‌లోని తియాన్మెన్ స్క్వేర్ వద్ద పతాకావిష్కరణ కార్యక్రమం జరిగింది. జాతీయ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం గ్రేట్ హాల్ ఆఫ్ ది పీపుల్‌లో విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు, చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి జిన్‌పింగ్ మాట్లాడుతూ, శ్రద్ధాసక్తులతో పనిచేయాలని దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. చైనా ఆధునీకరణను మరింత ముందుకు తీసుకెళ్ళడానికి కృత నిశ్చయంతో, ధృఢంగా ముందుకు సాగాలని కోరారు.

శతాబ్ద కాలంలో ఎన్నడూ లేని విధంగా మార్పులనేవి ప్రపంచంలో అత్యంత వేగంగా చోటు చేసుకుంటున్నాయని, అందువల్ల మనం మానవత్వం విలువలను మరింత ముమ్మరంగా ముందుకు తీసుకెళ్ళాలని, నిజమైన బహుళపక్షవాదాన్ని ఆచరించాలని జిన్‌పింగ్ కోరారు. అంతర్జాతీయ అభివృద్ధి చొరవలను, అంతర్జాతీయ భద్రతా చొరవలను మనం కొనసాగించాలని, ఇతర దేశాలతో కలిసి మానవాళికి ఉమ్మడి భవిష్యత్తుతో కూడిన భవితవ్యాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని పిలుపిచ్చారు. తైవాన్ అంశాన్ని కూడా తన ప్రసంగంలో ప్రస్తావించారు. చైనా ప్రాదేశిక సమగ్రతను పరిరక్షించుకోవడంలో విదేశీ జోక్యాన్ని వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు.

ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

- 69 మంది మృతి... పలువురికి గాయాలు
- రిక్టర్‌స్కేల్‌పై 6.9 శాతం తీవ్రత

మనీలా : ఫిలిప్పీన్స్‌లో మంగళవారం రాత్రి భారీ భూకంపం సంభవించింది. రిక్టర్‌స్కేల్‌పై 6.9 తీవ్రత నమోదైనట్టు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. ఈ ఘటనలో 69 మంది మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రకృతి వైపరీత్యం ధాటికి అనేక ఇండ్లు, బహుళ అంతస్తుల భవనాలు ధ్వంసమయ్యాయి. బోగో నగరంలో అత్యధికంగా 14 మంది చనిపోయారు. ఈ నగరానికి 17 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్టు అధికారులు తెలిపారు. అక్కడ మతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. భూకంపం ధాటికి దాన్బంటాయన్ సమీపంలో ఉన్న చారిత్రక రోమన్ కాథలిక్ చర్చి తీవ్రంగా దెబ్బతినట్టు అధికారులు వెల్లడించారు. ఇండ్ల నుంచి ప్రజలు బయటకు పరుగులు తీశారు. భూకంపం కారణంగా 147 మంది గాయపడ్డారని జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ పేర్కొంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపింది. భూ ప్రకంపనల ధాటికి చాలా గ్రామాలు, పట్టణాలు దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారులు బీటలు వారాయి.

పర్వత ప్రాంతాలలో ఉన్న గ్రామాలపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో అక్కడ కొంతమంది మరణించారు. మరికొందరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను అధికారులు ఆస్పత్రికి తరలించారు. అక్కడికి చేరుకోవడానికి సహాయక బృందాలు శ్రమిస్తున్నాయి. శిథిలాలలో చిక్కుకున్న వారిని రక్షించడానికి రెస్క్యూ సిబ్బంది కృషి చేస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలించారు. ఫసిఫిక్ మహాసముద్రంలోని రింగ్ ఆఫ్ ఫైర్ అనే ప్రాంతంలో ఉన్నందున ఈ దేశంలో తరచూ భూకంపాలు, అగ్నిపర్వతాలు బద్దలు కావడం వంటివి జరుగుతుంటాయి. ఏటా పదుల సంఖ్యలో తుపానులు సంభవిస్తుంటాయి.

ఆర్‌ఎస్‌ఎస్‌కు 'శతాబ్ది' కానుక

- తపాలా బిళ్ల, నాణెం విడుదల
- సేవా సంస్థగా ప్రధాని మోడీ గొప్పలు

న్యూఢిల్లీ : భారత స్వాతంత్ర్య సంగ్రామోద్యమంలో ఇసుమంత పాత్ర కూడా లేని సంస్థ, ప్రజలను మతం, కులాల ఆధారంగా విభజించి విద్వేష జాడ్యాన్ని పెంచిపోషించే సంస్థను ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రశంసలు గుప్పించారు. ఎర్రకోటపై స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగానికి కొనసాగింపుగా రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్‌ఎస్‌ఎస్)పై ఆయన తన స్వామిభక్తిని చాటుకున్నారు. న్యూఢిల్లీలోని బిఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో ఆ సంస్థ శతాబ్ది ఉత్సవాల వేడుకల్లో మోడీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగాన్ని ఏనాడూ గౌరవించని, అస్సలు ఆమోదించేందుకు కూడా మనస్కరించని ఆర్‌ఎస్‌ఎస్ పేరుతో స్మారక తపాల బిళ్లను, రూ.100 నాణేన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ..తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉందని, స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో మార్పు కోసం ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. అనేక రంగాలకు విస్తరించినా విభేదాల రహితంగా, ఐక్యంగా ఆర్‌ఎస్‌ఎస్ నిలబడిందని, 'దేశమే ముందు' అనేది ఆర్‌ఎస్‌ఎస్ నినాదమని, అందువల్లే ఇది సాధ్యమైందని ఆయన చెప్పారు. గతంలో ఆర్‌ఎస్‌ఎస్‌ను అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి ప్రయత్నాలు జరిగాయని, వాటిని అన్నింటినీ తట్టుకొని నిలబడిందని మోడీ గొప్పలు చెప్పారు. మహాత్మాగాంధీని ఆర్‌ఎస్‌ఎస్ నేత నాథూరాం గాడ్సే హత్య చేసిన నేపథ్యంలో ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి తన ప్రసంగం అసాంతం ఆర్‌ఎస్‌ఎస్‌పై ఉన్న మరకలను చెరిపేసి..దానిని ఒక దేశభక్తియుత సంస్థగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారని ప్రతిపక్షాల నేతల ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ ఐక్యతకు కృషి చేసిన యోధుడిగా ప్రధాని మోడీ భావించే సర్దార్ వల్లభాయ్‌పటేల్ సైతం ఆర్‌ఎస్‌ఎస్‌ను, దాని భావజాలాన్ని తిరస్కరించారని ఈ సందర్భంగా మోడీకి గుర్తు చేశారు. దేశ స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం పాత్ర లేని సంస్థ కార్యకర్తలను ఏకంగా గణతంత్ర పరేడ్‌లో పాల్గొన్నట్లు ఒక పోస్టల్ స్టాంప్ విడుదల చేయడం దారుణమని పేర్కొన్నారు.

లడఖ్ ప్రజలను జాతి వ్యతిరేకులుగా చిత్రీకరిస్తారా?

- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ సైనిక, పోలీస్ అధికారులు

న్యూఢిల్లీ : లడఖ్ ప్రజలను జాతి వ్యతిరేకులుగా చిత్రీకరించడంపై పలువురు సీనియర్ సైనిక, పోలీసు మాజీ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రచారం తీవ్రమైన దేశ భద్రతా పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. లడఖ్ ఉద్యమాన్ని కించపరచడానికి బిజెపి అనుకూల సామాజిక మాధ్యమాలు, ప్రభుత్వంలోని కొన్ని వర్గాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఉద్యమాన్ని పాకిస్తాన్ లేదా ఇతర విదేశీ శక్తులు ప్రభావితం చేస్తున్నాయని అవి ఆరోపించాయి. అయితే ఈ వాదనను పలువురు ఖండించారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేయవద్దని వారు హితవు పలికారు.

లడఖ్ జనాభా మూడు లక్షల కంటే తక్కువే అయినప్పటికీ వేలాది మంది సైనికాధికారులకు, సైనికులకు, మాజీ సైనిక సిబ్బందికి అది స్వస్థలం. ఇటీవల జరిగిన పోలీసుకాల్పుల్లో కార్గిల్ యుద్ధ వీరుడు సెవాంగ్ తార్చిన్ చనిపోయారు. ఆయన తండ్రి కూడా సైన్యంలో గౌరవ కెప్టెన్‌గా పనిచేశారు. కాగా లడఖ్ వాసులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని బిజెపి అనుకూల మాజీ మేజర్ జనరల్ జీడీ బక్షి సైతం తప్పుపట్టారు. అత్యంత కీలకమైన, వ్యూహాత్మక సరిహద్దు రాష్ట్రంలో నివసిస్తున్న సాహసోపేతులు, దేశభక్తులైన ప్రజలను ఈ దేశం వదులుకోబోదని ఆయన తెలిపారు. 'లడఖ్‌వాసుల డిమాండ్లు విపరీతమైనవేమీ కావు. వారు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలును కోరుకుంటున్నారు. అందులో తప్పేముంది? దానికి బిజెపి హామీ ఇచ్చింది కూడా. దానిని ఎందుకు ఇవ్వకూడదు?' అని ప్రశ్నించారు. కాగా అత్యంత విధేయులైన దేశభక్తులను తమ నుంచి దూరం చేస్తే ఈ దేశం భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి ఉంటుందని మాజీ లెఫ్టినెంట్ జనరల్ జీఎస్ పనగ్ హెచ్చరించారు. స్వతంత్ర ప్రతిపత్తి కల్పిస్తామని ఇచ్చిన హామీని గాలికి వదిలేసినందునే ఈ ప్రాంతంలో ఉగ్రవాద కార్యకలాపాలు ముమ్మరమయ్యాయని బిఎస్‌ఎఫ్ మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ప్రకాష్ సింగ్ చెప్పారు. ఆరో షెడ్యూలు దేశ వ్యతిరేకమైనదైతే బిజెపి తన 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో దానిని ఎందుకు చేర్చిందని పలువురు ప్రశ్నించారు. ఇటీవల జరిగిన హింసలో తన కుమారుడు తర్చిన్‌ను కోల్పోయిన మాజీ సైనికాధికారి వీడియోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అప్‌లోడ్ చేశారు.

చర్చలతోనే పరిష్కారం : లెఫ్టినెంట్ గవర్నర్

కేంద్రంతో చర్చలకు దూరంగా ఉండాలనే తమ నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవాలని లేహ్ అపెక్స్ బాడీ (ఎల్‌ఎబి) , కార్గిల్ డెమోక్రటిక్ అలయన్స్ (కెడిఎ)లను లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్ కవిందర్ గుప్తా సూచించారు. బుధవారం లడఖ్ ఉద్యమగ్రూపులతో భేటీ అయిన సందర్భంగా..ఏ సమస్యకైనా చర్చలతోనే పరిష్కారం కలుగుతుందన్నారు. సెప్టెంబర్ 24 హింసపై న్యాయ విచారణ చేయించటంతోపాటు, పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌తో సహా నిర్బంధించబడిన వారిని విడుదల చేయాలని పలు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ట్రంప్ వెనక్కి తగ్గుతారా ?

వాషింగ్టన్ :1980వ సంవత్సరం నుండి అమెరికాలో 14 షట్‌డౌన్‌లు జరిగాయి. ఇది 15వ షట్‌డౌన్. అయితే నిపుణులు గతంలో జరిగిన వాటికన్నా ఇది చాలా తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇంతకు ముందులాకాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు తాత్కాలికంగా సెలవు ఇవ్వకుండా పూర్తిగా తొలగించడానికి సర్కార్ సిద్ధమైంది. ట్రంప్ మొదటి పదవీకాలంలో (2018) అమెరికా చరిత్రలోనే ఎక్కువ షట్‌డౌన్ 35 రోజులు కొనసాగింది. ట్రంప్ వెనక్కి తగ్గిన తర్వాతే అది ముగిసింది. అయితే ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీసింది. తరువాత జరిగిన ఎన్నికల్లో రాజకీయంగా రిపబ్లికన్లు మూల్యం చెల్లించాల్సి వచ్చింది. ఈ షట్‌డౌన్‌తో లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, వారితోపాటు కోట్లాది మంది అమెరికన్లు ప్రభావితమవుతున్నారు.. సెప్టెంబర్‌లో అమెరికా వినియోగదారుల విశ్వాసం ఐదు నెలల కనిష్ట స్థాయికి పడిపోయింది. ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లు, వృద్ధి అవకాశాలపై ఆందోళన పెరుగుతోంది.. కాంగ్రెస్ నేషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనా ప్రకారం రోజువారీ నష్టం దాదాపు 400 మిలియన్ డాలర్లు. సెలవు తీసుకున్న ఉద్యోగులను ప్రభుత్వం మరలా విధుల్లోకి తీసుకుంటుదనే భరోసాలేదని షెడరల్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ మాట్లాడుతూ షట్‌డౌన్ వల్ల తక్కువ ఆదాయ కుటుంబాలు, విమాన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటారని, సైనికులు జీతం లేకుండా పని చేయాల్సి వస్తుందన్నారు. అదే సమయంలో ట్రంప్ రాజీకి సిద్ధంగాలేరని, షట్‌డౌన్ ఎక్కువ రోజులు కొనసాగే అవకాసం ఉందని సూచనప్రాయంగా వెల్లడించారు. అంతేకాకుండా షట్‌డౌన్ సమయంలో తాము విద్య, పర్యావరణానికి సంబందించి కఠిన నిర్ణయాలు చేస్తామని ఉపాధ్యక్షుడు బెదిరించారు. అయితే మరోవైపు.. ట్రంప్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా సుదీర్ఘకాలం షట్‌డౌన్ కొనసాగిస్తే రాజకీయంగా, ఆర్థికంగా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, అశాంతి పెరుగుతుందని, ట్రంప్ రాజకీయంగా ప్రతిఘటన ఎదుర్కోవాల్సి ఉంటుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

వీడియో గేమింగ్ వ్యాపారంలోకి ట్రంప్ అల్లుడు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కుటుంబ వ్యాపార సామ్రాజ్యం మూడు పూలు...ఆరు కాయలుగా విస్తరిస్తోంది. ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ సీఈఓగా వ్యవహరిస్తున్న ప్రయివేటు ఈక్విటీ సంస్థ అఫినిటీ పార్ట్‌నర్, సౌదీ అరేబియాకు చెందిన పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (పీఐఎఫ్)తో కూడిన ఇన్వెస్టర్ గ్రూప్ ప్రముఖ వీడియో గేమ్ ప్రచురణకర్త ఎలక్ట్రానిక్ ఆర్ట్‌ను (ఈఏ) కొనుగోలు చేస్తోంది. ఈ ఒప్పందం విలువ యాభై ఐదు బిలియన్ డాలర్లు. ఈ వీడియో గేమ్ పబ్లిషర్ 1990 నుంచి ప్రభుత్వ సంస్థగా కొనసాగుతోంది. కాగా ఈ ఒప్పందం అమెరికా చరిత్రలో రెండో అతి పెద్ద గేమింగ్ కొనుగోలుగా నిలుస్తోంది. ఈఏ కంపెనీని 1982లో ఆపిల్ మాజీ ఉద్యోగి ట్రిప్ హాకిన్స్ ఏర్పాటు చేశారు. ఇది బ్యాటిల్‌ఫీల్డ్, ఈఏ స్పోర్ట్స్ ఎఫ్‌సీ, మద్దెన్, ది సిమ్స్ వంటి పేరొందిన గేమ్స్‌కు ప్రసిద్ధి. ట్రంప్ శ్వేతసౌధంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఆయన కుటుంబ కంపెనీలు, ఆయన మద్దతు ఇస్తున్న కంపెనీలలోకి పెద్ద మొత్తంలో డబ్బు చేరుతోంది.

నవరాత్రులు ఎంతో ఘనంగా జరుపుకుని నేడు దసరా పండుగ శోభకి ఊరూవాడా అంతా సిద్ధమైంది. అన్ని పండుగల్లో ఆరాధన ఒకలా ఉంటే దసరాకి మాత్రం స్త్రీ శక్తిని కొలవడం ఆనవాయితీగా వస్తోంది. శక్తికి మారుపేరుగా అమ్మవారిని పూజించడం, కొలవడం నవరాత్రుల్లో సర్వసాధారణంగా జరిగే వేడుక. పలు వేదికలపై మహిళాశక్తిని మహత్తర శక్తిగా కొనియాడే ప్రవచనాలు ఈ రోజుల్లో చాలా ఉధృతంగా వినిపిస్తాయి. అమ్మ వారికి రోజుకొక అలంకారం చేయడం, ఆ అలంకార ప్రాధాన్యాన్ని వేనోళ్ల కీర్తిస్తూ భజించడం దసరా పండుగ విశిష్టత. అలా దుష్టత్వాన్ని దునుమాడే మహా బలశాలిగా మహిళకు మంగళహారతులు, జేజేలు పలకడం.. దసరా రోజుల్లో ఒక మామూలు సంప్రదాయం.

ఆమె.. శక్తికి మారుపేరు..

దసరా పండుగ నేపథ్యం గురించి ఒక్కో ప్రాంతంలో ఒక్కో కథ వినపడుతుంది. ఏ కథ ఎలా ఉన్నా... శక్తికి మారుగా స్త్రీ దేవతను పూజించడం ముఖ్యమైన ఘట్టం. ఒకనాడు ఘనంగా వర్ధిల్లిన మాతృస్వామిక వ్యవస్థకు ఈ పండగ ఒక ప్రతీక.

సమాజ పరిణామ క్రమంలో మాతృస్వామ్య వ్యవస్థ కీలక భూమిక పోషించింది. ఆ సమాజంలో స్త్రీలే సర్వశక్తిమంతులు. కుటుంబానికి పెద్దగా, నాయకురాలిగా అగ్రపథంలో నడిచారు. కీలక సందర్భాల్లోనూ, సంక్లిష్ట సమయాల్లో తమ సమూహాలను కాపాడుకోవటానికి ముందుండి పోరాడారు. అసమాన ధైర్య సాహసాలను ప్రదర్శించారు. ఆ మహత్తర శక్తిని ప్రత్యక్షంగా వీక్షించిన నాటి సమాజం అప్పటివరకు తమ రక్షక దేవతలుగా కొలుస్తున్న చెట్టు చేమ, గాలీ వానా, అగ్ని నీరూ వంటి వాటి స్థానాల్లో స్త్రీలని చేర్చింది. ఆమెలో దాగున్న అపార ధైర్యసాహసాలకు అచ్చెరువొంది శక్తికి మారుగా ఆమెను ఆరాధించడం కూడా మొదలుపెట్టింది.

ఇప్పటికీ గ్రామాల్లో ఈ సంస్కృతి కనబడుతుంది. గ్రామ దేవతలుగా ఇలవేల్పులుగా స్త్రీ దేవతలనే పూజిస్తుంటారు. పితృస్వామిక వ్యవస్థ బలంగా రూపాంతరం చెందినా స్త్రీని శక్తిదేవతగా కొలవడం మాత్రం కొనసాగుతూనే ఉంది. అయితే ఇప్పుడు సమాజంలో రెండు భిన్న కోణాలు బాగా స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒక పక్క వివక్ష రాజ్యమేలుతోంది. మరోపక్క సమానత్వ సాధనకై అలుపెరగని పోరాటం సాగుతోంది. అయితే అంత తేలికగా లింగ సమానత్వాన్ని ఆమోదించని మనువాద భావజాలం నుంచి ఇప్పటికీ ఆటంకాలు ఏర్పడుతూనే ఉన్నాయి.

శక్తిస్వరూపిణిగా...

అన్యాయాన్ని ఎదిరించి పోరాడే శక్తిగా మహిళను అభివర్ణించడం ఈ నవరాత్రుల్లో మనకు కనబడుతుంది. కథల్లో చెప్పినట్లుగా రాక్షసులను అంతమొందించడంలో ఆమె ప్రదర్శించిన ధీరత్వాన్ని వేనోళ్ల కొనియాడతారు. వాస్తవంలో మాత్రం ఆ భావన కొరవడుతోంది. మహిళను అబలగా వర్ణిస్తూ, ఇంటికే పరిమితం చేయాలని కొందరు, అన్యాయాన్ని ఎదిరించిన మహిళలపై దాడులు చేయమని మరికొందరు ఉసికొల్పుతారు.

మహిళల శక్తి సామర్థ్యాలూ, ప్రతిభాపాటవాలూ ఎప్పటికప్పుడు గణుతికెక్కుతూనే ఉన్నాయి. శ్రామికులుగా, కార్మికులుగా, రైతులుగా, ఉద్యోగులుగా, వ్యాపారులుగా అగ్రశ్రేణిలో రాణిస్తున్న ఎంతోమంది మహిళలు శక్తికి మారుపేరుగా నిలుస్తారు. విద్యావంతులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించే యువతులు నేటి సమాజంలో విశేషంగా ఆదరణకి నోచుకుంటున్నారు. అలాగే కుటుంబ బరువు బాధ్యతల్లో తలమునకలవుతున్నా తాము ఎంచుకున్న రంగంలో విజయపథాన దూసుకుపోతున్న మహిళలకి నీరాజనాలు పలకడం కూడా ఇప్పుడు కనిపిస్తోంది. అయితే అన్నిచోట్లా ఆ పరిస్థితి లేదు.

విద్యాదేవతలుగా..

విద్యకు ప్రతిగా స్త్రీ రూపాన్ని కొలవడం దసరా వేడుకల్లో ఓ భాగం. కాని విద్యా, ఉపాధిలో ఆమెకు సముచిత స్థానం ఇవ్వడానికి ఇష్టపడని సమాజం ఇది. విద్యావంతురాలిగానే కాదు, కార్మికురాలిగా, ఉద్యోగినిగా, అధికారిగా ఏ స్థాయిలో ఉన్నా సరే ఆమెకు లభించే గౌరవం అరకొరే. ఒకపక్క దేవతగా కొలుస్తారు.. మరోపక్క ఆమె ఉన్నతిని ఆకాంక్షించరు. ఇటువంటి భిన్న సమాజంలో మనం ఉన్నాం.

సంపదకు మారు పేరుగా..

మహాలక్ష్మి అవతారంగా స్త్రీ రూపాన్ని పూజించడం దసరా నవరాత్రుల్లో కీలకంగా ఉంటుంది. ఆర్థికాభివృద్ధిలో స్త్రీ పాత్ర ఔన్నత్యానికి నిదర్శనంగా ఆ రోజున కొలుస్తారు. కాని సమాజ ఆచరణలో ఎక్కువ సందర్భాల్లో ఆమె ఆర్థిక వనరే గాని, ఆర్థిక భాగస్వామి కాదు. మహిళలు ఏ రంగంలో రాణిస్తున్నా వారికుండే ఆర్థిక స్వేచ్ఛ అంతంతమాత్రమే! మహిళలు ఆర్థికంగా రాణిస్తే సామాజికంగా ఆమె ఉన్నత స్థానంలోకి ఎగబాకుతుందనేది వాస్తవం. కాని ఆ వాస్తవాన్ని స్వీకరించని సమాజం ఇది.

బిడ్డలను కనడం, పెంచి పోషించడం, కుటుంబాన్ని చూసుకోవడం, సంరక్షించడం ఆమె ప్రధాన కర్తవ్యాలని సమాజం ముద్రవేసింది. అయితే ఆ విధులన్నింటినీ సక్రమంగా నిర్వర్తిస్తూనే తనని తాను ఉన్నతంగా సముచిత స్థానంలో నిలుపుకునేందుకు ప్రతి మహిళా పాటుపడుతోంది. ఆ దిశలోనే తమచుట్టూ పితృస్వామిక భావజాలం వేసిన ఇనుప సంకెళ్లని ఛేదిస్తోంది. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తోంది. ఈ పరిస్థితుల్లోనే ఆమెని బెదిరించేందుకు, భయపెట్టేందుకు దాడులు, హింస, అఘాయిత్యాలను అస్త్రాలుగా వాడుతున్నారు. మహిళలపై ఈ రకమైన హింస పెరిగిపోవడానికి కారణం అనాదిగా స్త్రీల పట్ల నెలకొన్న చులకన భావనే.

పూజల్లో అమ్మను స్తుతించటం, వ్యవహారంలో ఆ అమ్మనే అవమానించే తిట్ల దండకాలను అందుకోవడం సమాజంలో పరిపాటిగా వస్తోంది. ఒకపక్క స్త్రీల గురించి ఘనంగా కీర్తిస్తూనే- అదే స్త్రీలను ఇంటికీ, వంటకీ పరిమితం చేసే సూత్రాలను వల్లించటం చెల్లుబాటుగా సాగిపోతోంది. ఆమెను అవమానించటం, అపహరించటం, హత్యాచారాలకు గురిచేయడం ఒక అలవాటుగా మారిపోయింది.

ఒక పక్క పూజల్లో, పురాణాల్లో, ప్రసంగాల్లో వినిపించే మహిళాభ్యుదయం ఆచరణలో కనిపించటం లేదు. పూజల సంగతి పక్కనబెడితే మొదట స్త్రీలను సొంత ఆలోచన, అభిప్రాయమూ, వ్యక్తిత్వమూ ఉన్న మనుషులుగా గుర్తించాలి.

ప్రతిమలు చేసి, పందిర్లు వేసి ఆమెను పూజించక్కర్లేదు. శక్తిమంతురాలిగా కీర్తించి, దణ్ణం పెట్టి దండలు వేయక్కర్లేదు. ఆమెను గౌరవించి, సమున్నతంగా నిలబడే వాతావరణం కల్పించాలి.

దసరా సరదా!

పది రోజుల పండుగ
పసందైన పండుగ
కుల, మత భేదం లేకుండా
ఐక్యంగా నిలవాలి మెండుగా
పిల్లలందరూ ఉండగా
ఆనందాల తోడుగా
అద్భుతాల పండుగ
అదే అదే దసరా పండుగ

కొత్త బట్టలతో సందడిగా
పిండి వంటలతో దండిగా
బంధుమిత్రుల అండగా
జరుపుకోవాలి పండుగ
అదే అదే దసరా పండుగ

అక్షరాభ్యాసం చేయగా
ఆయుధ పూజ జరుపగా
సుఖశాంతుల నీడగా
చేసుకోవాలి పండుగ
అదే అదే దసరా పండుగ

- ఏడుకొండలు
కళ్ళేపల్లి,
మచిలీపట్నం, 94908 32338.

బతుకమ్మ

తెలంగాణ పల్లెల్లో బతుకమ్మ పండుగ ఒక ఉత్సవంగా, ఒక గొప్ప సంస్కృతి సాంప్రదాయంగా నిలుస్తుంది. ఈ పండుగలో కుల మత భేదం లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొంటారు. వారి ఇళ్లల్లో బతుకమ్మ పూల అలంకరణ, పిండి వంటల తయారీ సమానంగా జరుగుతుంది. వీధి వీధిలో రంగుల హేల కనిపిస్తుంది. గ్రామాల్లో వనితలు రకరకాల పూలతో గునుగు, తంగేడు, తామర, కట్ల పూలు అందంగా అలంకరించిన బతుకమ్మలను సాయంత్రం వేళ నెత్తిన పెట్టుకుని తీసుకువస్తారు.

గ్రామ కూడలిలో, దేవాలయాల వద్ద పెద్ద సంఖ్యలో బతుకమ్మలను ఒకేచోట ఉంచి, వాటి చుట్టూ గుంపుగా చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, చప్పట్లు కొడుతూ, లయబద్ధంగా నృత్యం చేస్తారు. ఆ పాటల్లో వారి ఆనందం, వారి కష్టాలు, దేవుడిపై ఆరాధన అన్నీ అద్భుతంగా వినిపిస్తాయి. ఆ ఉత్సాహం, ఆ ఉల్లాసం పల్లెలకే ప్రత్యేకమైన శోభను తీసుకొస్తాయి. ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీమణులు సైతం బతుకమ్మ ఆటలో పాల్గొని, మత సామరస్యాన్ని చాటి చెబుతారు. క్రైస్తవ కుటుంబాల వారు తమ ఇంటి ముందు రంగవల్లులు అలంకరించి, వచ్చిన వారికి పానకాలు, వంటకాలను అందిస్తారు. ఈ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు, స్నేహానికి, ప్రేమకు ప్రతిబింబంగా నిలుస్తుంది. బతుకమ్మ నిమజ్జనం తర్వాత, అందరూ ఒకరికొకరు తంగేడు పూల దండలు ఇచ్చి పుచ్చుకుని, ఆశీస్సులు తెలుపుకుంటారు. బతుకమ్మ పండుగ సంస్కతికి పునాది, సమానత్వానికి చిహ్నం.

- చంద్రకాంత్ గౌడ్ యాడవరం,
94417 62105.

నేను గీసిన బొమ్మ

వేపురి షణ్ముఖ ప్రియ,
4వ తరగతి,
గుంటూరు

బి.భార్గవి, 9వ తరగతి,
జెడ్‌పిహెచ్ స్కూల్, వడ్డేశ్వరం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68